ఆంధ్రసచిత్రవార
పత్రిక

బంధువులా - ఇబ్బందులా



21-9-62

25 నయాపైసలు



ముగ్దమోహనరూప — సాధన



నేడే
చూడండి!
పద్మశ్రీ వారి
సిరిసంపదలు
నిర్మాత.. వి. వెంకటేశ్వర్లు, బి.ఏ : దర్శకుడు.. పి. పుల్లయ్య, బి.ఏ.
.... ఆంధ్ర, సీడెడ్.. విజయ రిలీజ్
నైజాం, మైసూరు. ఈస్టిండియా రిలీజ్....

TARAPA


రోజూ తొడిగే దుస్తులు
సన్‌లైట్ వల్ల
ఎంత తెలుపో ఎంత కాంతియో
SUNLIGHT
SOAP

ఉత్తరాలు

ముఖచిత్రం

రమణమూర్తి ముఖచిత్రం చాలా ఆకర్షణీయంగా ఉంది. వ్యాసం చదవటానికి చాలా ఉత్సాహంగా ఉంది. శ్రీమతి రమణమూర్తి ఫోటో చూచి చాలా సంతోషించినాము.

నడిపల్లి సత్యనారాయణ (విజయవాడ)

* * *

సంచికపై కమనీయమూర్తి శ్రీ రమణమూర్తి యొక్క ఫోటో ముఖచిత్రంగా కనబడి, ఆనంద పరచింది. లోపలి ఫోటోలు, పరిచయం ఎంతో బాగున్నాయి. ఆకర్షణీయమైన ఈ ముఖచిత్రపు ఫోటో ఫ్రేం కట్టించుకోడానికి ఎంతో ఉపయోగ పడగలదని చాలామంది అనుకొంటే ఆశ్చర్యపడవలసిన అగత్యంలేదు.

రాచపల్లె నాగరాజు (కల్లూరు)

* * *

ప్రతివారం సినీతారల బొమ్మలకంటె విఘ్నేశ్వరస్వామిలాంటి (అందర్ని) దేవుళ్ళ బొమ్మలువేస్తే బాగుంటుంది.

వి. కె. భగవాన్ (హైదరాబాద్)

మనలో మాట

31—8—62 తారీఖు సంచికలోని మీ సంపాదకీయంలో (మనలో మాట) రచయితల గురించి మీరు చేసిన నిశిత పరీక్ష (ఎనాలిసిస్) చాలా బాగుంది. కథల సంఖ్యతోపాటు, వాటి అంతస్థు కూడా తగ్గిందని మొఖమాటం లేకుండా మీరే చెప్పినారు. ఇకముందైనా కథకులు మంచి కథలను అందిస్తారని కోరుకుంటున్నాను.

నారాయణస్వామి (నేపానగర్)

కథలు

బి. విద్యాసాగర్‌గారు వ్రాసిన "చాకలివాడు" కథ కడుపుబ్బ నవ్వించింది. ఈలాంటి కథలు ప్రతివారము ప్రచురిస్తూ, పదికాలాలపాటు వర్ధిల్లాలని ఆశీర్వదిస్తున్నాను.

యం. విద్యాసాగర్ (చిత్తూరు)

* * *

"చాకలివాడు" లో "మీ ఆఫీసులో చాకలివాళ్ళు ఎవరూ లేరూ?" అని శ్రీమతిగారు అడిగినట్లు వ్రాశారు. అంటే కథానాయకుడికి చాకలివాళ్ళ ఆఫీసులో ఉద్యోగమా? లేక ఆఫీసులో చాకలివాళ్ళు ఎవరేనాఉంటే వాళ్ళ కులవృత్తి కూడా చేస్తారేమో అని శ్రీమతిగారి అభిప్రాయమా?

భమిడిపాటి సూర్యనారాయణమూర్తి (విశాఖపట్నం)

* * *

మూగబాధ కథ చాలా బాగుంది. రమావాళ్ళ అన్నయ్య మరణించుట చదివేటప్పుడు నాకు కళ్ళ వెంట నీళ్ళు తెలియకుండానే క్రిందపడ్డాయి. ఆ కథను రచయిత్రి చాలా చక్కగా వర్ణించారు.

యస్. సుగుణలీల (సీతారాంపురం)

* * *

"మూగబాధ" నన్ను బాగా ఆకర్షించింది. మీరు కొందరి పాత్రలను బాగా సృష్టించారు. మీరికి నా హృదయపూర్వకాభినందనములు.

కె. టి. [illegible]

* * *

7—9—62 పత్రికలో ప్రచురించిన 'మూగబాధ' చాలా బాగున్నది. సున్నిత హృదయములో చెలరేగే బాధను సహజముగా కె. భాగ్యవతిగారు చిత్రించారు. కథాగమనములో ఒక ప్రత్యేక పద్ధతి కనబడుతున్నది.

గంగాధరరావు (తణుకు)

సీరియల్ కథలు

అసంఖ్యాకులైన, ఆంధ్ర సచిత్ర వారపత్రికా పాఠకులయెడ, తమకు గల అపారమైన ప్రేమకు చిహ్నంగా అత్యధిక ఆలోచనాప్రయాసలతో, శ్రీ సత్యమూర్తిగారు సమర్పించిన 'ప్రేమకానుక' అత్యద్భుతం, అమోఘం, అమూల్యం అయినది.

లంకా వేంకట సుబ్రహ్మణ్యశాస్త్రి (గుంటూరు)

* * *

హల్లో ! మిస్టర్ సత్యమూర్తి !!

పాపం ! మీరు సృష్టించిన మీ స్నేహితులకు ఆ అబ్బాయి ఎవరో తెలియడంలేదుకదూ ? పత్రికలో ప్రకటించమనండి. అప్పటికి అత నెవరో తెలియకపోతే ఇక మిగిలింది ఒక అనాథ శరణాలయమే. ఈ విషయం మీ మిత్రులకు తెలియజేస్తారుకదూ ?

సి. యువరాజ్ సింగ్ (పాకాల)

* * *

పి. గణపతిశాస్త్రిగారి, 'విశాల నేత్రాలు' చాలా బాగున్నది. వారికి నా ధన్యవాదములు తెల్పుకొనుచున్నాను.

జి. శ్రీకృష్ణ (తెనాలి)

* * *

"విశాల నేత్రాలు" (పి. గణపతిశాస్త్రి గారిది) చదవడానికి చాలా ఆసక్తిదాయకముగా ఉన్నది.

బహుమతుల మొత్తమును ఎక్కువచేసి సంవత్సరమునకు రెండు మూడు పోటీలు పెట్టి ఉత్తమ నవలలు ప్రచురించి పత్రికను ఇంకను ఉత్తమ స్థాయికి తీసుకురావలెనని కోరుచున్నాను.

ఎం. శివయ్య (దండువారిపల్లె)

* * *

"విశాలనేత్రాలు" కథ చాల చక్కగా ఉన్నది. పత్రిక రాగానే మొదటనే అది చదువుచున్నాను. రచయితగారికి ధన్యవాదాలు.

ఎం. లక్ష్మీనారాయణ (సికింద్రాబాద్)

* * *

10—8—62 తేది వారపత్రికలో ప్రచురించిన "విశాల నేత్రాలు" నవల మొదటి పేరాలో నా కో చిన్న సందేహం కలిగింది. 'తెలితెలి వెన్నెల వెలుగుల, తెల్లని లేత వెలుగుల పాలసంద్రము' వలె నున్న వెన్నెలలో చుక్కల తళతళలు ఎలా సంభవం?

రచనను విమర్శించటంగాని, తప్పుపట్టటం గాని నా ఉద్దేశం కాదు. ఇది నాకు కలిగిన సందేహం మాత్రమే.

ఆర్. వేణుగోపాల్ (విజయనగరం)

సరాగమాల

జాల్, బాజీ మొదలగు పాత చిత్రాల పాటల గురించి వ్రాసినట్లు, కే. శే. సి. ఆర్. సుబ్బరామన్‌గారి పాటల గురించి వ్రాయవలసినదిగా కోరుచున్నాను.

పాఠకుడు (హైదరాబాద్)

* * *

శ్రీ వి. ఎ. కె. రంగారావుగారు 'కదన కుతూహలం' రాగమును పరిచయము చేసినందుకు చాల సంతోషమైనది. 'రఘువంశ సుధ' అను పాటను మైసూరు ఆస్థానకవి విద్వాన్ శ్రీ చౌడయ్యగారు ఫిడేల్‌పై వాయించిరి. ఆ 'రికార్డు' వింటిని. చాలా బాగున్నది. శ్రీ రంగరావుగారిని 'హంసధ్వని' రాగము గురించి తెల్పమని కోరుచున్నను. 'హంసధ్వని రాగములో 'నిను వినా గతి నా కెవరు' యను కీర్తన వింటిని. కాని నాకు గ్రామఫోను రికార్డు దొరక లేదు.

ఎం. వి. ఎస్. ప్రకాశరావు (ఆళ్ళగడ్డ)

* * *

కాని 31—8—62 సంచికలో హిందీ సినిమాలలో వర్షంలో తడుస్తూ నాయికా నాయకులు పాడిన పాటల గురించి వ్రాస్తూ "రిమ్ ఝుమ్‌కే తరానేలేకే ఆ యీ బహార్, యాద్ ఆయీ తేరి మేరీ పెహ్లీ ములాఖాత్" అని వ్రాశారు. కాని పాటలో 'బహార్' బదులు 'బర్సాత్' 'పెహ్లీ' బదులు 'పహిలీ' అని ఉంది. ఇది మీ తప్పా లేక రంగారావుగారి తప్పా? (పెహ్లీ అంటే ఒకభాషలో పిచ్చి అని అర్థం.)

'రీటా', 'సీత' (ధన్‌బాద్)

* * *

గులేబకావళి చిత్ర దర్శకత్వం వహించినవాడు కొత్తవారైతే "అబ్బో" అనిపించేట్టూ, పాత వారైతే "అబ్బే" అనిపించేట్టూ ఉందన్న (మీ) విమర్శకుని (కు) విమర్శపై "ఆంధ్రుల అభిమాన అందాల" నటు డొకరు విరుచుకుపడడంతో మీ పత్రికలో చిత్రసమీక్షలు మరీ చప్పగా, పేలవంగా ఉంటున్నాయి.

చంద్రూ (కాకినాడ) ★

'రాజకీయాలలో స్త్రీలపాత్ర'

వనితాలోకం వ్యాసరచన పోటీ


ఫలితాలూ వ్యాసాలూ దీపావళి ప్రత్యేక సంచికలోనే వెలువడగలవు.

గతవారం ప్రకటించినట్లు దసరా సంచికలోకాదని పాఠకులు గమనించ కోరుతున్నాము.

JHANKAR

ఝుంకార్ సరికొత్త మాడల్ 635 A

ఇప్పుడే మీకు లభించును!



PRICE Rs. 300/-

ధర రు. 300/-

- ప్రింటెడ్ సర్క్యూట్
- 6 వాల్వులు 3 బ్యాండ్లు ఎసి
- స్వచ్ఛమైన శబ్దగ్రహణము
- స్వాభావికమైన నాదము
- వాల్నట్ పలకలుఅతికించిన కాబినెట్

ఎక్సైజు డ్యూటీ మరియు పన్నులు అదనం

ఇవి అన్ని చాల తక్కువ ధరకు ఝుంకార్ మాత్రమే ఇవ్వగలదు

రేడియో డివిజన్ — ఇండియన్ ప్లాస్టిక్స్ లిమిటెడ్, బొంబాయి-67.

JR-53

జోనల్ డిస్ట్రిబ్యూటర్లు: జే. ఓ. ఫోన్ కంపెనీ, 13, మింట్ వీధి, మద్రాసు.

రచయితలకు విజ్ఞప్తి

రచయితలు తమ రచనలతోను, రేఖా చిత్రములతోను, తగినన్ని తపాలా బిళ్ళలు అంటించి, చిరునామా వ్రాసిన కవర్లు జతచేసి పంప గోరుతాము. అట్లా పంపితేనే నిరాకరించిన రచనలను మరి కొంత త్వరగా త్రిప్పి పంపటం సాధ్యమవుతుంది.

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం : 21-9-62

శుభకృత్ సం॥ భాద్రపద మా॥ శు॥ అష్టమి

సంపుటము : 55 సంచిక 3

స్థాపితము :
1908

*

ముఖ్యసంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

ఒక సంవత్సరం చందా
వివరాలు

ఇండియా : రూ. 13.00 ఇతర దేశాలు : ఓడమీద (Sea Mail) రు. 20.00. (విమానంద్వారా (Air Mail): బ్రిటన్, జర్మనీ, ఇతర యూరోప్, ఆఫ్రికా దేశాలు— రూ. 114.00. అమెరికా రూ. 176.50. ఆస్ట్రేలియా: 135.00.)

విడిప్రతి : 25 న.పై.

సంవత్సర చందా : 13.0.0.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి, మద్రాసు-1




'కులగోత్రాలు'లో కృష్ణకుమారి

లోకంపోకడ



"అయ్యో! కుచేలసంతానం బాబు. ఆరుగురు ఆడపిల్లలు ఐదుగురు మగపిల్లలు. పెంచలేను బాబయ్యా!"

"అయ్యో! నేనైతే ఆరుడజన్ల మందినికూడా పెంచుకోగలనుగాని ఎట్లా! నాకు కనీసం ఒక్కకూతురైనా లేదుకదా?"


మీరూనేనూ, ఒకే భాష వాళ్ళం కైనా?.. మరి మీరు నన్ను బలపరచాలి
అయ్యా! క్షమించాలి. మరోలా అనుకోవద్దు. మనిద్దరిదీ ఒకకులం కాదు. మా అమ్మాయిని మీ అబ్బాయికి ఇవ్వలేము
లోపల
నమస్తే! మనదీ మనదీ ఒకటే కులం.. మీ వోటు నాకే సుమా!
కులతత్వం నశించాలి!... జాతి భేదం పసమసిపోవాలి!!.. సమైక్యత కావాలి!! ..
అవతల
అగ్నికి ఆజ్యం
జకార్తాలో భారత్ పై విద్వేషాగ్ని
నా శ్రోతలారా! విన్నారా? ఇవిగో.. లడక్ లో మన చైనీయులపై భారతీయుల కాల్పులు ...



భారత క్రీడా ప్రతినిధి శ్రీ సోంధీ నివసిస్తున్న హోటల్‌ను ఇండోనీషియన్ యువకులు చుట్టిముట్టిన దృశ్యం.

సౌరం డుడిగిన పార్లమెంటు: రాజకీయాల సుడిగుండంలో ఢిల్లీనగరం

శ్రీకృష్ణ

"వరద వస్తే మంచినీటికి ఏడ్ద డేర్పడిందిట." పరిపాలనలో మాదిరిగానే మన పార్లమెంటు కూడా సరీగా ఇలాగే ఉంది. ఏదో పాత పురాణాలు జ్ఞాపకం చేసుకోవటం కాదు. 1924 నుంచి లోక్ సభ కథా కమామీషూ తెలిసినవాణ్ణి కనుక ఇలా చెప్తున్నా. ఆనాడు కేంద్ర శాసన సభలో దిగ్దంతుల్లాంటివాళ్ళుండేవాళ్ళు. వారి ఉపన్యాసాలు దేశభక్తి పూరితంగా, వాస్తవిక విషయాలతో, చక్కని భాషతో ఉండేవి. ఆనాటి స్థాయి తగ్గిపోయిందనే విషయం, ఏ కాస్త నిష్పక్షికబుద్ధి కలవాడైనా తెలుసుకోగలడు. ఈరోజున దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సర్వసాధారణమైనవి—ఈరోజు బజార్లలో తిరిగే బీద, బిక్కీకి కూడా సంబంధించినవి. ఉదాహరణకి మన ప్రణాళికల మంత్రి శ్రీ నందా ఉన్నారనుకోండి. ధరల పెరుగుదలను గూర్చి ఆయనే చాలా ప్రసంగాలు చేశారు. శ్రీ నందాయే, ధరలు పైకి పోయేందుకు స్వయంగా చాతనైనంత కృషి సల్పారు. జీతాలను పెంచే ఏకైక ఉద్దేశంతో వేతన నిర్ణాయక సంఘాలను ఏర్పరిచారు. ఈ వేతనాల పెరుగుదల ఫలితాలు వ్యయస్వరూపంలోను ముఖ్యంగా వస్తువుల ధరలలోను కనిపించాయి.

కంట్రోళ్ళు ఏర్పరచకముందున్న ధరలతో సమంగా, ఇప్పుడున్న పంచదార ధరను తగ్గిస్తామని ప్రభుత్వం హామీలిస్తుంటే, అటు చక్కెర పరిశ్రమ ఇప్పటికే అధికంగా ఉన్న ధరలను ఇంకా పెంచాలని ప్రయత్నాలు మొదలుపెట్టింది.

సరే, ఈ సంగతి ఇక్కడకు వదిలి ఇంక మన కొత్త లోక్‌సభ ఎలాఉందో చూద్దాం.

గత పదిహేను సంవత్సరాలుగా తన అధిక సంఖ్యతో దేశాన్ని పాలించిన కాంగ్రెసుపార్టీ మళ్ళీ అధికారంలో ఉంది. నే మొదట చెప్పిన సామెత ఇక్కడ కూడా వర్తించింది. బంగారంలాంటి నాయకులు తగ్గిపోయారు. ఎప్పుడూ పాత ముఖాలనే అధికార వర్గంలో చూస్తుంటే మొహం మొత్తదూ మరి! అసలు కాంగ్రెస్‌పార్టీలో—పరాజయమంటే పురోభివృద్ధికి పునాదిరాయి అన్నమాట. ఇప్పుడున్న మంత్రి మండలిని ఏ రోగిష్టి ప్రభావో ఎన్నిక చేశారని ప్రజ అనుకుంటున్నారు.

ఇప్పు డిక్కడ చర్చించుకోవాల్సిన ముఖ్య విషయము ఇంకొకటుంది. దేశీయమైన వ్యవహారాల పట్ల కొంతమంది 'ప్రముఖుల' నిర్లక్ష్యభావమే అది.

చైనావాళ్ళు చల్లగా మన భూభాగాన్ని ఆక్రమించు కున్నారు. జాతీయమైన ఈ దుర్ఘటనపట్ల ప్రాతికూల్యమే కనబడటంలేదు. ఇండో

—61 వ పేజీ చూడండి



శిలానేత్రాలు

పి.గణపతి శాస్త్రి

జరిగిన కథ

విశాఖనగరంలో శృంగారమంజరి కాంపెర కుమార్తె హేమసుందరి. ఒక అర్ధరాత్రి ఆమెను కలుసుకొనవచ్చిన రంగనాయకుడు, కావలివారిని గాయపరిచి పోతాడు. గజదొంగ అనుకుంటారు నగరవాసులు. తలారి వేశ్యమాతతో పాటు కుమార్తెల నిద్దరిని దొంగతనం సంగతి విచారిస్తాడు. మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకుల రహస్యం తిరుమలరెడ్డికి చెబుతుంది. స్నేహితుడు గోపాలయ్య ఎంత చెప్పిన వినక రంగనాయకుడు, హేమసుందరి కోసం ఆలయగోపురంమీదికి పోయి సింహాచలాన్ని ఎదుర్కొని బలమైన గాయాలతో యింటికి చేరుకుంటాడు. రంగనాయకుని మూలంగా అతని తల్లిదండ్రుల మధ్య కలతలు రేగుతాయి. తిరుమలరెడ్డి ద్రోహం తెలుసుకున్న మాణిక్యవల్లి హేమసుందరీ రంగనాయకులు కలుసుకునే ఏర్పాటు చేయాలని సంకల్పించుకుంటుంది. వాంఛారత్న సాయంతో రంగనాయకుడు హేమసుందరిని కలుసుకుంటాడు. తిరుమలరెడ్డి ఇంట్లో దొంగతనం జరుగుతుంది. రంగనాయకుడు హేమసుందరి ఊరువిడిచి పారిపోతారు.

13

మరునాడు తెల్లవారేసరికి హేమసుందరీ రంగనాయకు లెక్కిన మేనా శ్రీరంగం సమీపించింది. మరికొంతసేపటి కది కావేరి తీరంలో ఆగింది. రంగనాయకుడు బోయీ లనుకొన్న దానికంటె కొంచెం ఎక్కువ మొత్తమే మాట్ట చెప్పి, కృతజ్ఞతతో వెల్లివిరిసిన వారి గౌరవాదరాలు చూరగొన్నాడు. తాము శ్రీరంగం చేరుకొన్న సంగతి ఇంకెవ్వరికి తెలియనీయవద్దని హెచ్చరించి వారిని వీడ్కొన్నాడు. వాస్తవాని కతడు తమ యథార్థ నామధేయాలేవో వా రెవ్వరికి తెలియనీయ లేదు. ఆ బోయీల వినా గ్రామం వినయా కూడా

—57 వ పేజీ చూడండి

(సి)నీతి చంద్రిక

చిత్రమోదం



'సుకుమార్'

"అబ్బ—చాలా చెప్పావయ్యా—" అన్నాడు ధనవంతుడు, తెగ నిట్టూరుస్తూ.

"ఆ, ఏముంది—నథింగ్. ఇది జస్టు సంక్షిప్తం చేసినది. మహాభారతాన్ని మూడు గంటల్లో సినిమా తీసినట్టు—చెప్పాను" అన్నాడు మహాశయుడు.

"ఇంకా ఏమైనా చెబుతారా—ఐందా ?" అని లేచాడు, కుమార రత్నం.

"ఇంకొక్కటి ఉంది. అదే ఆఖరిది. మీరు విన్న చిత్రలాభము, చిత్రభేదము, చిత్రఖేదము—తర్వాత— చిత్ర మోదము అనే ఘట్టాన్ని వివరించి ఈ 'సినీతిచంద్రిక' ముగిస్తాను" అన్నాడు మహాశయ్.

"ఇవాళింక వద్దులెండి—రేపు కానిద్దురు గాని" అన్నాడు రత్నం చిరాగ్గా.

"ఓ, అట్లాగే" అని మహాశయుడూ లేచాడు.

"చాలా చాలా సంగతులు చెప్పావయ్యా—అసాధ్యుడివే" అన్నాడు ధనవంతుడు.

మహాశయుడు సిగ్గుతో కూడిన చిరునవ్వొకటి విసిరాడు—వెళ్తూ.

ఆ మర్నాడుదయం ముగ్గురూ కూచున్నారు. మహాశయుడు ధనవంతుడింట్లోనే టిఫిన్ తిన్నాడు. చెయ్యైనా కడుక్కోకుండా "మొదలెట్టనా" అని అడిగాడు.

"లెడుదువుగానిలే ఉండు—" అని ధనవంతుడు చేతులు కడుక్కొచ్చి, వక్క వేసుకుని—కానీ మన్నాడు. ఇవాళ్టితో ఈ కథ అయిపోతే, రేపు మద్రాసు బయల్దేరవచ్చుననీ, టిక్కట్టు రిజర్వేషనుకు ఎట్లాగా—అని ఆలోచించసాగాడు—రత్నం.

"ఐందాండీ—ఈ ఊ రొచ్చేసి—కొన్నాళ్లు గడిపాను. అసలా సినిమావే అటువంటిది. ఎన్ని ఢక్కామొక్కీలు తినిపించినా, ఇంకా మనల్ని లాగుతూనే ఉంటుంది. ఎప్పటికప్పుడే—'ఇంక ఈ సినిమాఫీల్డు ఒద్దు' అనిపించేస్తుందా—మళ్లీ అంతలోనే మనసు లాగుతుంది. చిత్ర వైరాగ్యం! ..... ఈ ఊరొచ్చిన రెండు నెలలదాకా ఆ సంగతేం తలపెట్టలేదు. ఆతర్వాత ఏం తోచకపోతే ఒక కథ తయారు చేశాను—రోజూ కూచుని. బాగా వచ్చింది. బెంగాలీ కథలాగా వచ్చింది. ఇది సినిమా తీస్తే హిట్టు అనీ, రోజుకు వందసార్లయినా అనిపించేది. కాని మళ్లీ మద్రాసు వెళ్తే ఏం ప్రయోజనం ? పోనీ, నేనే తీసుకుందాం అంటే స్తోమతు లేదు. అటూ ఇటూ చూసి, ఆ మర్నాడు నాలుగూళ్లు తిరిగాను. సినిమా వ్యాపారం ఎంత గట్టిదో—ఎంత పేరు వస్తుందో, ప్రఖ్యాతి వస్తుందో అని—కాస్త డబ్బున్న మనుష్యులికి నూరిపోశాను. అందులో కొంతమంది మోజుపడ్డారు. కొంత డబ్బు పెట్టడానికి ఇష్టపడ్డారు. కాని, వాళ్లు పెట్టేది చాలా తక్కువ. మూడొంతులేనా పెట్టుబడి పెట్టలేకపోతే, లాభం లేదన్నాను.

"డిస్ట్రిబ్యూటర్లుంటారుగా—వాళ్లు ఇవ్వరూ డబ్బు ?" అని అడిగాడు ఒకాయన.

"ఇస్తారు. ఐతే మనం పూర్తిగా వాళ్ల డబ్బు మీద ఆధారపడరాదు. ఆధారపడితే చాలా నష్టాలున్నాయి. కావాలంటే, ఒక చిన్న పెద్ద కథ చెబుతాను వినండి.

—50 వ పేజీ చూడండి



ప్రపంచప్రముఖులు - 15

విన్‌స్టన్ చర్చిల్ నిస్సందేహంగా ప్రపంచ మహా నాయకులలో ఒకడే. పూర్తిపేరు విన్‌స్టన్ లియొనార్డ్ స్పెన్సర్ చర్చిల్. ప్రతిభ, సామర్థ్యంలేని పట్టుదల రాణించవట్లే, పట్టుదల లేని ప్రతిభా సామర్థ్యాలు కూడా రాణించవు. చర్చిల్‌లో ఇవి సమపాళంగా ముప్పిరిగొన్నాయి. ఆయనది అసాధారణమైన పట్టుదల; విడువు ఎరుగని భల్లూకపు పట్టు. ఆ పట్టుదల వల్లనే ఆయన ప్రపంచాన్ని దద్దరిల్లజేసిన ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో బ్రిటన్‌కు, దాని మిత్ర రాజ్యాలకు విజయం సాధించిపెట్టాడు. యుద్ధ సమయ మహా నాయకుడుగా ఆయనకు బ్రిటిష్ ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

అయితే, ఆయన దృష్టి హ్రస్వం. తనకు, తన జాతికి, తన జాతి సన్నిహితులకు ఏది శ్రేయస్కరమని భావించేవాడో అది ఇతరులకు మంచిది కాదన్నది ఆయన భావం. అందుచేతనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల సానుభూతి చూపలేకపోయాడు సరికదా, బ్రిటిష్ ప్రధానిగా తన సమస్త బలంతో ప్రతిఘటించడానికి కూడా ఉద్యమించాడు. తాను బ్రిటిష్ సార్వభౌముడికి ప్రధానామాత్యుడైంది బ్రిటిష్ సామ్రాజ్యానికి తిలోదకాలివ్వడానికి కాదని జబ్బచరిచి ప్రకటించుకున్నాడు; కాని, చివరకు ఫలితం? ఎంత రవి అస్తమించని సామ్రాజ్యమైనప్పటికీ ఆయన కళ్లముందే అది అంతరించింది. భారతదేశం శక్తివంతమైన సర్వ స్వతంత్ర ప్రజాస్వామిక దేశంగా అవతరించింది. తమ సామ్రాజ్యం హారతి కర్పూరం మాదిరిగా హరించిపోవడం చూసి చర్చిల్ విస్తుపోయాడు. తన జీవితంలో ఏ విచ్ఛిత్తిని చూడకూడదనుకున్నాడో అదే ఆయన ప్రత్యక్షంగా చూడడం జరిగింది. అది విధి విలాసం.

చర్చిల్‌ది కేవలం విపత్కాలానికి మాత్రమే సరిపడిన నాయకత్వం. శాంతి సమయానికి కావలసిన నిర్మాణాత్మక నాయకత్వ లక్షణాలు లేకపోవడం ఆయనలో పెద్ద లోపం. అందుచేతనే ఈనాడు ఆయనను ఒక పాతకాలపు నాయకుడుగా మాత్రం జమకట్టడం జరుగుతున్నది.

కామన్సులో ఒకే ధోరణిలో ఉపన్యసిస్తున్న చర్చిల్‌ను ఉద్దేశించి ఆనాటి బ్రిటిష్ కార్మిక ప్రధాని అట్లీ: "రైట్ ఆనరబుల్ మహాశయా! శుష్కస్వగతాలు సభా నిరయానికి ఏవిధంగానూ సహాయపడవని గ్రహించాలని మనవి" అని వ్యాఖ్యానించారంటే సర్ విన్‌స్టన్ ధోరణ్ణి అర్థం చేసుకోవచ్చు.

సర్ విన్‌స్టన్ చర్చిల్ ఈనాడు 88 ఏళ్ల వృద్ధుడు; అయినా జరాభారాన్ని ధిక్కరించి హాయిగా, ఆరోగ్యంగా తిరుగుతున్నాడు. ఇంకా పది కాలాలపాటు నవప్రపంచ పురోగమనాన్ని కళ్లారా చూస్తూ ఉండిపోయినా ఆశ్చర్యం లేదు. ★

మనమూ — మన దేహస్థితి

డా॥ గాలి బాలసుందరరావు

ఉదర పరీక్ష

ఉదర ముందుభాగమును వైద్య సాంప్రదాయానుసారంగా ఎన్ని భాగములు చేసిందీ, ఆ యా భాగములలో ఏ ఉదరాంగభాగములు ఉండేదీ స్థూలంగా తెలుసుకున్నాము.

ఉదరంలో అతి ముఖ్యములయిన అనేక అంగములు ఉన్నవి. శరీరాంతరాళములలోఉండే అంగమును ఇంగ్లీషులో 'విస్కస్' (Viscus) అంటారు. దాని బహువచనము 'విసరా' (Viscera). శిరస్సులోనూ, వక్షంలోనూ, ఉదరంలోనూఉన్న అంతరాళములలో, శరీర కార్యక్రమమును నడిపించే ముఖ్యాంగములన్నీ ఉన్నవి. ఆరోగ్యస్థితిలో ఉదరము యొక్క ఆకృతిని గమనించినవారు, అందులో కలిగే మార్పులను వెంటనే గమనించగలుగుతారు. ఉదరం ఆకృతిలో ఏర్పడే మార్పులూ, ఉదర ప్రదేశంలో ఏర్పడే బాధా అతి ముఖ్యములయినవి. ఆ మార్పులూ, లక్షణములూ ఏర్పడే ప్రదేశమునుబట్టి ఆ ప్రదేశముల ఘనత్వమూ, మృదుత్వమూ, స్పందన స్వభావమూ, నిమ్నోన్నతములూ—వీటినిబట్టి ఎన్నో విషయములు గ్రహించవచ్చును. ఆ మార్పులు చివరకు ప్రాణాంతకమైన వ్యాధులకు ప్రాథమిక లక్షణములు కావచ్చును. వాటినిత్వరగా గుర్తించడం రోగికీ, వైద్యుడికీ కూడా ఉపకారం చేయడమే.

ఉదర లక్షణములన్నింటిలోకీ అతి ముఖ్యమైనది ఉబ్బరింపు (Swelling): (1) ఆహారం, (2) వాయువు, (3) జలం, (4) మలం, (5) గర్భం, (6) కొవ్వు, (7) దుర్మాంసవృద్ధి కడుపు ఉబ్బరించడమునకు ముఖ్యకారణములు. ఇందులో గర్భధారణ స్త్రీలలో మాత్రమే సంభవిస్తుంది. ఆహారం అతిగా సేవించినప్పుడు ఉదరం పై భాగంలో మాత్రమే ఉబ్బరింపు తెలుస్తుంది. ఆహారం జీర్ణమై, కడుపు దాటి, ప్రేగులో ప్రవేశించిన తరవాత ఆ ఉబ్బరం తగ్గిపోతుంది. (1) వీక్షణ, (2) స్పర్శన, (3) కంపన, (4) ప్రమాన, (5) శ్రవణములు అనే అయిదు సాధనములను రోగనివారణలో సందర్భానుసారంగా వైద్యులు ప్రయోగిస్తారు. మంచి వెల్తురులో ఒక శరీర భాగమును పరిశీలించినప్పుడు, యథాలాపంగా చూచినప్పుడు తెలియని విషయము లెన్నో తెలుస్తవి. ప్రతి శరీర భాగమూ, ఆరోగ్యస్థితిలో ఒక మాదిరిగానూ, రోగస్థితిలో మరొకమాదిరిగానూ ఉంటుంది. ఆరోగ్యస్థితిలో ఆ భాగంతో పరిచయమున్నవారే, రోగస్థితిలో, అందులో మార్పును గమనించగలుగుతారు. శరీర భాగమును ఆరోగ్యస్థితిలోనూ, అనారోగ్యస్థితిలోనూ మృదువుగా తడిమి చూచినప్పుడు ఎన్నో విషయములు గ్రహించవచ్చును. ఏ వస్తువునయినా తట్టినప్పుడు అది స్పందిస్తుంది. ఆ స్పందనము యొక్క స్వభావము, అది గట్టిగా ఉన్నదో, బోలుగా ఉన్నదో వాయుపూరితమై ఉన్నదో, ద్రవపూరితమై ఉన్నదో, అన్న విషయములమీద ఆధారపడిఉంటుంది. శరీరభాగంమీద ఒక వ్రేలినిఉంచి మరొక వ్రేలితో ఆ వ్రేలిన కొట్టినప్పుడు ఆ శరీరభాగం ప్రకంపిస్తుంది. అప్పుడు శబ్దం పుడుతుంది. ఆ శబ్దం మనం వినగలిగింది కావచ్చును; వినలేనిదీ కావచ్చును. కాని, ఆ హతమయిన శరీరభాగం స్వభావమునుబట్టి వ్రేలికి వచ్చే అనుభూతీ, వినపడే శబ్దములూ మారుతూఉంటవి. కొన్ని కంపిత భాగములమీద చెవినిగానీ, శ్రవణ సహాయకములయిన సాధనమునుగానీ పెట్టి వింటే, కంపితభాగము స్పందనమునుబట్టి, రకరకాల శబ్దములు వినిపిస్తవి. ఆ శబ్దములను ఆరోగ్యస్థితిలోనూ, రోగస్థితిలోనూ గమనించినవారు, శబ్దములో మార్పులను గమనించి వాటి అర్థమును, వాటికి కారణమును ఊహించవచ్చును.

కొన్ని శరీర భాగముల కొలతలు ఆరోగ్యస్థితిలో మారవు. మారినా, కొద్దిగానే మారుతవి. కాని, కొన్ని రోగస్థితిలో అవి ఎక్కువగా మారుతవి. శరీర భాగములను కొలవడమును 'ప్రమానము' అంటారు. (Mensuration) శరీర శబ్దములను వినడమును ఇంగ్లీషులో ఆస్కల్టేషన్ (Auscultation) అంటారు. ఒకప్పుడు వైద్యులు చెవులనే శరీర భాగములమీదఉంచి వినేవారు. కాని, లెనెక్ (Lenec) అనే వైద్యశాస్త్రజ్ఞుడు ఇప్పుడు డాక్టర్లు ఉపయోగించే స్టెతోస్కోపు అనే శ్రవణ సహాయక సాధనమును కనిపెట్టాడు. వీక్షణ (Inspection), స్పర్శన (Palpation), కంపన (Percussion), ప్రమాన (Mensuration) ప్రక్రియలు అందరికీ సాధ్యములుగానే ఉంటవి. ఉబ్బసంలో పిల్లికూతలు, కోరింతదగ్గులో 'కోరూ' విననివారుండరు. కాని, స్టెతోస్కోప్‌లో విని, వినబడిన శబ్దములకు కారణములను ఊహించడానికి వైద్యశాస్త్ర పరిజ్ఞానం కావాలి. శరీరంలో ఏ భాగమును పరీక్షించడమయినా, పైన వివరించిన ప్రక్రియల ద్వారానే జరగాలి. ఎక్సురే మొదలయిన యాంత్రిక పరీక్షలూ, లేబొరేటరీ పరీక్షలూ, రోగ నిరూపణలో సహకరిస్తవి.

రోగి ఉదరమును పరీక్షించదలచుకున్నప్పుడు, రోగిని వెలకిలగా బల్లమీద, వెలుతురు బాగా ఉండే ప్రదేశంలో పడుకోబెట్టాలి. బల్లలేకపోతే నేలమీద చాపవేసి పడుకోబెట్టాలి. నవారు, నులక మంచములమీద పడుకోబెట్టినప్పుడు శరీరం వంగి, ఉదర భాగంలో ముడతలు ఏర్పడి, కొన్ని విషయములు గమనించడానికి వీలు లేకుండా పోతుంది.

ముందు వీక్షణవల్ల తెలియదగిన విషయాలను తెలుసుకుందాము.

ఏ ప్రయత్నం లేకుండా కంటికి తెలిసేది ఉబ్బరింపు. కడుపు ఉబ్బరించినప్పుడు ఆ ఉబ్బు ఉదరమంతటికీ సంబంధించినదా లేక ఏదో ఒక భాగంలో మాత్రమే ఉన్నదా అని గమనించాలి. ఆరోగ్యస్థితిలో ఉదరం, మధ్యరేఖకు రెండువైపులా ఒకే మాదిరిగా ఉంటుంది. ఉబ్బరం రెండువైపులా సమానంగా ఉన్నదా, లేక ఒక వైపున కొన్ని భాగములలోనే ఉన్నదా గమనించాలి. ఉదరం మధ్యలో 'నాభి' (బొడ్డు) ఉంటుంది. ఆరోగ్యవంతులలో ఇది ఉదరం మట్టానికి కొంచెం క్రిందుగా ఉంటుంది. ఉదరకుడ్యంలో కొవ్వు అధికంగాఉన్న వారిలో బొడ్డు లోతుగా గుంటగా ఉంటుంది. కాని, ఆరోగ్యవంతులలో ఏ పరిస్థితులలోనూ బొడ్డు ముందుకు పొడుచుకరాదు. శిశువులలో ఉదరకుడ్యంలో నాభిరంధ్రం పూడక ఉదరాంగభాగము అందులోనుంచి ముందుకు అర్ధ గోళాకృతిగా పొడుచుకుని వస్తుంది. ఈ స్థితిని "అంబిలికల్ హెర్నియా" అంటారు. అంబిలికస్ (Umbilicus) అంటే బొడ్డు. శరీరాంతరాళముల గోడలలో సహజంగా ఉండే ద్వారములనుంచిగాని, కాలక్రమంగా ఏర్పడిన ద్వారముల నుంచిగాని ఏదయినా అంగము (Viscus) గానీ, అంగ — భాగముగానీ వెలుపలికి తోసుకుని వచ్చినప్పుడు ఆ పరిస్థితిని హెర్నియా (Hernia) అంటారు. హెర్నియాను ఆయుర్వేద శాస్త్రజ్ఞులు "ఆంత్రవృద్ధి" అంటారు. కాని, ఈ మాట ఆధునిక వైజ్ఞానిక వైద్య పరిభాషలో హెర్నియా అన్న మాటకు సమానంకాదు. 'ఆంత్రము' అంటే ప్రేగు. హెర్నియాలో ఆంత్రము వృద్ధిచెందదు. ముడతబడి, ఉదరకుడ్య ద్వారములద్వారా బయటికి వస్తుంది. ఇల్లా ప్రేగుమాత్రమేకాదు. మూత్రాశయము, రక్తనాళము వంటిది ఏదయినా సాగి బయటికి చొచ్చుకుని రావచ్చును.

నాభిచుట్టూ ఉబ్బిన వెయినులు ఉన్నవేమో గమనించాలి. మంచి దేహచ్ఛాయగలవారిలో 'వెయినులు' (Veins) నీలవర్ణం కలిగి కనుపిస్తూఉంటవి. నల్లనివారిలో వీటిని గమనించడం కష్టం. వీటిని గమనించడం అతి ముఖ్యమయిన విషయం. నాభి చుట్టూ ఉండే వెయినులు ఉబ్బడం ముఖ్యంగా మూడు పరిస్థితులలో ఏర్పడుతుంది. (1) లివరులో బల్ల

—54 వ పేజీ చూడండి



ఆంధ్రప్రదేశ్ నూతన గవర్నర్‌గా జనరల్, యస్. యం. శ్రీనగేష్ ప్రమాణస్వీకారం చేస్తున్న దృశ్యం.

రాజధాని కబుర్లు

ఇంట గెలువకనే రచ్చగెలువాలని ప్రయత్నించే నాయకులు: అధికారాల్లేని మేయర్ పదవి

గబగబ చినుకులతో ప్రారంభమయి, జోరుగ కురవటం మొదలుపెట్టి కుంభవర్షంగా మారిపోయి, యిక్కడ అంతా జలమయం అయిపోతుంది. మళ్ళీ క్షణంలోనే మేఘాలు చెల్లాచెదరయి, దోబూచు లాడుకుంటూ సూర్యుడు తీక్షణంగా దర్శన మిస్తాడు. తారురోడ్లమీద చరచర పారిపోతున్న నీటి ప్రవాహాల్లో సూర్యకిరణాలు పడి మాడు ల్యాగ కళ్ళల్లో గుచ్చుకుంటాయి. 'ఇప్పుడేగా ఇంత పెద్ద వర్షం కురిసింది అనిపిస్తుంది.' అవును నిజమే! ఇక్కడ ఫెళ్ళున ఎండకూడా వస్తే! ఎండా, వానా రెండూ కూడా, మోదం ఖేదం లాగా మిళితమయి, రెండు రూపాలుగా ప్రత్యక్ష మవుతూనే ఉంటాయి. మానవుల హృదయాన్ని గిలిగింతలు పెడుతూనే ఉంటాయి. ఈ రకమైన దాగుడు మూతలతో కళకళ లాడుతోంది రాజధాని నగరం. వీటన్నిట్లో ఎంతో వేదాంతం ఉంది. ఆలోచించిన కొద్దీ, కొత్త అర్థాలు, కొత్త నిర్వచనాలు, మెదడులో ఉత్పత్తి అవుతూనే ఉంటాయి.

వీడ్కోలు

అట్లాగే వీడ్కోలు స్వాగతాలూనూ. స్వాగతంలోనే వీడ్కోలు అర్థం యిమిడిఉంది. వీడ్కోలులో గతించిన స్వాగతం స్ఫురిస్తుంది. ఏ ఉద్యోగో, ఏ గుమాస్తాయో, నాలుగేళ్ళపాటు ఒక ఊళ్ళో అంటిపెట్టుకుని ఉండి, బదిలీ రీత్యానో, ఇతర కారణాలవల్లనో, ఈ వూరు వదిలిపెట్టి వెళ్ళాల్సి వస్తే, ఏమిటో మనస్సు చివుక్కు మంటుంటది. తనకు ఆ వూరిమీద హక్కు ఏర్పడ్డట్లనిపిస్తుంది. తాను ఆవూరు వదిలిపెట్టి వెళ్ళలేనా అనిపిస్తుంది. పెద్దల్ని పిన్నల్ని సహోద్యోగులు, వీడ్కోలు చెప్పి, సాగనంపటం, బరువైన హృదయంతో వెళ్ళిపోవటం జరుగుతుంది. ఆ ఊరు వదిలిపెట్టి వెళ్ళినా, ఎన్నో మధుర స్మృతులు వెంటాడుతూనే ఉంటాయి. అలాంటిది అధికారానికి పెద్ద పదవి కాకపోయినా, హోదాకు పెద్దరికం అనుభవించి నలుగురి నోళ్ళల్లోనూ మంచి అనిపించుకుని, తిరిగి స్వస్థానానికి వెళ్లాలంటే ఎంతో బాధగానే ఉంటుంది. మనస్సు కలవరపడుతుంది. పదవులు శాశ్వతం కావు. అని తెలుసు. ఆమాటకొస్తే ఏది శాశ్వతం! పంజాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి, అలనాటి రాజకీయాల్లో ప్రముఖపాత్ర వహించి, పెద్దల మెప్పు పొంది అనుభవం మూట నెత్తిన పెట్టుకు వచ్చి ఆంధ్రప్రదేశ్‌కు గవర్నర్‌గా ఉంటూ అందరి సానుభూతిని చూరగొన్న శ్రీ భీమ్‌సేన్ సచార్ అభినందనీయులే!

పదవిలో ఉన్నంతవరకు అదో రకమైన జీవితానికి అలవాటు పడాల్సి వస్తుంది. కాదనుకున్నా తప్పదు పదవికీ, అలాంటి జీవితానికీ అవినాభావ సంబంధం ఉంది పదవీ విరమణ సమయంలో ఎన్నెన్నో భావాలు వచ్చి కలవరపెడతాయి. తానేదో చెయ్యలేకపోయాననే ఆవేదనతోబాటు ఇంకా చెయ్యాల్సింది చాలా ఉందే అనే తాపత్రయం కూడా కలుగుతుంది.

శ్రీ భీమసేన్ సచార్ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ, గవర్నర్ పదవి చాలా ముఖ్యమైనదనీ, అది కేవలం నామమాత్రానికే కాకుండా, ప్రముఖపాత్ర వహించగలిగదనీ అన్నారు. నిజమే! కాని ముఖ్యమంత్రికే అన్ని అధికారాలూ ఉన్నాయి. గవర్నర్ పదవి కేవలం హోదాతో కూడినదిగా పరిగణింపబడుతూ వచ్చింది. అయితే గవర్నర్‌కు కూడా కొన్ని సందర్భాలలో ప్రత్యేకాధికారా లున్నాయి. ప్రత్యక్షంగా నిత్యకృత్య పరిపాలనా నిర్వహణలో జోక్యం చేసుకోనకపోయినా, మొత్తం పరిపాలనా విధానానికి గవర్నర్ కూడా బాధ్యత వహించాల్సిందేగా! మంత్రిమండలికి సమయస్ఫూర్తిగా సలహా లివ్వటం, ప్రజాభిప్రాయం దృష్ట్యా వారికి తన అభిప్రాయాన్ని విస్పష్టంగా, నిర్భయంగా వెలిబుచ్చటం వంటి బాధ్యతలు, విధులు ఉండనే ఉన్నాయి. కాని యీ విధులు నిర్వహించటానికిగల అవకాశాలు ఎంతవరకు ఉన్నాయో ప్రస్తుత పరిస్థితుల్లో, రాజకీయ విజ్ఞులు పరిశీలించాలిసి ఉంటుంది. రాష్ట్రేతర వ్యక్తిని, గవర్నర్‌గా నియమించాలనే సాంప్రదాయం కూడా. తన విధుల్ని ధైర్యంగానూ, సత్తిడికిలోను గాకుండాను నిర్వహించటానికే ఏర్పడింది. ఆ పదవికి న్యాయం చేకూర్చాలంటే అలాంటి అవకాశాలు పూర్తిగా కల్పించాలి. లేకపోతే యింత వ్యయంతో కూడిన ఆ పదవియొక్క ఉపయోగం ఏమిటా అని సామాన్య ప్రజలకు సంశయం రాకమానదు అందువల్లనే వారు వెలిబుచ్చిన అభిప్రాయానికి ఎంతో విలువ ఉంది

జాతీయ సమైక్యత—ఇంట్లో అనైక్యత

తర్వాత ఇంకో విషయంకూడా చెప్పారు. రేడియోలో ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రజలపట్ల తనకున్న సహజ వాత్సల్యాన్ని, ఆప్యాయతనూ వ్యక్తపరచారు ఇంతేగాక, జాతీయ సమై

—55 వ పేజీ చూడండి

హరివంశము

హారీత శివశర్మ

సాందీపని పర్వం-74

పౌండ్రకుడింటికి తిరిగివచ్చు వేళకు మాధ్యందినమయ్యెను. నడియాకాశమున సూర్యుడు ఎర్రని ఎండలను చెరగిపోయుచుండెను. పౌండ్రకుని యహంకారము ధర్మమును మండించినట్టు లవియు కాశికను మండించెను. విశ్వనాథశివుని ఆలయకలశములు నివురు తొలగిన నిప్పుకలవలె ధగధగలాడెను. భగభగ మండెను. సుదక్షిణ ఆ ఎండల కాగలేకపోయెను. కాశికలో కాలముకాని కాలము ప్రవేశించినట్టు లామె భావించెను. భావించుచు, తన భర్తను చూచెను. ఆయన తన మందిరములకు పోయి, వేషము తీసి వైచి, తన మందిరములకు వచ్చుచుండెను. కంచుకి ఇంకను రాలేదు. ధర్మపరిషత్తులో నేమైనది! ఆమెకా బాధ ఇప్పుడు మరియు నాధ్మాతమయ్యెను. ఆమె మేడలుదిగి, భర్తకెదురుపోయి ఏమైనదని యడుగవలయుననుకొనెను. అనుకొనెనేకాని, దిగలేకపోయెను. విచిత్రమైన భయమును పొందిన భావమొక్కడామె నావేశించెను. ఒక కల వచ్చును. నిజమున కది వచ్చుటగూడ కాదు. వచ్చినట్లుండుట. ఆ స్థితిలో మెలకువ వచ్చినట్లును, రానియట్లును నుండును. ఎవరోవచ్చి గొంతుకపై కూరుచున్నట్టు లుండును. కన్నులు తెరువవలెనని, తెరచినచో, పూర్తి మెలకువ వచ్చి, వచ్చిన కల విరగడయగునని యనుపించును. కన్నులు తెరువుడు పడవు. ఏదో మాటాడవలయునని యనిపించును. మాట రాదు. అంకిళులు నొక్కినట్లు బాధ. చేతులును, కాళ్లను కదిపి చూచిన బాగుండు ననిపించును. అవి వశమునకు రావు. సర్వేంద్రియములు వశములు తప్పియుండి, ఒక్క మనస్సు మాత్రము విచిత్ర జాగరణమును భజించగా ఆ కల్గుచున్న బాధ ప్రాణాంతకముగానుండి, విపరీత భయప్రదమై భాసించును. సుదక్షిణ స్థితి ఇప్పు డట్టులుండెను. వచ్చిన భర్తను సత్కరించవలయు ననుకొనును. సత్కరించలేదు. లేచి నిలబడవలయుననుకొనును. నిలబడలేదు. మాటాడవలయుననుకొనును. మాటాడలేదు. పౌండ్రకున కామెను చూడగా నాశ్చర్యమయ్యెను. అత డామెను సమీపించి తన చేతితో నామె చుబుకమును తాకెను. ఆమెకు ఒడలు తెలిసెను. తెరిసిన కన్నులతో నామె భర్తను చూచెను. ఆమె ఏమో మాటాడునని పౌండ్రకు డనుకొనెను. ఆమె మాటాడలేదు. అతనిని చూచుచు, నట్టులే యుండిపోయెను.

పౌండ్రకుడు విచిత్రమైన సంకటములో పడెను. పరిషత్తులో జరిగినది సుదక్షిణకు తెలియునా! తెలియదా! ఈమె అచ్చటకు కంచుకిని పంపెను. కంచుకి తిరిగివచ్చి జరిగినదంతయు నామెకు చెప్పెనని యాత డనుకొనెను. కంచుకి వచ్చినట్లు లేదు. చెప్పినట్లులేదు.

"సుదక్షిణ!"

"స్వామి!"

"కంచుకి రాలేదా!"

"ఇంకను రాలేదు,"

"ఏమై యుండును?"

అతనికి నవ్వు వచ్చెను. 'ఏమై యుండును' అని మరల ఇంకొకసారి యనుకొనెను. "ఓసి! సుదక్షిణ! కంచుకి ఆచార్య సాందీపని యాశ్రమమునకు పోయెను. నీకు ఇంకను తెలియదువలెనున్నది. నేను ఆచార్య సాందీపనిని కాశికనుండి బహిష్కరించితిని" అనెను.

సుదక్షిణ ముఖము వివర్ణమయ్యెను. ఆమె శరీరము వణకెను. 'స్వామి! ఎంత పని చేసినారు!' అని ఆమె మూర్ఛకూరెను. పౌండ్రకు డామెను పట్టుకొని, చేతులలోనికి తీసుకొని మంచముపై పరుండబెట్టెను. "ఎవరు అక్కడ!" అని దాసీలను పిలిచి, వారిచే జలము తెప్పించి యామె ముఖముపై, యొడలిపై చల్లెను. ఆమె కన్నులను అల్లన తెరచి భర్తను మెల్లన తిలకించెను.

"స్వామి! తాము నిజము చెప్పుచున్నారా!"

"సుదక్షిణ! నేను ఎప్పుడైన నబద్ధ మాడితినా!"

"స్వామి! కాశిక ఇంకను క్రుంగిపోక నిలిచియున్నదే! ఇంతటి వైపరీత్యము జరగగా, ఈ నగరమింకను ఇట్లెట్లు లుండెను. తాము నాతో మేలమాడుచున్నారు."

పౌండ్రకుడు మెల్లన హసించెను.

"సుదక్షిణ! నేనేమి చేసితిని!"

"స్వామి! తాము భగవంతునిపై పగతీరప్చుకున్నారు. కాశికకు అన్యాయము చేసినారు."

సుదక్షిణ దుఃఖము నాపుకొనలేకపోయెను. ఘోరున విలపించెను. పౌండ్రకు డామె నోదార్ప చూచెను గాని, సాధ్యముకాలేదు. "సుదక్షిణ! నేను తప్పు చేసినానని, ధర్మమును చేయలేదని నీ యభిప్రాయము. నీవు ఆచార్య సాందీపని ధర్మమునకు చేసిన వ్యాఖ్యానమును వినలేదా. ఆయన వర్ణాశ్రమ ధర్మాదికమైన వ్యవస్థనే నిందించెను. నేను రాజును, ధర్మమును నిలుపుటకదా, రాజ ధర్మము. చూచుచు, చూచుచు భయావహమైన యాయన చెప్పిన ధర్మము నంగీకరింపమందువా! మనువు మొదలు క్షత్రియులందరు వర్ణాశ్రమ ధర్మమును నిల్పుచున్నారు. వేదములు అధర్మమును చెప్పుచున్నవి......"

అంత దుఃఖములోనను సుదక్షిణ నవ్వెను.

"స్వామి! ఈ ధర్మమును ఆచార్య సాందీపనికి తెలియదనియా మీరనుచున్నారు. ఏల ఇంకను మీరు అజ్ఞానమును వీడరు. ఆచార్య సాందీపని ధర్మము యొక్క పారమార్థికస్థితిని చెప్పియుందురు. ఏలన, ఆచార్య మహానందులను విచారించుటయందు చూడవలసినది పారమార్థికమైన ధర్మమును. ఆయనను వ్యావహారిక ధర్మ చోదితములైన స్మృతులనుబట్టి విచారణ చేయుట ధర్మముకాదు గనుక. ఆచార్య మహానందులు అవధూతలు. ఆలోచించుచో నాయన ఆ స్థితిని గూడా తరించినట్లు తోచును. మరి వారిని లోకధర్మము ననుసరించి విచారించిన చెల్లునా! అట్టివారిని విచారించుటయు ఉండరాదు. అది ధర్మము. వారివలన, వారి పుణ్యమునబడి లోకములు నిల్చుచున్నవి. ధర్మము చెల్లుచున్నది. వారిని శిక్షించుట యనగా, ధర్మమును తప్పి నడచుట......"

"నేను ఆచార్య మహానందులను శిక్షించనేలేదు"

"అవును. నేనును అదియే అనుచున్నానుగదా! తాము భగవంతునిపై పగతీర్చుకొనినారు. ఇక ఇక్కడ ధర్మమెక్కడ! తాము ధర్మమును రక్షించుట ఎక్కడ! స్వామి! తాము చేయరాని పాపమును చేసినారు. దానిని మీరును, నేనును అనుభవించవలయును."

—64 పేజీ చూడండి

వివిధ ప్రాంతాల వింతప్రదేశాలు

చూస్తే మరోసారి చూడాలనిపించే ఏథెన్సు నగరం



ఏథెన్సులో ఒక రెస్టారెంటు.

నాటకానికి ఆదిని జోలపాడి లాలపోసిన నగరం ఏథెన్సు. ఇవాళ మంచి థియేటర్ లేక వెలవెల బోతున్నదని వింటున్నాము. ఎందుకంటే ఎక్కువగా ఇక్కడి థియేటర్లన్నీ కూడా సినీమాలను ప్రదర్శించడమంటేనే మోజు పడుతున్నాయి.

గ్రీసు దేశం రాజధాని నగరమైన సుందర నగరం ఏథెన్సులోనే మొదటి రూపకం రూపొందింది. "డియొనీసియస్" గౌరవార్థం ప్రదర్శించిన తొలి దృశ్యగానం దీనికి నాంది పలికిందని చెప్పవచ్చును. ఆ తర్వాత అరిస్టాటిలు 'నాటకం' అంటే ఇలా ఉండాలీ అంటూ నిబంధనలూ సూత్రాలు చేశాడు.

వాస్తవానికి ఈ దేశాన కళా నిలయాలైన థియేటర్లు చాలా ఉండాల్సిందే. ఈ గడ్డనే "సాఫాక్లెస్," "యూరిపిడీస్," "అరిస్టోఫాన్సు"లు కీర్తిశేషులయ్యారు. వారు రూపకాన్ని నిర్దుష్టంగా పెంపొందించి పోషించారు.

ఈ ప్రాచ్యనగర వైభవం చూడగలగడం ఈనాటికీ కూడా అదృష్టంగానే చెప్పుకుంటారు. ఐతేనేం? యివాళ ఇక్కడ పాశ్చాత్య సంస్కృతీ సంప్రదాయాల బలమైన ప్రభావం ఎక్కువగా ఉన్నది. మనం ఒక హోటల్‌లో దిగి, గదికిటికీ దగ్గర కూచుని ఏథెన్సు "ఏక్రొపాలిస్" [శిఖరాగ్ర మందిరం]ను గాని లేదా జూస్ దేవుడి దేవాలయాన్నిగాని చూడొచ్చును. మన మేను పులకిస్తుంది. ఆ అనుభూతిని ఏథెన్సును వొదిలివేసినాకూడా మనం మరిచిపోలేము. ఏథెన్సు విలాస యాత్రను హాయిగా తియ్యగా అనుభవించడానికి విజ్ఞానీ వేత్తా; కానక్కరలేదు. సామాన్యులకు కూడా ఆనందం లభిస్తుందిక్కడ.

ఏక్రొపాలిస్‌శిఖరం ఏటవాలు ప్రదేశాన ఉత్తరభాగమైన "ప్లాకా" ప్రాంతమంతా మెలికలు తిరిగిన వీధులతో అందమైన కఫేలతో మంచి నృత్యసంగీత వినోదాలతో పాటు, మధురసం సరఫరా చేసే అధునాతన విలాస విశ్రాంతి మందిరాలు ఉంటాయి. ఈ ప్లాకా తోటల్లో గులాబీలు, తెల్లని, ఎర్రని "ఓలేండర్"పూలు విరబూస్తూంటాయి. ఓ సారికాదు, మరోసారి కాదు - మళ్లీ మళ్లీ చూడాలని, అక్కడ ఉండాలనీ అనిపిస్తుంది ఈ 'ప్లాకా'లో.

ప్లాకా దిగువనున్న మార్కెట్ భోజనప్రియులకు, విలాస పురుషులకుకూడా అనువైన చోటు.

కాన్స్టిట్యూషనల్ స్క్వేర్‌లో ఖరీదైన తినుబండారాలు ఆడంబరంగా దొరుకుతాయి.

నేషనల్ గార్డెన్‌ను తిలకించిన తరువాత, మనం "పాలస్" చేరుకుంటాము. పాలస్ చుట్టూరా పహారాదారుల దుస్తుల ధారణ ప్రత్యేకంగా చూడ కుతూహలంగా ఉంటుంది.


అమెరికన్ రాయబార కార్యాలయం ఎదురుగా రాణీ - సోఫియా ఎవెన్యూ ఉంది. ఇక్కడున్న "బెనాకీ మ్యూజియం" అద్భుతమైనది. దీన్ని భవనంతో సహా ఏథెన్సు వాసుడైన భాగ్యవంతుడు బహూకరించాడు.

పైగా ఇందులోని ప్రతీ వస్తువు ఆయన ఒక్కడే సొంత ధనంతో సేకరించి, వస్తుప్రదర్శనశాలను చేసుకుని ఇలా బహూకరించాడు. ఇందు అతి ప్రాచీనమైన అమూల్య వస్తు భూషణాదులున్నాయి. అధునాతన వస్తు సముదాయమూ ఉన్నది. చైనా - పింగాణీవస్తువులది ప్రత్యేకత విలాస యాత్రికులు ఈ నగరంనుంచి పరిసర ప్రాంతాలకు 'విహారంగా' వెళ్లి ప్రాచీన వైభవాన్ని, ప్రకృతిశోభనూ చూడవచ్చును. పురాణ ప్రసిద్ధికెక్కిన, చారిత్రకప్రశస్తి పొందిన; జాగాలు యిక్కడ చాలా ఉన్నాయి.

—టెంపిల్ మానింగ్.


★

రంగధామం



భానుమూర్తి గురించి కాలేజీలో అనేకమంది అనేక రకాలుగా అనుకుంటారు. బి. యస్‌సి. రెండో సంవత్సరం చదువుతూ, ఎప్పుడూ ఏదో కూనిరాగం తీస్తూనో, లేక ఏదో బొమ్మ గీస్తూనో ఉండే అతని పొడుగాటి విగ్రహం అందరికీ సుపరిచితమే. హాస్టలు గోడలనిండా, భానుమూర్తి పుస్తకాలనిండా, పెన్సిల్ గీతలతో వేసిన అనేక రకాల బొమ్మలన్నీ ఇంచుమించు ఒకేరకమైన కనుముక్కు తీరూ, ఆకారం గల స్త్రీ రూపాలవడంచేత స్టూడెంట్సుకి అతనిమీద 'ఎవరినో అమ్మాయిని ప్రేమించాడు!' అన్న అనుమానం ఏర్పడేట్లు చేశాయి.

సుమారు ఏణ్ణర్థంనుంచి భానుమూర్తిలో ఒక నూతన చైతన్యం ప్రారంభమైంది. అంతకుముందు కాలేజీలో అతని నెవరూ ఎరుగరు. కాని, హఠాత్తుగా భానుమూర్తి పాటలూ, బొమ్మలూ అందరి దృష్టినీ ఆకర్షించసాగాయి. కాలేజీ అమ్మాయిలు సైతం మూర్తి పాటల్ని తెగపొగుడుతూ, అతని బొమ్మలకోసం ఎగబడ నారంభించారు. కర్మం చాలక భానుమూర్తి ఆడపిల్లల రూముకి వెళ్ళాడో, అతనిచుట్టూ అమ్మాయిలంతా చేరి, అతని పాటల్ని పొగడడం, అతని బొమ్మలు కావాలనడం, ఎవరికి వారు అతనిదృష్టి నాకర్షించాలని ప్రయత్నించడం▼





తప్పదు. మగపిల్లలంతా అతని అదృష్టాన్ని చూసి అసూయపడేవారు. కొందరు అతని పేరు, ఒకరిద్దరు అమ్మాయిల పేర్లతో జోడించారు. అతనికి అనేక దుర్వ్యసనాలున్నాయనీ, నడత మంచిదికాదనీ రహస్య ప్రచారం చేశారు. కాని, అతనిముందు ఎవరూ ఏమీ అనేవారుకారు. ఎందువల్లనంటే అతనంటే అందరికీ కొంత భయభక్తులున్నాయి. దానికి కారణం, భానుమూర్తికి బలిష్ఠమైన కండలు తిరిగిన శరీరమే కాక, స్నేహితులకోసం ఖర్చుపెట్టే శక్తికూడా ఉంది.

మునుపు పొట్టిలాగూలూ, మాసిన చొక్కాలూ తొడుగుతూఉండే భానుమూర్తి, చక్కని ఉలెన్ పాంటూ, సిల్కు చొక్కాలూ వెయ్యడం ప్రారంభించాడు. కాలేజీ స్టూడెంట్లలోనే చనువుగా మునుపు మెసలలేనివాడు, ఇప్పుడు లెక్చరర్లతో సన్నిహితంగా మెలగనారంభించాడు. ముఖ్యంగా హిస్టరీ లెక్చరరు భాస్కరరావుగారు భానుమూర్తికి బొమ్మలు వేయడంలో ఎంతో ప్రోత్సాహమిచ్చి, తరుచూ తమ ఇంటికి తీసుకువెళ్తూండడంవల్ల అతనికి ఇతర లెక్చరర్ల స్నేహం కూడా భాస్కరరావుగారివల్ల లభించింది. గిరిజ భాస్కరరావుగారి భార్య. ఆమె కూడా బొమ్మలు వేస్తుంది. భానుమూర్తిని "తమ్ముడూ, నువ్వు కృషిచేస్తే, గొప్ప పెయింటర్ వవుతావు" అనేది. మొదట్లో నటరాజూ, త్రిమూర్తీ, బుద్ధుడూ మొదలైన బొమ్మలు వేస్తూండే భానుమూర్తి క్రమంగా స్త్రీ స్వరూపాలూ, వివిధ భంగిమలలో స్త్రీ విగ్రహం, అజంతా బొమ్మలూ వెయ్యనారంభించాడు. అతని బొమ్మల్లో ఒకే పోలికగల్గి, వివిధ భంగిమలలో కన్పించే ఒక స్త్రీరూపం పరిశీలించేవారికి స్పష్టంగా కన్పించేది.

కళాకారుడిని ఏ రూపమైతే విపరీతంగా ఆకర్షిస్తుందో, ఆ రూపమే అతని పెన్సిలుద్వారాగాని, కుంచెద్వారాగాని వ్యక్తమవుతుందని కొందరి అభిప్రాయం. ఇతరుల సంగతెలావున్నా, భానుమూర్తి విషయంలో అది నిజం.

సుమారు ఏణ్ణర్థం క్రిందట భానుమూర్తి, తన పెత్తల్లిఊరైన కృష్ణాపురం అనే ఒక పల్లెటూరికి వెళ్ళాడు. చిన్నప్పుడెప్పుడో పదేళ్ళ వయస్సులో ఆ ఊరు వెళ్ళాడు. తరువాత మళ్లీ ఎనిమిదేళ్ల తరువాత ఆ ఊరు వెళ్ళాడు. ఈలోగా ఆ ఊరులోనూ కొన్ని మార్పులు వచ్చాయి. భానుమూర్తీ బాగా మారాడు. పల్లెటూళ్లో ఉన్న పెత్తల్లికి పిల్లలు లేకపోవడంవల్ల భానుమూర్తంటే చాలా ఇష్టం. ఆమెదృష్టిలో అతను చాలా పసివాడు. అందువల్ల అతనికి వచ్చిన మర్నాడే తలంటు ప్రయత్నం తలపెట్టింది. "ఒరేయ్ భానూ! ఎంతమారిపోయావురా! హోస్టలు—మెతుకులు; తిని, ఆరోగ్యం చెడగొట్టుకుంటున్నావు. పాడు చదువులు పిల్లల ప్రాణాలు తీసేస్తున్నాయి. మీ అమ్మకి నీ తరవాత నలుగురు పిల్లలాయె. లేకపోతే అది వచ్చి వండిపెట్టును. పోనీ, నాలాటిది వచ్చి, ఇంత ఉడకేసి పెడదామన్నా, నాకు తీరికేదీ? చూస్తున్నావుకదా, ఇక్కడ కామాటం. తెల్లవారి లేచింది మొదలు, గొడ్లతోటే, పాలేర్లకు వండిపెట్టడంతోటే, ఇంటిపనులతోటే సతమతమైపోవాలికదా! వచ్చేపోయే కొంపాయె. ఇదిగో ఈ కాఫీ త్రాగి పెరట్లోకి పద. తలంటుకి అన్నీ సిద్ధం చేశాను" అని ఆవిడ వంటింట్లోకి వెళ్లింది.

భానుమూర్తి బద్ధకంగా ఆవలించాడు. ఈ వేసంకాలపు సెలవుల్లో కొన్నిరోజులు తన పెత్తల్లిగారింట్లో గడపాలని వచ్చాడు. కృష్ణాపురం బొత్తిగా పల్లెటూరు. బస్సెక్కాలంటే అరమైలుదూరం వెళ్ళాలి. అలాటి కుగ్రామంలో ఏం తోస్తుంది? కొన్ని తెలుగు నవలలు వెంట తెచ్చుకున్నాడు చదవడానికి. పల్లెటూరిలో కొన్ని మంచి సీనరీలు చిత్రిద్దామని కూడా ఉందతనికి. కాని, తీరా ఆ పల్లెటూరికి వచ్చాక చిత్రించడానికి తగిన ఉత్సాహం కలగలేదు.

పెత్తల్లిచేత తలంటి పోయించుకుని, కాఫీత్రాగి ముందుగదిలో కూచొని ఒక నవల తీశాడు భానుమూర్తి. పేజీలు తిరగెయ్యడానికి ఉపక్రమించాడు కాని, మనస్సు పుస్తకంమీద లగ్నం కాలేదు. ఇంతలో ఒక అమ్మాయి తెల్ల పరికిణీమీద నీలివోణి వేసుకుని, గుండ్రటిమొహంలో అందమైన కాటుక కళ్ళూ, తెల్లనిఛాయా కలిగి, సుమారు పదిహేనేళ్ల వయసులో చక్కని శరీర సౌష్ఠవంతో చూడగానే మనుషుల నాకర్షించకలిగే అందం కన్పిస్తూంటే, భానుమూర్తి చదువుకుంటున్నగదిలో కొచ్చింది.


"ఏం బావా! జ్ఞాపకమున్నావా?" అంటూ, సదురూ బెదురూ లేకుండా వచ్చి, భానుమూర్తి కుర్చీ పక్క కుర్చీలో కూచుంది. భానుమూర్తి తెల్లబోయాడు. ఎవ రీ అమ్మాయి? అని ప్రశ్నించుకున్నాడు.

"రాధా! వచ్చావుటే! ఇక మీకు కాలక్షేపానికి లోటుండదు" అంటూ భానుమూర్తి పెత్తల్లి కూడా వచ్చింది. "ఒరేయ్! దీని కెప్పుడూ పుస్తకాల పిచ్చేరా. నువ్వు తెచ్చిన పుస్తకాలన్నీ రెండు రోజుల్లో చదివేస్తుంది. ఎప్పుడూ, ఈ ఊళ్లో తన కేమీ తోచదని గోలపెడుతుంది. దీనితో నిన్న చెప్పాను నువ్వు వస్తున్నావని. చిన్నప్పుడు మీ రిద్దరూ కలిసి ఆడుకునేవారుకదూ! అది అప్పటినుంచీ నిన్ను గురించి అడుగుతూనే ఉండేది. అందుకని నువ్వు వస్తావని చెప్పగానే చాలా సంతోషించింది" అని ఆవిడ భానుమూర్తికి పాత రోజుల్ని గుర్తుకు తెచ్చింది. భానుమూర్తికి లీలగా పాత రోజులు గుర్తుకు వచ్చాయి. ఆ రోజుల్లో రాధా, తనూ కలిసి ఆడుకున్నారు. కాని, ఆ రాధ మరోవిధంగా ఉండేది. గౌనులు తొడుక్కునే రోజుల్లో, చింపిరిజుట్టుతో, వికారంగా కన్పించిన రాధ, ఇవాళ చాలా అందంగా కన్పిస్తోంది. రాధా వాళ్ళ నాన్న తనకూ దూరబంధువు. ఆ ఊరిలో కరిణీకం చేస్తాడు. వాళ్లది చాలా సామాన్య కుటుంబం. ఈ విషయాలన్నీ జ్ఞాపకమొచ్చి, చిరునవ్వు నవ్వాడు భానుమూర్తి.

"నువ్వు చాలా పెద్దదానివయ్యావు రాధా!" అన్నాడు భానుమూర్తి. రాధ చిరునవ్వు నవ్వింది. భానుమూర్తి మనసులో ఒక చిన్న ఆనందలహరి వీచింది. భానుమూర్తి పెత్తల్లి—ఆమె పేరు సీతమ్మగారు—రాధను "అప్పుడే నీళ్లు తెచ్చేశావుటే చెరువునుంచి?" అని అడిగింది.

"లేదత్తా! బిందె తీసుకుని ఇప్పుడే బయల్దేరాను. దారిలో బావ నొకసారి చూసిపోదామని వచ్చాను. ఏది బావా? నీ పెట్టె తెరూ, ఏమేమి విచిత్రాలున్నయో చూస్తాను. నీ చేతిలో పుస్తకం ఇలా తే" అని భానుమూర్తిచేతిలో పుస్తకం లాక్కుని పేజీలు తిరగెయ్యసాగింది. తనతో చిన్నప్పుడు కలిసిమెలిసి ఆడిన రాధే అయినా, ఆమె చనువుకి భానుమూర్తి కొంచెం ఆశ్చర్యపడసాగాడు. అతని ఊహ ప్రకారం వయసొచ్చిన ఆడపిల్లలు, తలుపువారగ నక్కి, తల వంచుకుని, బెదురు చూపులు చూస్తూ, పదిమాటలకొక మాట జవాబుచెప్తూ సిగ్గును ప్రకటిస్తారు గాని, ఇలా ప్రక్కనే వచ్చి, కూచుని, పెట్టెలు

—44 పేజీ చూడండి



మంచీ - మర్యాదా

సత్యవతీదేవిగారు వ్రాసినట్టు ఎంత డబ్బున్నా తగిన మర్యాద చూపలేరు కొందరు. చాలామంది ధనికులు మంచీ—మర్యాదా ఉన్నవాళ్ళు వందల కొద్దీ ఉన్నారు. మంచీ—మర్యాదకు బీదా, గొప్పా, చదువున్నా, లేకపోయినా భేదంలేదు. అందుకే అన్నారు పెద్దలు "మర్యాదిచ్చి మర్యాద పుచ్చుకో మని".

యస్. యస్. వి. రమణారాణి (రాజమండ్రి)

* * *

రచయిత్రి వ్రాసినట్లు డబ్బుఉండగానే సరి కాదు. దానికి తగిన మర్యాద, మన్నన నేర్చుకున్ననాడే తగినవిలువ ఇవ్వకలుగుతాం.

కుమారి ఫూల్‌జాన్‌బేగం (ఆకివీడు)

* * *

"మంచి—మర్యాదా" చాలా బాగున్నది. మొన్న నేను ఒక స్త్రీల కళాశాలకు వెళ్లినప్పుడు అక్కడ ఒకమ్మాయిని ఫలానా వారు తెలుసునా అంటే తల పైకి ఎత్తి "లేరు. వారిప్పుడు పనిలో ఉన్నారు. మీరు కలుసుకోవాలంటే అక్కడికి వెళ్లి కలుసుకోండి. ఆమె రాను 6,7 గం. అవుతుంది. అంతవరకు అక్కడే నిల్చోండి." అని ఎక్కడికో వెళ్ళింది. తరువాత వాకబు చేస్తే ఆ అమ్మాయి తెలుగుశాఖకు కార్యదర్శిట! ఆమె నిల్చోమన్నచోటే ఒక కుర్చీఉన్నది. కనీసం ఆమె కూర్చోమనలేదు.

శ్రీమతి పట్టాభి (మద్రాసు)

* * *

వి. సత్యవతీదేవిగారి 'మంచీ—మర్యాదా' వ్యాసం, చాలామంది ధనవంతులైన గర్విష్ఠులకు కనువిప్పు కాగలదని ఆశిస్తున్నాను. చాలామంది చదువుకొని ఉండీ, సిటీలలో పదిమందితో కలిసి మెలిసి ఉంటూ కూడా ఇంటికి వచ్చిన సాటి స్త్రీలను ఇలా అవమానిస్తుంటారు.

శ్రీమతి డి. ఎల్. ఎం. రాణినాయుడు (నిడవనూరు)

ఆడవారూ–ఆచారాలూ

ఆచారం (ఛాందసం) వల్ల వచ్చేలాభం ఏమీలేదు–మేం ఇంత ఆచారపరులం అని చెప్పుకోటానికి తప్ప. పైగా, ఇదొక దురలవాటు. కొన్ని కుటుంబాలలో ఈ ఆచారం లావైన విష పరిణామాలకు దారితీస్తుంది. ఈ ఆచారం అంటే తడిబట్టలతో వంట, రోజుకి పదిసార్లు స్నానం—చీటికి మాటికి మైలడి పోయానని ఏడవటం—ఇంట్లో వాళ్ళందరకూ దూరంగా ఉండటం చాదస్తం (పిచ్చి) కాక మరేమిటి చెప్పండి? ఇవేమన్నా అర్థంవున్న పనులా?

తల్లులు చాందసులయితే పిల్లలకు అంతో, ఇంతో అంటక మానదు. తమ దురలవాటుకి పిల్లలను వారసులను చెయ్యటం న్యాయంకాదు. కొందరు ఆచారపరులు తమ చాందసానికీ, శుభ్రతకూ ముడి పెడతారు. ఈ చాదస్తంలేనివాళ్ళదగ్గర శుభ్రత, ఉండదని వాళ్ళ నమ్మకం. ఇది పొరపాటు. శుభ్రత వేరు. చాదస్తం వేరు. ఈ చాదస్తంవల్ల వాటిల్లే అనర్థాలను రచయిత్రి అంత బాగా చెప్పలేకపోయా రనిపిస్తోంది. 'సమత' (పి. ఎల్. కె.)

అల్లుళ్ళూ అలుకలూ

పూర్వంనుండి వస్తూన్న ఈ ఆచారము నేటి సమాజంలో బాధాకరంగానే ఉంది. దీనికి మన ఆడవారే చాలామట్టుకు కారకులు. ఏమంటే, సహజంగా పోనీ యెందుకు వారిని బాధించడం అనే అభిప్రాయంలోయుంటే అలుకపెండ్లి కొడుకును ప్రేరేపించేది అతని అక్క చెల్లెళ్లో, తల్లో అయుండడం చాలాచోట్ల చూస్తున్నాం. అతడు ఏమన్నా అంటే మీ బావగారు ఏం చేసారో చూడలేదా అని ఉదహరిస్తారు. అయినా ఈ రోజుల్లో మిగిలిన లాంఛనాలలాగా ఈ అలుకకు ఫలానాది ఇస్తామని ప్రధానం నాడే అనుకుంటున్నారు కాబట్టి అల్లుడ్ని దశమగ్రహంచేసి, మనం ఆనందించడం బాగులేదు.

ఎ. అన్నపూర్ణాదేవి (పార్వతీపురం)

భార్యాభర్తలు–పొరపొచ్చాలు

"భర్తకిష్టమయినవి, భార్యకిష్టములేనివీ కొన్ని పనులు చేయవలసిరావచ్చు! అటువంటి సమయాల్లో భార్యతన ఆశయాలకు, అభిరుచులకు స్వస్తిచెప్పగల త్యాగంఆమెలోఉంటే పొరపొచ్చాలు రావు" అనిరచయిత్రి రాశారు. దానికి నేను ఒప్పుకోను. భార్య తన ఆశలూ, ఆశయాలు త్యాగంచేసినంత మాత్రాన పొరపొచ్చాలు రాకమానవు. భర్తకూడా భార్యకిష్టసుఖాలు ఆలోచించి స్త్రీకూడా ఒక మనిషే ఆమెకీకోర్కెలూ, ఆశలూ ఉంటాయని భార్యఉత్తినే తనవాళ్లందరినీవదిలేసి తనకూ తన వారికీ చాకిరీచేయడానికి వచ్చిందనికాక ఆమె కష్టసుఖాలుకూడా తనూ పంచుకుంటూ ప్రేమాభిమానాలతోచూస్తే పొరపొచ్చాలు రావని నాఅభిప్రాయము.

శ్రీమతి. లక్ష్మీరామకృష్ణ (కాకినాడ)

పురుషులూ–పాకశాస్త్రమూ

పురుషులకు, స్త్రీలకు ప్రకృతి ననుసరించి కొన్ని నిబంధనలు—నియమాలూ ఏర్పడినవి. పురుషులు తట్టుకొన్నట్టు ఉద్యోగ రంగాలలో (బాహ్య ప్రపంచము) స్త్రీలు భాసించలేరు. ఒకవేళ సాహసించి చేయుచున్నా భార్యా భర్తలిరువురు సంస్కారవంతులై యొకరి కొకరు పరిస్థితుల నర్థము చేసుకొనేవా రవ్వాలి.

విద్యావంతురాలైన స్త్రీ గృహము నందన వనముగా సృష్టింపజేసిన పిదప మిగతా పన్నీను. లేకపోతే యిరువు రలసి సొలసి గృహమునకు చేరగానే ఏదో యాంత్రికమైన జీవిత మెళ్ళబుచ్చుతున్నట్టు బాధపడ్తారు. ఈరోజులలో స్త్రీలే పాకశాస్త్రములో ప్రావీణ్యత సంపాదించలేక పోతున్నారు. ఇక పురుషులీ రంగంలోనికి, అవసరమైతే జొరబడడ మనేదేమీ సబబుగా లేదు. కాబట్టి అర్ధాంగియే భర్తకు శాయశక్తులా చేయూత నిచ్చినట్లయితే గృహములో ఆనందోత్సాహములు మిన్నంటుతా యనుటలో యతిశయోక్తి లేదనుకుంటూ.

ఎం. ఎస్. విమలా రావ్‌జీ (కాకినాడ)

* * *

పురోగమిస్తున్న ప్రణాళికా భారత్‌లో పురుషులందరూ పాకశాస్త్రంలో పట్టా పుచ్చుకోడం మంచిదన్నా పురుషులు — పాకశాస్త్రము వ్యాస రచయిత అభిప్రాయం సమర్థించ తగ్గది. అయితే ఈ ప్రవీణులంతా అంతా తమను పాకశాస్త్ర ప్రావీణ్యతను తప్పనిసరైన అవసరాలకే ఉపయోగిస్తూ పరిమిత పర్చటం ముఖ్యం.

గుంటకల్ చిన్నయ్య (విజయవాడ)

* * *

"పురుషులూ—పాకశాస్త్రమూ" అన్న వ్యాసం వ్రాసిన శ్రీమతి విజయ సుబ్రమణ్యంగార్కి నా అభివందనములు. పురుషుల ఆధిక్యత గురించి వ్రాస్తూ స్త్రీకి ఎటుల తోడ్పడితే సముచితమో ఆ సంసారం ఎంత సుఖవంతంగా సాగుతుందో చక్కగా వివరించేరు. అందుకు నేనూ ఏకీభవించుతున్నా—

వందివాడ లక్ష్మీదేవి (గుంటూరు)

పరిశుభ్రత

"పరిశుభ్రత" వ్యాసం చాలా బాగుగా ఉన్నది కాని, మద్రాసు, కలకత్తా పట్టణాలలో కూడా అటువంటి దురలవాట్లను మునిసిపాల్టీవారు తొలగిస్తారని నా నమ్మకం. కొన్ని పల్లెటూళ్లలో వీరన్నట్లు ఉంటారు. కాని వీరు వ్రాసిన ఈ శీర్షిక విద్యార్థులకు, పెద్దలకు, అందరికి ఉపయోగపడును. ముఖ్యంగా చిన్న పిల్లలకు, అనాగరికులకు ఉపయోగపడును. ఈ శీర్షిక నాకు చాలా సంతోషమును కలిగించినది.

చిట్లూరి జగదాంబ (జలూరుపహాడ్)

ఆంధ్ర సచిత్ర వారపత్రికలోని సుశీలగారు వ్రాసిన పరిశుభ్రత అను వ్యాసము చదివాను. కాని, వారు అందులో వ్రాసిన నియమాలు, స్త్రీలు వాలంటీర్సులుగా ఉండుట, చెత్తను ప్రోగుచేసి అంతటిని వీధులలోని చెత్త డబ్బాలలో వెయ్యవచ్చును అన్నారు కాని ఇవి గ్రామములలోని వారికి చేయుటకు వీలు ఉండదు. ఎందుచేతనంటే చెత్త డబ్బాలు మున్నగునవి గ్రామములలో ఉండవు. అందుచేత వీరు వ్రాసిన వ్యాసము గ్రామములలోని వారికి సమంజసముగా ఉండదని నా అభిప్రాయము.

వరలక్ష్మి (గుండుగొలను)

ఈమధ్య వనితావాణిలో ప్రచురిత మవుతున్న వ్యాసాలలో పురుషులను దుయ్యబట్టటమే పనిగా పెట్టుకున్నారు. అట్లు కాక పోయిన రెండు సంచికలలో ప్రచురితమయిన 'పరిశుభ్రత' వ్యాసము ఒక ముత్యము లాంటిది. కనుక దయవుంచి సోదరీమణులు ఇటువంటి వ్యాసములు వ్రాయమని నా మనవి. కుమారి కృష్ణవేణి (హైద్రాబాద్)

* * *

'పరిశుభ్రత' వ్యాసం, ఈమధ్య ప్రచురితమయిన అనేక వ్యాసాలకంటే చాలా బాగుంది.

డి. లలిత (భువనేశ్వర్) ★




తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!

మృదువైన చర్మానికి

ఆమృతాంజన్ వారి కొత్త బాధా నివారిణి


అనోలియం

ఎంత మంచిదంటే అది చిన్నపిల్లవానికికూడ వాడతగినది. అయినా దానికి మంచి తైలమునకుండు శక్తి యున్నది.



వెంటనే పనిచేయు అనోలియం హాయిని కలిగించు ఒక క్రొత్త ఉపశమనకారి. పిల్లల చర్మమునకు మంట కల్గించదు. అయినప్పటికి దానియందలి శక్తివంతమైన వస్తువులు జలుబు దగ్గులనుండి అతి త్వరగా ఉపశమనము కల్గించగలవి. రాత్రులందే పిల్లలు జలుబు, దగ్గులవల్ల ఎక్కువగా బాధపడతారు. అనోలియంలోని సుఖమునిచ్చు ఓషధులను రొమ్ముపై బాగా మర్దనచేయండి. అవి నెత్తురు నోకేచోట చేరనీయక సక్రమంగా ప్రవహించుటకు తోడ్పడుతవి. మీ పిల్లవాడు హాయిగా నిద్రించి ప్రొద్దున్నే చలాకీగా ఆరోగ్యంగా మేల్కొంటాడు.

అనోలియం మీకు కూడా తగినది



ఎప్పుడైనా మీకు తలనొప్పిగా వుంటే మరేం లేదు కొంచెం అనోలియం తీసుకొని మీ కణతలకు రాయండి. అది ఎంత వుత్తేజం కల్గిస్తుందో మీకే తెలుస్తుంది. అనోలియం వాడినవుడు జిడ్డుగా కన్పించదు.



అమృతాంజన్ లిమిటెడ్

14/15, లజ్ చర్చి రోడ్డు, మద్రాసు-4

బొంబాయి-1, కలకత్తా-1, న్యూఢిల్లీ-1

JWT-AM/AN/1721a

వనితాలోకం

బంధువులూ - ఇబ్బందులూ

జి. సత్యన్ జయ

సాధారణంగా బంధువులు అందరికీ ఉంటారు. బంధువుల్లో ఆప్తులను, ప్రముఖులను ఎక్కువగా ఆదరిస్తూ ఉంటాము. రాకపోకలనుబట్టి బంధుత్వము అభివృద్ధిచెందుతూ, క్షీణిస్తూ ఉంటుంది. బంధువుల ఆగమనమువల్ల ఆనందం కల్గుతుంది. కాని కొన్నికొన్ని సమయాల్లో ఇబ్బందులు కూడా వస్తూవుంటవి. అలాంటి ఇబ్బందులనుగూర్చి నా అనుభవాలను వ్రాస్తాను.

నాకు గత సంవత్సరంలో పెండ్లిఅయింది. మావారు రెవిన్యూ డిపార్టుమెంటులో ఉద్యోగి. గతమాసంలో తాలూకాకేంద్రంనుండి జిల్లా కేంద్రానికి బదిలీ అయింది. తరువాత అచ్చట ఒక ఇల్లు అద్దెకుతీసికొని—నన్ను తీసుకురమ్మన్నట్లు మా నాన్నగారికి ఉత్తరం వ్రాశారు.

అల్లుళ్లవాక్కు దేవవాక్కుఅయిన ఈ రోజుల్లో— తన మాట పాటించనిచో ఎచ్చట తన అల్లుడుగారు అలుకపడిపోతారోనని, ఒకక్షణంలో నన్ను ప్రయాణానికి సిద్ధం చేశారు నాన్నగారు. ఆ రోజు సాయంత్రానికి మావారి ఊరు చేరాము.

క్రొత్తకాపురం! ఊరూ క్రొత్తే! ప్రక్కవాటా వారు అసలేతెలియదు. ఆరోజుకుమాత్రమే ఉంటానన్నారు నాన్నగారు. ఆడబిడ్డలసొమ్ము తింటే అపవాదుల పాలౌతామని ఉదయాన్నే ప్రయాణమై వెళ్లారు.

నాలుగైదురోజులు హాయిగా గడచిపోయినవి. క్రొత్తకాపురంలోని రోజులగురించి, వివాహమైన ప్రతివారికీ తెలిసేఉంటుంది.

ఒకరోజు మా శ్రీవారు, తనకూడా ఎవరోఒక అపరిచితవ్యక్తిని తీసుకువచ్చారు. ఏవేవో విషయాలు మాట్లాడాక—మావారు లోపలికి వచ్చి, క్రొత్తగా వచ్చినాయన మనకు దగ్గరి బంధువని, అన్నివిధాలా అతిథి సత్కారాలు చేయవలెనని చెప్పివెళ్లారు. ఆయనను అన్నివిధాలా ఆదరించినచో! ఫలానా వారిభార్య చాలాఉత్తమురాలు అనుపేరు నాకువస్తుందనే ఆశతో—ఆ అతిథికి ఏలోటు రాకుండా చూచి పంపించాము.

రెండురోజులయాక—తిరిగి ఎవరో ఇద్దరు—అపరిచితవ్యక్తులే వచ్చారు! వీరుకూడా కావలసిన వాళ్లలోని వారేనట; ఏదో ఆఫీసుపనిఉండి వచ్చారట; రెండురోజులుండి ఆఫీసుపని పూర్తికాగానే పోగలమని అన్నారట.

మరోరెండురోజుల్లో మరో కొత్తవారు వచ్చారు. అలా! ఓ మూడువారాల్లో లెక్కకు మించినట్లుగా వచ్చారంటే నమ్మండి.

ఒకనాడు మావారితో "ఏమండీ! తమరి బంధువుల బృందం చాలా ఉన్నట్లుందే?" అని అడిగాను. దీనికి వారు—"మహాభారతంలో శ్రీకృష్ణునికి ఎందరు బంధువులున్నారో! అట్లే నాకుకూడా" అని హాస్యంగా జవాబిచ్చారు.

ఆరోజు ఆదివారం. ఉదయాన్నే మావారు కాఫీ త్రాగాక, "జయా! ఈరోజు మ్యాట్నీకి వెడదాం. తొందరగా పనులన్నీ పూర్తిచేసుకో" అన్నారు అప్పుడే వచ్చిన పత్రిక చూస్తూ. సరేనని తొందరగా వారి స్నానం పూర్తికాగానే — నేను స్నానంచేసి, వంటలన్నీ తయారయాక— ఇద్దరం కలసి, ఏవేవో కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు ముగించాము. మధ్యాహ్నం రెండుగంటలకల్లా సినిమాకు బయలుదేరాము.

రిక్షామాట్లాడుటకై బయటికి వెళ్లారువారు. అంతలో బయట "నమస్కారం మామయ్యా." అంటూ మావారికంఠం వినబడింది.

"ఏరా! అంతా! కులాసా!" ఏదో అపరిచిత కంఠం ధ్వనించింది. బహుశః మావారి మేనమామగారు కాబోలు.

"ఆ! అంతా కులాసే!"అంటూ ఇద్దరూ లోనికొచ్చారు.

దానితో నా గుండె గుభేలుమంది. ఇంకేం! ఈరోజు ప్రోగ్రాం నాస్తి. ప్రొద్దుననుండి వడ్డ పాట్లుఅన్నీ బూడిదలోని పన్నీరైపోయింది. అలాంటి సమయాల్లో ఎవరైనా వస్తే మన మనస్సు కెలా ఉంటుందో మీరే ఆలోచించండి.

ఆ! వచ్చిన అతిథి అలాఉండగా! మరునాడు మావారి కొక ఉత్తరంవచ్చింది—ఎవరో మాకు కావలసిన ఆవిడట. తన కుమారునికి ఏదో జబ్బుచేసినందున—చికిత్సకై వస్తుందట. వారికి తగిన సదుపాయాలు చేయవలెననీ! ఆమెకు తన భర్తలేనందున మనము ఈమాత్రం సహాయపడనిచో ఆమె చాలా విచారిస్తుందని మా మామగారు వ్రాశారు.

ఆయన వ్రాసినప్రకారము, మరునాడు, ఒక నడివయస్కురాలు తన పదేళ్లబ్బాయితో వచ్చి చేరింది. ఆమె వచ్చీరావటంతో "ఏమే అమ్మాయి! నన్ను గుర్తించలా? నీ పెండ్లిలో చూడలా? ఆ! ఏమిజ్ఞాపకం ఉంటాంలే! వారు పోయిననుండి మమ్ముల నెవరూ అడిగిన పాపాన పోలేదు." అంటూ "సాధింపు" మొదలెట్టింది! ఆమె మాటలకు నాకు నిజంగా సినిమాల్లోని గయ్యాళి జ్ఞాపకానికివచ్చింది. దీనినిబట్టి ఆమెవెళ్లిపోయే అంతలో ఎన్ని పాట్లుపడ్డానో ఆలోచించండి.

ఇదిగాక మేము ఉండేది ఒక అద్దెఇల్లు! రెండు గదులు, ఒక వంటశాలకు ఇచ్చే బాడుగ ఇరువైయిదు రూపాయలు. ప్రక్క వాటాలలోని రెండు కుటుంబాలకీ, మాకు కలసి ఒకే నీటిపంపు! ఒకే మరుగుదొడ్డి! ఒకే స్నానాలగది! దీనిపై ఇలా ఎప్పుడూ ఎవరో వస్తూంటారని ప్రక్కవారి సాధింపు.

క్రొత్తకాపురాన్ని గురించి నేనుకన్న కలలన్నీ—కలలుగానే ఉండిపోయినవి. పిల్లలులేని నేనే ఈ బంధువులతో ఇన్ని ఇబ్బందులు పడుతూఉంటే! పిల్లలు గల తల్లుల విషయం వేరుగా చెప్పనవసరం లేదనుకొంటా.

ఆరోజు రాత్రి తొమ్మిదిగంటలయింది. భోజనాలయాక— వంటగదిలోని వస్తువులన్నీ సరిదిద్ది పెట్టాను. ఆ గదితలుపులను ఓరగావేసి — పడుకోటానికి వెళ్లాను. అంతలో ఒక మహానుభావుడు ఉదయించాడు. ఇక చూచుకోండి నా బాధ! ఆ రాత్రి ఆయన కొరకు పాకం ప్రారంభించాలి. ఆ వచ్చేఆయన ఒకగంట ముందుగానైనా వచ్చివుంటే—నేను వస్తుగా ఉండైనా ఆయనకు భోజనం పెట్టిఉందును. ఇక ఆసమయంలో నా కోపానికి గురియై పాపం! వంటగదిలోని పాత్రలన్నీ భరతనాట్యం చేశాయి.

బంధువులు మా నాన్నగారికి కూడా ఉన్నారు. కాని వారు శుభకార్యములందు— ఆహ్వానాలపైన మాత్రమే వస్తూఉంటారు. పల్లెటూళ్ళలో ఉన్న వారికి బంధువుల రాకవల్ల అంతగా ఇబ్బందులుండవు.

చివరికి నాకు తెలియవచ్చిన విషయ మిది. మేము ఉంటున్నది ఒక జిల్లాకేంద్రం. మా దగ్గరికి వచ్చేవారందరూ ఆఫీసుల్లో పనులుండిమాత్రమే వస్తూఉంటారని.

ఒకరోజున నేను మావారితో "ఏమండీ! మన కీ బంధువుల— ఇబ్బందులనుండి విముక్తి లేదా?" అని అడిగాను.

"ఈ బస్తీనుండి ఏదైనా తాలూకా కేంద్రానికి బదిలీ చేయించుకొన్ననాడే ఈ బంధువిముక్తి" అన్నారు నవ్వుతూ.

వారి మాటలకు, "ఇంట్లో ఎలుకల బాధ పడలేకుండా ఉన్నానయ్యా." అంటే— "ఇల్లు కాలబెట్టమన్నారట" ఎవరో! అన్న ఆ సూక్తి జ్ఞాపకానికివచ్చి, నవ్వుతూ వంటశాలలోనికి దూరాను. అంతలో తిరిగి బయట తలుపు ఎవరో టక్...టక్ .." మని కొడుతున్నారు. ★

నా జీవితం అనుభవం

మారిలిన్ మన్రో—2

నా మొదటిభర్త ఎవరు ? అతనికి ఇరవై ఒకటి, ఇరవై రెండేళ్లు ఉంటాయేమో! కనీసం, స్కూలు చదువు పూర్తి చేశాడు, 21 సం. దాటాయి. అతనంటే నాకు మోజు ఉండేది కాదు.

కాని ఒక వ్యాసంలో అలారాశాడు. జరిగిం దేమిటంటే, నేను ఒక కుటుంబంలో ఉంటున్నాను. వాళ్లు ఆ వూరు వదిలి వెళ్లిపోతున్నారు. నన్ను వెంట తీసుకెళ్లే పరిస్థితిలో లేరు. (ప్రభుత్వమువారు అనాధలకు ఇచ్చే ఎలవెన్సు రాష్ట్రం వదలి పోతే ఆపేస్తారు.) అందుకని పెళ్లి చేసుకున్నాను.

పెళ్లి విడాకులుతో అంతమయింది. (జిమ్ ఇప్పుడు పోలీసు ఉద్యోగి. రెసెడా (అనే చోట)లో హాయిగా, పెళ్లి చేసుకుని, బతుకుతున్నాడు. ముగ్గురు కూతుళ్లున్నారు.) అప్పటికి నేను ఒక విమానం ఫాక్టరీలో పనిచేస్తున్నాను. ఫాక్టరీలో విమానాలే కాక పారచ్యూట్‌లు కూడా చేసేవారు. నాపని విమానాల రెక్కలమీద ఒక 'ద్రావకం' చల్లడం. ఒకరోజు ఈపని చేస్తూ ఉండగా కొందరు మిలిటరీ ఫోటోగ్రాఫర్‌లు ఫాక్టరీలో ఫోటోలు తియ్యటానికి వచ్చారు. నన్ను చూసి, "బయటకురా, నీ బొమ్మలు కావాలి" అన్నారు.

"వీల్లేదు, మధ్యలో పని మానేసి బయటికొస్తే తక్కినవాళ్లు వూరుకోరు" అన్నాను. వారు అంతటితో ఆగక నేను పని వదిలి వచ్చేందుకు ప్రత్యేకంగా అనుమతి తీసుకొని చాలా బొమ్మలు తీశారు.

కొంతసేపు తర్వాత, "నీకు స్వెట్టర్ ఉందా?" అని అడిగారు.

"ఉంది. ఫాక్టరీలోనే ఉంది" అని తొడుక్కుని వచ్చాను. ఆ ఫోటోగ్రాఫర్‌లలో ఒకతని పేరు, డేవిడ్ కొనోవర్. కెనెడా సరిహద్దు దగ్గిరగా ఉండేవాడు.

నన్ను 'మోడల్' గా పనిచెయ్యమని చెప్తూ ఉండేవాడు. సరసాలు ఆడుతున్నాడేమోనని పట్టించుకోలేదు. కాని, కొన్ని వారాల తర్వాత, కొడక్ కంపెనీవారు అతను తీసిన నా బొమ్మలు చూసి, "ఎవరబ్బా, నీ మోడల్!" అన్నారుట! ఈ సంగతి నాతో చెప్పాడు.

ఆలోచించి చూశాను. మోడల్ పని బాగానే ఉంటుందనుకున్నాను.

ఫాక్టరీలో రోజుకి పది గంటలు పనిచెయ్యటం కన్నా మోడల్‌గా గంటకి అయిదు డాలర్లు సంపాదించటం బావుం దనుకున్నాను. అనాధ శరణాలయంలో నాకు వారానికి అయిదు సెంట్లు (నూరు సెంట్లు ఒక డాలర్) ఇచ్చేవారు. ఇందులో ఒకసెంటు వారాని కొకసారి చర్చి నిధికి ఇచ్చేదాన్ని. అనాధలవద్ద ఈ మొత్తాలు చర్చి కెంత అవసరమో నా కర్థం అయ్యేది కాదు.

అయిదు 'మాగజిన్' (పత్రిక)ల అట్టలమీద నా బొమ్మలు వచ్చాయి. 'సీ' (See) అనే ఒక పత్రిక మీదనే వరసగా అయిదు నెలలు నా బొమ్మలు వచ్చాయి. ఒక్కొక్కసారి నాపేరు మార్చివేసేవారు. ఒకనెల—నార్మాజీన్ డొహెర్టీ (నా మొదటి భర్త పేరు)ఇంకోసారి, జీన్ నార్మన్. ఏమేమి



కీ॥ శే॥ మారిలిన్‌మన్రో

పేర్లు వాడారో కాని ఒక్కోమాటూ ఒక్కో విధంగా కనిపించేదానిని.

ఒక పత్రిక పేరు 'ఫామిలీ సర్కిల్.' ఇది పెద్ద అంగళ్లలో అమ్ముతారు. ఒక చిన్న గొర్రెపిల్లను పట్టుకుని నుంచున్నాను.

ఇంతలో విడాకులు వచ్చింది. నాకేం చెయ్యాలో తెలిలేదు. నాకేపనీ రాదు. హోవార్డ్ హ్యూగ్స్‌కి ప్రమాదం ఒకటి కలిగింది.

ఆస్పత్రిలో ఉన్నాడు. అప్పుడు, హెడ్డాహోసర్ (ఒక సినిమా వార్తల విలేఖరి) రాసింది. "హోవార్డ్ హ్యూగ్స్ కోలుకుంటూ ఉండిఉండాలి. ఒక కొత్త మోడల్ బొమ్మ పత్రికల అట్టలమీద చూసి ఫోటోలకోసం పంపాడుట" అని.

హ్యూగ్స్ డైరెక్టర్ ఎలాగో నా టెలిఫోన్ నంబరు సంపాదించి నాకు టెలిఫోన్ చేశాడు. హ్యూగ్స్ నన్ను కలుసుకుందా మనుకుంటున్నాడని చెప్పాడు.

కాని, మర్చిపోయినట్లున్నాడు. హ్యూగ్స్ బదులు ఫాక్స్ స్టూడియోకి హారీలిప్టన్ అనే అతనితో వెళ్లవలసి వచ్చింది. స్టూడియోలో ఎవరెవరో కార్లలో నా పక్కనే వచ్చి ఆగి—రోడ్డు మీదనే—"సినిమాల్లో చేర్పించనా ?" అని అడిగేవారు. వీరిని తప్పించుకోవటానికని, నా ఏజెంటును చూడమని, అతని పేరు చెప్పేదాన్ని. హారీలిప్టన్ ఈవిధంగా తటస్థపడ్డాడు.

బెన్‌లయన్ అనే అతను నా పేరు మార్చేశాడు. మా అమ్మ పుట్టింటి పేరు మన్రో. అందుకని మారిలిన్‌మన్రో అని 'నామకరణం' చేశాడు.

అందరూ అడుగుతారు నన్ను. "నీ నైట్ డ్రెస్ ఏమిటి మారిలిన్ ?" అని. 'ఛానెల్ నంబర్ ఫైవ్‌లో'' అని జవాబిచ్చేదాన్ని.

ఎర్ల్ విల్సన్ అనే విలేఖరి నన్నొకసారి అడిగాడు, "నీకు బెడ్‌రూమ్ గొంతుక ఉందంటావా ?" అని.

"బెడ్‌రూమ్‌లో మాట్లాడను ఎర్ల్" అని చెప్పాను. ఎందుకైనా మంచిదని, "నేను ఒంటరిదాన్ని" అనేదాన్ని కూడా.

నా వ్యక్తిత్వం మిశ్రమ మయినది. ఇప్పుడిప్పుడే నన్ను నేను అర్థం చేసుకో గలుగుతున్నాను. ఎప్పుడూ నన్ను నేనే తప్పించుకొని పరుగెత్తుతూ వచ్చాను.

మునుపటంత నిరాశ నాలో లేదు. ఎందుకో చెప్పలేను. ఫ్రాయిడ్ పుస్తకాలు కొంత చదివాను. అతను చెప్పిందాంట్లో చాలా నిజం ఉంది.

నా రెండవ భర్త సంగతి ? భార్యాభర్తలు అతి సన్నిహితంగా బ్రతకటం చాలా కష్టం. ఏమాత్రం పొత్తు కుదరకపోయినా సంసార జీవితం సాగదు. కాని నేను, ఇంకా పూర్తిగా ఆశ వదులుకోలేదు.

జో (రెండవ భర్త) వద్ద విడాకులు పుచ్చుకొనటానికి కోర్టుకి వచ్చినప్పుడు నన్నెన్నెన్నో ప్రశ్నలు వేసేవారు, ప్రేక్షకులు. "జో, నువ్వూ, ఇంకా స్నేహంగానే ఉంటున్నారా ?" అని అడిగితే, "ఉంటున్నాము కాని నాకు బేస్‌బాల్ గురించి ఎక్కువ తెలీదు." అనేదాన్ని. అందరూ నవ్వేవారు. ఎందుకో అర్థమయ్యేది కాదు. జో పెద్ద ఆటగాడని విన్నాను కాని ఎప్పుడూ ఆడగా చూడలేదు.

నా నడక వింతగా ఉంటుందని కొందరి అభిప్రాయం. వారి అభిప్రాయం నాకు అర్థంకాదు. నేను మామూలుగానే నడుస్తాను. కులకటం నా కలవాటు లేదు. స్కూల్లో కూడా పిల్లలు అడిగేవాళ్లు, "ఎందు కలా నడుస్తా" వని. మగపిల్లలు నన్ను చూస్తూఉంటే అసూయపడి అడిగి ఉంటారు. "నాకు పది నెలలు నిండినప్పటినుంచీ ఇలాగే నడుస్తున్నాను" అని సమాధాన మిచ్చేదాన్ని.

ఇక నా భవిష్యత్తు ఏమిటి ? న్యూయార్కు

—43 వ పేజీ చూడండి

బంగారు పంజరం

జరిగిన కథ

అజంతా విహారాలు చూచేందుకు సహాధ్యాయినులతో బయల్దేరిన నిర్మల, విమల అనే అమ్మాయిలకు, త్రోవలో కారు చెడిపోయి ప్రయాణం సాగక బాధపడ్తున్న ఓ లెక్చరర్ దంపతులతో పరిచయం ఏర్పడుతుంది. లెక్చరర్ దంపతుల మనస్సులో నిర్మల స్థానమేర్పరచుకుంటుంది.


2

బి. ఏ. పరీక్షా ఫలితాలు ప్రచురితమైనై. నిర్మల బాగా పాసయింది. ఇంటిల్లిపాది అమితానందం పొందారు.

నిర్మలకి పెద్ద—గడ్డుసమస్య వచ్చింది. ఇంకా పైకి చదవటమా? బి. ఇ. డి చదవటమా లేక వైవాహిక జీవితాన్ని అందిపుచ్చుకోవటమా? ఆ క్షణంలో ఇవ్వేవిగూడ ఆమెకందుబాటులో లేనట్లే ఉన్నాయి.

ప్రసాదరావుగారు రామచంద్రపురం వాస్తవ్యులు. మధ్యతరగతికి చెందినవారు. పెద్ద ఆస్తిపాస్తులేవీ లేకపోయినా తిండి, బట్టకు కరువులేదు. కమలమ్మ అతని భార్య— ఇరువురూ కాడిని అతి నేర్పుగా ఒడుదుడుకులు లేకుండా మోస్తున్నారు కాబట్టే ఏ అప్పూసప్పూ లేకుండా సంసారసాగరాన్ని ఈదగుల్గుతున్నారు. పిల్లలు చిన్నవాళ్ళుగా ఉన్నప్పుడు వారికంత కష్టం కల్గలేదు గానీ వాళ్ళు పెద్దవాళ్ళు


—39 వ పేజీ చూడండి



శ్రీమతి
మాలాదేవి

చదువుల్రావు


మన కాలేజీ యూనియన్
ప్రెసిడెంటు ఎలక్షన్లకు ఇచ్చే
ఉత్తరాల మీద ఎడ్రస్సులు రావు
గారి చేత వ్రాయిస్తే సగం పని
తగ్గుతుంది
రావుగారు తొందరగా
వ్రాసి ఇస్తారు కదూ?
ష్యూర్ తప్పకుండా
రావుగారూ ఆ అమ్మాయికి ఇచ్చిన ఉత్తరాల మీద తొందరగా ఎడ్రస్సులు వ్రాసి ఇస్తానని చెప్పి నాలుగు వారాలైపోయాయి. మీరు ఏ పని తొందరగా చేయలేరేమిటండీ?
చేయగలనండి. నేను తొందరగా అలిసిపోగలను
సత్యమూర్తి



దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

21-9-1962 శుక్రవారము మొదలు

27-9-1962 గురువారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈవారం గ్రహస్థితి మీకు అన్నివిధాలా అనుకూలతను సూచిస్తున్నది. ఆరంభంలో చిన్న చిన్న తగాదాలు వచ్చి క్రమంగా సమసిపోతవి. అధికారులు సమయంలో మంచి సలహా చెప్పి సహాయం చేస్తారు. ఇంతకుముందుకన్నా మీ ఆరోగ్యం బాగుంటుంది. ముందు ముందు లాభించ గల వార్తలు, విశేషాలు ఈ సమయంలో తెలుస్తవి. మీ హోదా క్రమంగా పెరుగుతుంది. నౌకరులు మొదలయిన వారివల్ల మోసం జరుగుతున్నట్లు తెలుస్తుంది. వ్యాపారం వంటి వృత్తులలో శ్రమపడి ఫలితం పొందగలుగుతారు. బంధువర్గంలో మీ మాటకు విలువ లభిస్తుంది. ఆదాయం మాత్రం మీరు అనుకున్నంత పెరగక పోవచ్చు. 23, 24 లలో శ్రమ కార్యభంగ సూచనలు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

మీ ఆలోచనలకు పరిస్థితులు అనుకూలించి చురుకుగా ఒక రూపం ఏర్పడుతవి. ధారాళంగా ఖర్చు చేయవలసిన సమయం. మంచి మాటలతో మీ పనులకు ఆటంకాలు కలిగించేవారు ఉంటారు.

గ్రహస్థితి

మిధునంతో అంగారకుడు, కర్కాటకంలో రాహువు, కన్యలో సూర్య బుధులు, తులలో శుక్రుడు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, మిధున, కర్కాటక, సింహాలలో చంద్రుడు.

జాగ్రత్తగా ఉండండి. ధన సంబంధమైన ఇబ్బందులు తొలగిపోయి మనశ్శాంతి లభిస్తుంది. ఇతరులతో కలిసి చేయు పనులలో శ్రమ అధికంగా ఉంటుంది. కాని, మాట చలామణి అవుతుంది. గౌరవం పెరుగుతుంది. సాహసంతో కార్యభారం పైన వేసుకొని చక్కగా నిర్వహించ గలుగుతారు. వృత్తిలో కొత్తవారితో సంబంధం ఏర్పడుతుంది. వారం రెండవ భాగంలో మీ పనులలో పొరపాట్లు జరుగుతవి.

* * *

మిధునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

మాటలలో బయట పడకుండా గౌరవం కాపాడుకొన గలుగుతారు. బుద్ధి బలంతో లభించిన అవకాశాన్ని చక్కగా ఉపయోగించు కొంటారు. అయితే ఎప్పటికప్పుడు ప్రతిబంధక సూచనలు కనిపిస్తూ ఉంటవి. ఇతరులకు ధన రూపంలో సహాయం చేయవలసిన అవసరం వస్తుంది. వృత్తిలో కొత్త పద్ధతులను అనుసరించవలసి వస్తుంది. ప్రయాణాలు మీరు అనుకున్నంత సుఖంగా జరుగవు. కోర్టు కచేరీలలోని వ్యవహారాలు శ్రమకరంగా తోస్తవి. స్వంత మనుష్యులు కూడా ఒకటి రెండు సందర్భాలలో భేదాభిప్రాయాన్ని సూచిస్తారు. ఋణభారం పెరగకుండా మీ కార్యక్రమాలను సాగించటానికి ప్రయత్నించండి. వారాంతంలో శుభ వార్తలు తెలుస్తవి. 21, 22 లలో ధన వ్యయము కుటుంబంలో అనారోగ్యాలు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష.)

వృత్తి, ఉద్యోగాలలో మీ ధర్మాన్ని చక్కగా నిర్వహించుకొంటారు. ఎదటి వ్యక్తుల మనో భావాన్ని తెలుసుకొని ముందుగా జాగ్రత్తపడ గలుగుతారు. ధనాదాయం మామూలుగా ఉంటుంది. క్రొత్త పనుల వలన ఖర్చులు పెరిగే అవకాశా లున్నవి. ఈ సమయంలో సాధారణంగా ఇతరులమాటలను లెక్క పెట్టుకొనటంవల్ల వృధాగా శ్రమపడవలసి వస్తుంది. విలువగల వస్తువులు కొంటారు. లాభవార్తలు వింటారు. మీ మాటల తొందరవల్ల పనులలో ఆలస్యము, ఆటంకాలు కలుగకుండా చూచుకొనటం అవసరం. చట్టా వ్యాపారం వంటి పనులలో అనుకూలించే సమయం కాదు. 22, 23 లలో అపవాదులు, తలవని తలంపుగా దేహ బాధలు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

కుటుంబంలో ప్రోత్సాహము, సుఖము లభిస్తవి. సంఘంలో రకరకాల వ్యక్తులతోను పరిచయం లభిస్తుంది. ఈ సమయంలో మీరు చేసే ప్రతి పని కూడా పది మందికి సంతృప్తిని ఇస్తుంది. మొదట సహాయం చేస్తామన్నవారు చల్లగా జారుకుంటారు. కాని, కార్యభంగం మాత్రం ఉండదు. వృత్తి వ్యాపారాలలో గౌరవము, ఫలితము కూడా బాగానే ఉంటవి. కాని సౌమ్యంగా జరుపుకొనగల

అవకాశాలు తక్కువ. మీకు వచ్చే ఉత్తరాలలో నిష్ఠుర వార్తలు రాగల సమయం. పిల్లలవలన ఆనందం లభిస్తుంది. వారం రెండవ భాగంలో ముందు ముందు మీకు సహాయం చేస్తామని చెబుతూ ముందుగా ప్రతిఫలం కోరేవారు తటస్థపడతారు. జాగ్రత్తగా ఉండండి. మాటలు పెరగకుండా బయట పడటం మంచిది. 23, 24 తేదులలో ప్రతిబంధకాలు, శ్రమ.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఎక్కడి మాట అక్కడ మాట్లాడి మీ గౌరవం నిలుపుకోనవలసిన సమయం. సమయంలో బంధుమిత్రులు అక్కరకు వస్తారు. కార్యం కలిసి వస్తున్న సందర్భంలో మీ శక్తికి మించిన ధన వ్యయం చేయవలసి వస్తుంది. ఈశ్వరాను గ్రహం వల్ల ఏ వ్యవహారంలోనూ పోటీలేకుండా ముందుకు పోగలుగుతారు. పదిమందిలో గౌరవస్థానం పొంద తగిన అవకాశా లున్నవి. ఇతరులవద్ద నుంచి రావలసిన ధనం వస్తుంది. పుస్తకాలు చదవటం, క్రొత్త క్రొత్త విషయాలు తెలుసుకోవటం, విమర్శన మొదలైనవాటియందు ఆసక్తి కలుగుతుంది. వినోద కార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వృద్ధి ప్రయత్నాలు ఆలస్యం కాగల సమయం.

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ, 1, 2, 3 పాదాలు)

ఏ విషయంలోను పట్టుపట్ట తగిన సమయం కాదు. ఓర్పు వహించి మంచిమాటలతో కార్యం సాధించుకోనటం అవసరం. విలువగల వస్తువులను కొనటం, బంధుమిత్రులకు సహాయం చేయవలసి రావటం వీటివల్ల ఎంత ఆదాయం వచ్చినా మనస్సులో కొరత తప్పదు. మీ సలహా పదిమందికి లాభిస్తుంది. మీ క్షేమం విచారిస్తున్నట్లు మాట్లాడుతు మీ రహస్యాలను సేకరించేవా రుంటారు. ముందు జాగ్రత్త అవసరం. ఇండ్లు, భూములు కొనే ఆలోచనలను ప్రస్తుతానికి వాయిదా వేయటం వల్ల సుఖము శాంతి లభిస్తవి. విద్యార్థులకు ఉత్సాహము, గ్రహణశక్తి బాగుంటవి. చట్టా వ్యాపారం మొదలయిన వాటిలో కొద్ది ఫలితం మాత్రం లభిస్తుంది. మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. దైవ కార్యాలలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. 23, 24 లలో అపవాదులు, ఖర్చులు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4-వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

వ్యవహార రంగంలో చాలావరకు చిక్కులుతొలగి ఉత్సాహం లభిస్తుంది. వృత్తి వ్యాపారాది బాహ్య విషయాలలో పేరు ప్రతిష్ఠలు పెరుగుతవి. ఆదాయం కూడా బాగుంటుంది. విద్యారంగంలో ఆసక్తి బాగా పెరుగుతుంది. కుటుంబంలో తల పెట్టిన పనులు క్రమంగా జరిగిపోతవి. అయితే అందరు ఒకే అభిప్రాయంమీద ఉండకపోవచ్చు. బంధువులవద్ద నుంచి శుభవార్తలు తెలుస్తవి. మీ క్రింద పనిచేసేవారిని జాగ్రత్తగా కనిపెట్టి ఉండటం అవసరం. కొత్త వ్యాపారముల వంటి పనులలో డబ్బును వినియోగించవలసి వస్తుంది. ముందుగా వాగ్దానాలు చేయతగిన సమయం కాదు. 26, 27 తేదులలో కార్యసిద్ధి, అధికారుల వల్ల అనుకూలత.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

మీరు గుట్టుగా ఉందామనుకున్నా కొన్ని సమయాలలో సాధ్యంకాదు. దైవానుగ్రహంవల్ల దూరదృష్టితో మసులుకో గలుగుతారు కనుక చిక్కులు లేకుండా జరిగిపోతుంది. వృత్తి ఉద్యోగాలలో మిమ్మలను గురించి ఎదటివారికి అసంతృప్తి, అనుమానాలు కలుగవచ్చు. అందువల్ల ఏవిధమైన ఇబ్బంది కలుగదు. చిన్న చిన్న పేచీలు వచ్చి సర్దుబాటు అవుతవి. చేతిలోని డబ్బులను యితరులకు యిచ్చి స్వవిషయంలో శ్రమపడవలసిన అవసరం రాకుండా చూచుకొనండి. శత్రుబాధ చాలావరకు తొలగిపోతుంది. పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండండి. దైవ కార్యాలలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. సంఘ కార్యాలలో ఇతరుల బలవంతం కోసం శ్రమపైన వేసుకొనవలసి వస్తుంది. కోపం తగ్గించుకొని పనులు సాగించుకొనవలసిన సమయం. 24, 25 లలో వృత్తిలో చిక్కులు, అసంతృప్తికరమైన వార్తలు.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

అంతయు మన మేలునకే అనే విషయం గుర్తుపెట్టుకొనండి. ఆరంభంలో శ్రమ కనుపించినా పర్యవసానంలో న్యాయం సాధించ గలుగుతారు. ప్రయాణాలు చేదా మనుకుంటారు కాని, ప్రస్తుతం జరుగకపోవచ్చు. వృత్తి వ్యాపారాలలో మాట సహాయము, ధన సహాయము లభిస్తవి. ఒకరిని మెప్పించటం నిమిత్తం అనవసరంగా చిక్కులను తెచ్చిపెట్టుకొనవద్దు. ఇతరుల దృష్టిలో మీ విలువ క్రమంగా పెరుగుతుంది. ఈ వారంలో స్నేహితుల సలహాలు ఎంతవరకు అనుకూలిస్తవి, అనే విషయం ముందుగా యోచించుకొని కార్యరంగంలో ప్రవేశించటం అవసరం. బంధువులవద్ద నుంచి శుభవార్తలు తెలుస్తవి. మీ సౌఖ్యాన్ని కాపాడుకొంటూ వీలునుబట్టి మిగతా పనులను సాగించటం మంచిది.

* * *

ఈ వారము ధరలు

బంగారు ధర వారం రెండవ భాగంతో పెరుగుతుంది. వెండి ధర క్రమంగా పెరుగుదల వస్తుంది. పసుపు ధర మందీ వచ్చే అవకాశా లున్నవి. నూవుల ధర గత వారం వలె ఉంటుంది. వేరుశనగపప్పు ధర వారం ఆరంభభంలో తేజీలో ఉంటుంది. నూనె ధరం వారం చివర భాగంలో కొద్దిగా పెరుగుతుంది. మిర్చి ధర క్రమక్రమంగా పెరుగుతుంది.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

తరువాత ఏమి జరుగుతుందో 'నని ఆందోళన చెందటమే గాని, ప్రత్యక్షంగా అందుకు తగిన కారణాలు ఏమీ ఉండవు: క్రొత్తవారివల్ల ధనలాభం కలుగుతుంది. మీ ద్రవ్యాన్ని మీరు అనుభవిస్తున్నా ఇతరుల ఈర్ష్యా ప్రసంగాలను సహించుకొనవలసి వస్తుంది. ప్రస్తుతం ఉపయోగంలేని వస్తువులు కొనటం జరుగుతుంది. కుటుంబంలో సుఖము సంతోషము లభిస్తవి. వృత్తి ఉద్యోగాలలో ఇంతకు ముందుకన్నా గౌరవము, సుఖము కూడా లభిస్తవి. ఈ సమయంలో ఏ క్రొత్త వ్యవహారం తల పెట్టినా ముందుకు సాగకుండా మెలిక పడుతూ ఉంటుంది. దైవ కార్యాలలో పాల్గొంటారు. 25, 26 తేదులలో సంతోష వార్తలు, అకస్మాత్తుగా వస్తు నష్టం.

* * *


మీనం:


(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

వివరాలు తెలుసుకోనకుండా ఏ పనిలోను దిగవద్దు. యుక్తితో చల్లగా మీ కార్యం సాధించుకొని బయట పడటానికి చూడండి. పిల్లల ఆరోగ్యము, సుఖము బాగుంటవి. చెప్పిన మాటను సమర్థించుకొనటానికి వీలుకాకుండా పనుల వత్తిడి ఏర్పడగల అవకాశా లున్నవి. బంధువుల రాకపోకలు అధికం అవుతవి. ఉత్తర దిక్కునుంచి శుభవార్తలు తెలుస్తవి. నౌకరుల సలహాలను అనుసరించి ధన నష్టానికి గురికావలసి వస్తుంది. వారం రెండవ భాగంలో ఆహార విహారాలలో జరిగే మార్పులవల్ల అవస్థపడటం జరుగుతుంది. కలహ ప్రసంగాలను జాగ్రత్తగా ఆరంభంలోనే త్రుంచివేయవలసిన సమయం. 23, 24 లలో ఆదుర్దా కలిగే వార్తలు. స్వల్ప ధనలాభం, వృత్తిలో అస్థైర్య సూచనలు.

★

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి





ఏవి సవాలో...అదే జవాబు?

1. రఘునాధ రెడ్డిగారు ఏ కుస్తులు ?

2. రామ రావణయుద్ధం ఎవరెవరికి జరిగింది ?

3. రాజమండ్రి పెద్ద బజారు వీధి పేరేమి ?

4. గోదావరి నదివలన ఏ పంట పండుతుంది ?

5. ధనికులు సాధారణంగా పికారుకు దేనిమీద వెళతారు?

6. బాబ్జీ ఏ సెక్షనులో చదువుతున్నాడు?

7. ఏ మంత్రంలో పాముల నరసయ్య ప్రసిద్ధి కెక్కాడు ?

8 ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఎన్నాళ్ళకొకసారి వస్తుంది ?

ఇ. యస్. యన్. మూర్తి
(తాడేపల్లిగూడెం)

* * *

ఒకావిడ హడావిడిగా తలుపు తోసుకుని లాయరుగారి గదిలో ప్రవేశించింది. "ఫలానా ఆయనున్నుంచి నాకు విడాకులిప్పించాలి." అంది.

అలాగేనండి ఆయనిచ్చే ఫీసు మూడువందల రూపాయలు ఇస్తే వెంటనే పని ప్రారంభిద్దాం అన్నాడు న్యాయవాది.

ఏడ్చినట్టుంది."అందులో సగమిస్తే అతడు నాకు విడాకులే ఇవ్వడుగా" అంటూ వెళ్ళిపోయింది.

నీరద (మద్రాసు.)

పురోగతి ?

అమెరికాలో — సంపదకు
రష్యాలో — విజ్ఞానానికి
చైనాలో — జనాభాకు
ఇండియాలో — పన్నులకు
మరి లేదు — కొరత
కోర్టుల్లో — కేసులకు
జైళ్ళల్లో — ఖైదీలకు
నోళ్ళల్లో — సిగిరెట్లకు
పేపర్లో — హత్యావార్తలకు
రైళ్ళల్లో — టిక్కెట్‌లెస్—
ప్రయాణికులకు
మరి లేదు కొరత

ఎన్నికలలో — అభ్యర్థులకు
బియ్యంలో — మట్టిబెడ్డలకు
సినిమాల్లో — దొంగటిక్కెట్‌లకు
బీచీల్లో — జంటలకు
మనసుల్లో — కోరికలకు
మరి లేదు కొరత
పెళ్ళిళ్లల్లో — కట్నాలకు
సాహిత్యంలో — అనువాదాలకు
చలనచిత్రాల్లో — డబ్బింగులకు
జీవితభీమాలో — ఏజెంట్లకు
భారతదేశంలో — నిరుద్యోగులకు
మరి లేదుకదా కొరత

ఎన్. జె. రావు (మద్రాస

* * * * * *




పనామా

సౌందర్య సాధనాలు

పనామా సౌందర్య సాధనాలు మీ అందాన్ని యినుమడింప చేస్తాయి. పనామా సౌందర్య సాధనాలు— ఫేస్ పౌడర్, టాల్కం పౌడర్, ఫ్రేగన్ టాల్కం, షెప్రాన్ స్నో, పనామా పొమేడ్—యివన్నీ మిమ్ము సౌందర్య జలధిలో జలక మాడిస్తాయి. పైగా నిగనిగలాడే కేశలావణ్యానికి పనామా "బ్రిలియంటైన్" కంటె మనోహరమైనది లేనేలేదు!

ముగ్ధ మనోహరత్వానికి



సోల్ ఏజెంట్లు:
లాలా గోపికృష్ణ గోకుల్ దాస్,
114, మింట్ వీధి, మద్రాసు-1.



వైజయంతిమాల
ఆషాడ్ కి హవా చిత్రంలో

పనామా ప్రైవేట్ లిమిటెడ్
కలకత్తా బొంబాయి ఢిల్లీ

సరాగమాల

వి ఎ కె రంగారావు

మనచిత్రాలలో అప్పుడప్పుడు సంగీత దర్శకులు, నేపథ్య గాయకులు చిన్న చిన్న వేషాలలో దర్శనమిస్తుంటారు. ఈ వేసే వేషాలు ఒకోసారి చిత్రంగా ఉంటాయి. తాము తాముగానే కొన్ని సినిమాలలో కనపడతారు. కొన్నిటిలో ఏదో నాలుగు డైలాగులతో చిన్నపాత్ర ఉంటుంది. కొన్నిటిలో ఊరికే ముఖం మాత్రం కనపడుతుంది. ఇటువంటి పాత్ర ధారణలు ఈమధ్య కాస్త తరుచుగానే ఉంటున్నవి.

"శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం"లో ఘంటసాల, వారిగానే దేవళంలో స్వామిఎదుట రీతిగౌళలో మనోజ్ఞమైనపాట, "శేష శైలవాసా శ్రీవేంకటేశా" పాడుతూ కనిపిస్తారు. ఈ పాటలోని పెండ్యాల వారి హాయి ప్రేక్షకులను ఏ సంగీత స్వర్లోకాలకో తర్లించుకొనిపోతుంది. అందువలన పాటను గమనించిన ప్రజలు గాయకుని అంతగా గమనించరు.

"శాంత"లో స్టేజిపైన "కలలోని కవితాలతా" అన్నపాటకు అధరాంగికాభినయాలను కాంతారావు, గిరిజ, మరొక నర్తకి చేస్తుండగా ప్రేక్షకులను చూపించినపుడు పి. బి. శ్రీనివాస్ కనపడతారు. ఆ పాట పాడినవారిలో వారొకరు. వారి పాటను వారే ఆనందిస్తున్నట్లు చూపటం కొంచెం వింతగా ఉంటుంది. అయినా వారు ఆనందించినది ఆ జవ్వనుల నాట్యమేనని సరిపెట్టుకుంటే పోయిందేమీ లేదు.

ఇటువంటిదే "దక్షయజ్ఞం"లో ఒక దృశ్యం. ఈ చిత్రంలో మాధవపెద్ది సత్యం ఒక మునిపాత్ర ధరించారు. వారు పాడిన ఒక పద్యం మరొకరిపై చిత్రించబడినది. ఆ చిత్రీకరణలో మాధవపెద్ది ముఖానికి ఒక "క్లోజప్" ఉంది. మాధవపెద్ది కంఠం ముక్కోటి ఆంధ్రులకు సుపరిచితముకదా! అందువలన వారి కంఠం వినిపిస్తుండడం, ఆ సీనులో వారూ ఉండడం; అంతేగాక, ఆ పద్యానికి వీరి ముఖ భంగిమలలో మార్పు చూపడం కొంచెం విచిత్రంగా ఉంటుంది. వీరు "మాయాబజారు" చిత్రంలో దారుకుని వేషంవేసి పాడిన "భళి భళి దేవా" ఎవరూ మరువలేరు.

పెండ్యాల నాగేశ్వరరావు "మొదటిరాత్రి", "కన్నతల్లి", "దీక్ష" మొదలగు ఎన్నో సినిమాలలో చిన్న చిన్న వేషాలు వేశారు. వారు వేసిన మొట్టమొదటి వేషం "ద్రోహి" లోనిది. గుర్తుందా! ఈ పాత్రే సరోజ నగ తీసుకువచ్చి సీత ఇమ్మన్నదని చెప్పి, రాముడికిచ్చేది.

"పెండ్లిపిలుపు"లో సంగీత పోటీల దృశ్యంలో సాలూరి రాజేశ్వరరావు నిర్ణేతగా దర్శనమిస్తారు. తమ అద్వితీయ శైలిలో రెండు డైలాగులు కూడ చెప్పుతారు. వీరి అగ్రజులైన సాలూరి హనుమంతరావు "దక్షయజ్ఞం" చిత్రంలో మల్లేశ్వర భాగవతారు శివకథ చెప్పుతుండగా ఆర్మణీపెట్టిదగ్గర కూచుని తెగ తల ఊపుతూ కనపడతారు. ఆ భాగవతారు కంఠమాధుర్య మహిమేమో.

"పక్కింటి అమ్మాయి"లో రాజా, రాజాగానే కనిపించి, రెండు పాటలు—ముచ్చటైన అశ్వత్థామ కృతులు పాడతారు. "మీరా', "అర్ధాంగి" చిత్రాల సంగీత దర్శకులు బి. ఎన్నార్ "మహామంత్రి తిమ్మరుసు" లో ఒక చిన్నవేషం వేశారు. "నలదమయంతి"లో ఆ చిత్రానికి సంగీత దర్శకులైన బి. గోపాలం నారదవేషధారులై కనపడినట్లు లీలగా గుర్తు. "ఇలవేలుపు" చిత్రంలో కోదండపాణి ఒక సన్యాసివేషం వేశారు. అశ్వత్థామ "దేవత" చిత్రంలో కథానాయిక తమ్ముడి వేషం, "త్యాగయ్య" చిత్రంలో ఒక శిష్యుడి వేషం వేశారు. రఘునాథ్ పాణిగ్రాహి "మది శారదాదేవి"లో ఒక చరణం పాడుతూ "జయభేరి" లో కనిపిస్తారు.

సంగీత దర్శకులనూ, నేపథ్య గాయకులనూ చేర్చిన కోవలోకే పాటల రచయితలు కూడ వస్తారేమో. అవుననుకుంటే ఆచార్య ఆత్రేయ "ఆదర్శం"లో వేషం, న్యాయపతి రాఘవరావు "మల్లీశ్వరి" (భళిరా ఎన్నడు జారె నీ భువికి), "చంద్రహారం" చిత్రాలలో వేసిన చిన్న వేషాలు కూడ జ్ఞప్తికి తెచ్చుకోవాలి.

చదువరులు గమనించారో లేదో ఈ చిన్న చిన్న వేషాలు వేసిన వారందరూ పురుషులే. స్త్రీ రచయిత(త్రు)లుగాని, సంగీత దర్శకులుగాని మనకు లేరనుకోండి. మన నేపథ్య గాయనీమణులలో చెవి కింపైన కంఠమే గాక, కంటికింపైన రూపము గలవారూ ఉన్నారు. కాని వారు ఎవ్వరూ ఇటువంటి వేషాలు వేయటానికి సాహసించినట్లు లేదు.

నేను పైన వ్రాసినవిగాక, ఇతరములు పతితలకు తెలిస్తే వ్రాయండి. ఏనాడో నటులుగా ప్రవేశించి, ఈనాడు సంగీత దర్శకులుగా, గాయకులుగా చలామణీ అవుతున్నవారి గురించి వ్రాయకూడదు. రంగంలోకి దిగడమే సంగీత దర్శక, గాయక, రచయితల శాఖల్లోనేఅయి, తరువాత చిన్న భూమికలను ధరించిన వారి సంగతే వ్రాయాలి.

*　　　*　　　*


శాంతకుమారి కంఠంతో నాకు గత ఇరవై ఏళ్ళనుంచి పరిచయం. అప్పటినుంచీ ఆ కంఠమంటే అభిమానం. మాటలు వచ్చీరాని చిన్నతనమందే, శాంతకుమారి పాడిన మూడు పాటల పల్లవులు కంఠతా వచ్చేవి. అవి "ఊదుము కృష్ణా మోహన మురళిని", "ఇదే ఆనందమూ అహాహా", "సతియే సతియా" మొదటి రెండు ఆనాటి "కృష్ణప్రేమ"లోనివి. తరువాతది "ధర్మపత్ని" లోనిది.

ఆ చిత్రాల తరువాత శాంతకుమారి చాలా తెలుగు చిత్రాలలో నటించినా, ఆ చిత్రాలలో వారు ధరించిన పాత్రలకు పాటలే లేకపోవడం జరిగింది. ఉండటానికి రెండు పాటలు "గుణసుందరి కథ"లో ఉన్నవి. కాని, అవి రెండూ హిందీవాటికి అనుకరణలే. ఆ అనుకరణమైనా శాంతకుమారి కంఠంలోని ప్రత్యేక మాధురిని పూర్తిగా ఉపయోగించుకొనే పద్ధతిలో చేయబడలేదు. ఆ పాటలు ఎవరు పాడినా అంతంతమాత్రంగానే ఉండేవి. ఈ చిత్రం తరువాత వచ్చిన చిత్రాలలో వారు సర్వసాధారణంగా తల్లి పాత్రలనుగాని, గయ్యాళి అత్త పాత్రలనుగాని వేయటం, ఆ పాత్రలకూ, పాటలకూ ఆమడ దూరం ఉండటం సంభవించింది. కాలక్రమాన వారి కంఠాన్ని ప్రేక్షకులు, ఆ ప్రేక్షకులతోబాటు సుప్రసిద్ధ దర్శకులూ, వారి భర్త అయినటువంటి పి. పుల్లయ్యగారూ మరచిపోయారు. ఈ మరచిపోవటం ఎంతదాకా వచ్చిందో తెలుసా? శాంతకుమారి ధరిస్తున్న వకుళ పాత్రకు ఒక ప్రసిద్ధ నేపథ్య గాయని ద్వారా పాడించ ప్రయత్నించినంత వరకూ. మన అదృష్టవశాత్తు ఆ గాయని పాడటానికి ఒప్పుకోలేదు. సెట్ సిద్ధమైపోయింది. ఏదో మీరే పాడి గట్టెక్కించాలంటే వ్యవధిలేక పోయినా, అప్పటికప్పుడు సిద్ధపడి శాంతకుమారి ఆ పాట పాడారు. తరువాత రెండవ పాట కూడ వీరిచేతనే పాడించారు.

"శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం" విడుదలైన తరువాత శాంతకుమారి పాడగా, "చిరు చిరు నవ్వుల", "గోపాలా నంద—గోపాలా" పాటలు విని, వాటిలో చిప్పిలుతున్న ప్రేమ, భక్తి, వాత్సల్యానురాగ భావాలను ఆస్వాదించి, పరోక్షంగా అనుభవించి సమ్మోహితులుకాని సంగీతప్రియులు లేరు. ఈ చతుర్విధ రసాలు ఒక్కసారిగా పలికేది అటు నాగయ్యగారి గాత్రంలోను, ఇటు శాంతకుమారి కంఠంలోను. మరి ఎవ్వరి, ఆ మరిఎవ్వరి కంఠమైనాసరే ఈ భావాలను వ్యక్తంచేయడంలో వీరి కంఠాలకు మైలుదూరాన ఉంటుంది.

అంత చక్కని పాటైన "చిరు చిరునవ్వుల" ఏ కారణంచేతనో రికార్డుగా విడుదల కాలేదు. "గోపాలా నంద—గోపాలా" మాత్రం పిఠాపురం పాడిన "పదవే పోదాము గౌరి" అనే జానపద ఫణితి నున్న శ్లేషైన పాటతో హెచ్. ఎం. వి. రికార్డుగా జోడింపబడింది. (సశేషం)


మూర్తి



ప్రాణ రాకడ—ప్రాణం పోకడ ఎవరికీ తెలియదంటారు పెద్దలు. ఐతే మారావుగాడి విషయంలో కోపంరాకడ, ప్రేమపోకడ ఎలా ఎప్పుడు ఎక్కడ జరుగుతుందో ఎవర్నైనా చెప్పగలరా? అని ఒక లక్ష రూపాయలు కనుక పందెంవేస్తే నేను లక్షాధికారిని కావటం నిజం.

అస లింతకూ ఏం జరిగిందంటే...... రోహిణీ కార్తె ఎండలుదంచేస్తూంటే మా రావుగాడు చల్లగాలికని రోడ్డుప్రక్క వాళ్ల చావిటి ముందున్న వేపచెట్టుక్రింద అలవాటుగా వారి తాతగారు పడుకొనే మంచంమీద కొంచెం నడుంవాల్చాడు. అప్పుడే కాస్త కునుకుపడదామా, కాస్త వేచిచూద్దామా అని ఆలోచిస్తూంటే కాళ్లపట్టాలకున్న గజ్జెలు గలగలమంటూ కరణంగారి కామాక్షి అటే వచ్చింది. వచ్చిందిపో! మనవాడి గుండెలో ఆ గుబులు పుట్టించట మెందుకో! పుట్టించిందిపో! చల్లగా రెండుమాటలు చెప్పి, ఆ గుబులుమాపి పోగూడదు! లేదుపో! ఒక్క క్రీగంటిచూపు. కాదుపో! ఒక్క చిరునవ్వునన్నా ప్రసాదించాలా; అదేమీ లేదే! పైగా ముక్కు, మూతి ముప్పైమూడు వంకరలు త్రిప్పి నీవంటే నాకేమి లెక్కన్నట్లు వెక్కిరించి నడిచిపోతుంది! ఆవిడ పోయింది పో! ఆ దెబ్బకు మనవాడికి పుట్టిన స్వేదబిందువులు ఆ మలయానిలుడైనా కాస్త చల్లార్చకూడదో! పైగా ఆ నల్ల కాకిగోల. అంతలావు చెట్టుక్రింద మనవాడు ఆక్రమించింది ఆరడుగుల పదరమైనా ఆ కాస్త స్థలమేదానికి అక్కరకురావాలా? పోసం మనవాడి తెల్లటి చొక్కామీద మచ్చ మనవాడి గుండెల్లో కామాక్షి రేపిన మంటలతో ఏర్పడిన మచ్చవలె మెరసిపోయె! ఇంతకన్నా కోపం రావటాని కేమి కావాలి? వచ్చిన కోపం వదిలించుకునేదెట్లా? ఎవరిమీద తిరగవేసేటట్లు? ఆ వచ్చిన కామాక్షి తన త్రోవను తను పోయె! ఆ గాలిదేవుడు అసలే కనపడ్డాయే. ఇక మిగిలింది కాకి. కర్మకాలి దానిమీద గురితో మావాడి చేతినుండి వదలబడ్డ గడ్డ మధ్యమార్గంలో మాటవినక ౧౮౦ డిగ్రీలకోణంలో వెనక్కుతిరిగి వచ్చి, మరలా మనవాడి నాడే కరిచింది. కాకి త్రోవన కాకి హాయిగా ఎగిరిపోయింది. మనిషిలో మడిసిలాగా రెక్కలన్నా లేవాయె. ఇక ఏంచేయాలి? ఏడు పాకటే. పోని అద్దైనా చేద్దామంటే కర్మ— అదీ ఆడవాళ్లకోసం ఆరోశతాబ్దంనుండి రిజర్వు చేయబడె!

పోనియ్ ప్రతీకారం. ఎవరిమీద? కాకిమీదా? ఐతే ఆ కాకిని గుర్తుబట్టేదెలా.? తనకు చిన్నప్పుడు 'కా' భాషఅయితే పట్టుబడిందిగాని కాకిభాష పట్టుబడలేదు. ఆ కాకి కాకపోతే ఇంకొక కాకి అనుకున్నా, తను కాకులను ఏంచేయగలడు? లోకులింతా కాకులే అన్నారు వెనుకటికి వాడెవడో.

అస లింతకీ కారణం ఆ కామాక్షి. ఎంత నిర్లక్ష్యం! ఇంతలావు మగవాడెక్కడఉంటే వెక్కిరించి పోతుంది! ఏ పాటి ధైర్యం! ఆవిడగర్వంఅణచకుండాఉంటే లాభంలేదు. ఆడపిల్ల ఐపోయింది. లేకపోతే.....

చెప్పటం మరిచాను. మావాడికి కోపంవచ్చినప్పుడు చిన్నప్పుడు డార్విన్ థియరీ చదివిన

కలికి కామాక్షి

దగ్గరినుండీ తన పూర్వుల— మన పూర్వుల గుణాలన్నీ వస్తూఉండటం అలవాటైంది. సరిగా వినపడీ వినపడని కిచకిచ ధ్వనులు, మీదపడి ఆ రక్కటం అన్నీ ఆబాపతే.

అనగనగా వెనుకటికొకరోజు ఏమైందంటే— అప్పటికింకా మేమిద్దరం కాలేజీలో చదువుతున్నాము. ఒకేఊరువాళ్లం. పైగా మిత్రులమేమో, ఒక మంచంమీద పడుకోకపోయినా, ఒకే కంచంలో తినకపోయినా ఒకే రూములో, కాలేజీలో ఒకే బెంచీమీద కూర్చుంటూఉండేవాళ్లం. ఉన్నట్లుండి ఒకరోజున సైకాలజీక్లాసులో మావాడి కళ్లెర్రబడినయ్. ముఖం ఇంత లావైంది. ముక్కునుండి వేడివేడి సెగలొస్తున్నాయ్. చేతులతోను, కాళ్లతోను నన్ను ఒకటే రక్కుతున్నాడు. నేను ఒక్కసారే 'స్టన్' అయిపోయాను ఏమిటా ఇదని. అసలే సైకాలజీక్లాసు. ఇదేమైనా సైకలాజికల్ ఎఫెక్టా? అమ్మయ్యో! మనవాడికి పిచ్చిఎక్కలేదుకదా! అప్పుడే, నా చేతులనిండా కాళ్లనిండా పుళ్లుపడ్డాయి. ఇంకా ప్రక్కన కూర్చుంటే చంపేస్తాడేమోనని, లేచి వెనకబెంచీలో కెళ్లి కూర్చున్నాను, ముందు కూర్చుంటే తంతాడేమోననే భయంతో. ఆ పూటే బజారుకు పోయి, ఫుల్‌స్లాక్స్, ప్యాంట్లు కుట్టించుకున్నాను. ఎందుకైనా మంచిది కొంతవరకైనా రక్షణగా ఉంటాయని. మోచేతిమీద ఈ నల్లటి మచ్చ కనబడుతుంది చూశారా అది ఆబాపతే. ఇంతకూ అసలు విషయం చెప్పలేదుగదూ?

క్లాసువదలి బయటకు వచ్చిన తరువాత 'ఏమిట్రా వెధవాయ్ కోతిచేష్టలు నువ్వూను. చూడు ఎట్లా రక్కావో ఏమిటిదంతా ఆవటా' అన్నాను.

వాడంటాడు: 'నువ్వు వెధవవు, నీ అబ్బ వెధవ, నీఅబ్బబ్బ వెధవ, లేకుంటేఆ సులోచనకెంతధైర్యం? నీవంక చూస్తుందీ'' అంటాడు.

అసలు విషయ మేమంటే, బహుచిన్నదే అనుకోండి. ఐనా....మావాడు ఉండిఉండి సులోచన అనే మా క్లాస్‌మేట్‌ను ప్రేమించాడు. అది వన్‌వే ట్రాఫిక్కో, టూవే ట్రాఫిక్కో అప్పటికి ఇప్పటికి కూడ ఆ భగవంతుడికి తప్పితే మరొకరికి తెలియదు. అదలాఉండగా ఆ అమ్మాయి, ఏదీ—ఆ సులోచన, తన సులోచనములనుండి సదా తన్నే చూస్తుందని మావా డనుకొంటుండేవాడు. అనుకోవటమేమిటి! చూస్తే తెలియదా అంటే ఏమో? నామట్టుకు నాకు తెలియదు. నేను చాలామంది మెల్లకన్నులున్న వాళ్లను పరీక్షగా చూశాను కాని ఇప్పటికికూడ వాళ్లు సరిగ్గా ఎవరివంక చూస్తున్నారో చెప్పలేకుండా ఉన్నాను. ఉండీఉండి ఆవేళ ఆ పిల్ల తన సులోచనాలను నామీద ప్రయోగించిందట. అంతవరకు ఆభామ కళ్లనుండి వెడలుతున్న కరుణకిరణాలతో శీతలం కమ్మిన మావాడివళ్లు, అది కొంచెం ప్రక్కకు మళ్లేటప్పటికి తన సహజోష్ణాన్ని పొందినదై గతి తప్పి, నాపై విజృంభించింది. అప్పటినుండి మావాడిని "ఒక్క కంటి"తో ఎప్పుడూ కనిపెడుతూ ఉండేవాడిని ఎందుకైనా మంచిదని.

అట్లాంటి మావాడిన్ని, ఆ కామాక్షి, తనెంత

రణంగారి కూతుర్నైతేమాత్రం, వాళ్ళ నాయన ఊరిని రాజులాగా ఎంత ఏలుతుంటేమాత్రం, బొత్తిగా అంత తీసిపారేస్తుందా! తప్పకుండా సాధించితీరవలసిందే. ఎట్లా? ఆఁ. తట్టింది. ఆ కామాక్షినే పెళ్ళిచేసుకుంటే సరి. ఇదీ మావాడి చిన్నబుర్రలో పుట్టిన పెద్ద ఊహ.

మరి పెళ్ళిచేసుకోవాలంటే ఎట్లా? ముందు కామాక్షీ, వాళ్ళ నాయన ఒప్పుకోవాలి. తరువాత కదా. అస లింతకూ ఈ విషయం ఎలా సెటిల్ చెయ్యాలి? ఆఁ. చక్కటి ఊహ. తాతతో చెప్తే సరి. తను ఏమి కోరినా కాదనడు. అదే తాత ఇటే వస్తున్నాడే బొజ్జ నవరించుకుంటూ. ఆ ముసిముసి నవ్వులేమిటి, కొంపముంచి తన విషయమంతా ఆయన అప్పుడే పసిగట్టలేదుగదా?

"ఏరా చిట్టీ! ఏమిటి? ఈపూట ఇక్కడ చేరావు, ఆ ముఖం ఏమిటి అలా చిన్నపోయింది. అమావాస్యనాటి అయ్యవారి ముఖంలా."

"హో తాతా, నన్నెప్పుడూ ఇక చిట్టీపొట్టీ అనకు"

"ఏరా! ఏమొచ్చింది? ఈ ఇరవై ఏళ్లనుండి అలాగే పిలుస్తుంటే లేని బాధ ఇవ్వాళ ఏమొచ్చిం దోయ్."

"అదికాదు తాత! ఇరవై ఏళ్లనుండి పిలుస్తున్నావంటే ఇదివరకు చిన్నవాడిని. చిట్టీగిట్టీ అన్నా బాగానే ఉంది. మరిప్పుడు పెద్దవాడిని అయ్యానుగదా! అందుకని."

"ఏమిటి, పెద్దవాడవయ్యావురా వెధవాయ్? ఏక్‌ధమ్‌ని ఇవ్వాళ ఒక్కరోజే అయ్యావేమిటి? మీ మామను తాటాకులు పట్టుకురమ్మని కబురు చెయ్యనేమిటి?"

"ఛా, ఏమిటి తాతా! పాడుమాటలు నువ్వూనూ. అది సరేగాని నాకు చిన్నసహాయం చెయ్యాలి తాతా."

"ఏమిటోయ్ అది...అరే—అలా సిగ్గుపడతావేం? ఆడపిల్లలాగా....ఆఁ ఆఁ, చెప్పుచెప్పు .... ఏమిటి? కొంపముంచి పెళ్లిచేసుకొంటావా ఏమిట్రా.... ఆఁ.... ఐతే, ఇంకేం మంచిదే. మీ మామకూడ తొందరపడుతున్నాడు ఈడువచ్చిన పిల్ల నింకా ఎంతకాలము ఇంట్లోపెట్టుకోనని. రేపే ఒక కార్డు ముక్క వ్రాసిపడేస్తాను—వచ్చి మంచిరోజులు చూచి లగ్నంపెట్టించుకెళ్లమని. సరేనా?"

"అదికాదు తాతా."

"అదికాదూ! ఇప్పుడు పెళ్లా అంటే అవునని తలకాయ ఊపితివిగదోయ్."

"అదికాదు, మామయ్యగారి మంగనుకాదు.... కరణంగారి కామాక్షిని చేసుకొందామని."

"ఏమిటి నీ కేమైనా పిచ్చివెత్తలేదుగదా? కరణంగారి కామాక్షిని చేసుకుంటావా? వాళ్లకు మనకు ఎట్లాంటి సంబంధముందో తెలిసికూడ? నీకిదేమి పోయేకాలంరా, పిదపకాలం వెధవా అని, వెధవా! సిగ్గులేకుండా ఏమని చెప్తున్నావామాట? ఏదో చదువుకుని మమ్మల్ని ఉద్ధరిస్తావనుకున్నాము. కాని ఇట్లాంటి పిచ్చిపిచ్చివేషాలు వేస్తావనుకొంటే ఆ వెంకడిని మాన్పించి గొడ్లదగ్గర పారవేసే వాడిని. అప్పుడు నీ రోగం శకీమని కుదిరేది..... అది పుట్టిన దగ్గరనుండి నీ భార్యగా అనుకుం టుంటే ఇప్పుడు కాదంటే దాన్ని ఎవరు చేసుకోవాలి? మీ మామయ్యకు ముఖమెలా చూపాలి? వాళ్లింకా మన గడపలో అడుగుపెడతారా? ఉన్న బంధువులను దూరంచేసుకొని శత్రువులతో బంధుత్వమేమిట్రా అప్రాచ్యుడా? ఐనా ఆ మంగకన్నా ఈ గంగలో ఏముందనోయ్ దూకదలుచుకొన్నావ్! ఈ కుర్రవేషాలన్నీ మానివేసి చక్కగా మంగను పెళ్లాడి ఒకింటివాడవుగా."

"అదికాదు తాతా, అంత కోప్పడబోకు! మరి నేను ఆ కామాక్షిని ప్రేమించాను."

"ఏమిటీ, ప్రేమించావు! ఏడవలేకపోయావ్! ప్రేమించాడట! ...ఎవరినడిగి ప్రేమించావు! నా దగ్గర ఇంకా ఈ వెధవ వేషాలెయ్యక అవతలికి పో, నే పడుకోవాలిగాని."

ఏంచేస్తాడు మావాడు? ఏడుపుముఖంవేసుకుని నా దగ్గరకు పరుగెత్తుకొచ్చాడు. నే నప్పుడే ఎందుకో వరాండాలోకి వచ్చిచూస్తే వాడు వస్తున్నాడు. ఆ ఆకారం అదీచూచి ఎందుకైనా మంచిదని నేను గబగబా ఇంట్లో జొరబడి తలుపు గడియపెట్టుకొని కిటికీ రెక్కలుమాత్రం తెరచి అట్టిపెట్టాను. వస్తూరావటంతోనే, 'ఒరేయ్ వెధవా తలుపు తెరవరా' అన్నాడు. 'నువ్వు చెప్పేదేమిటో బయటనుండి చెప్పిపోరా. నీ వాలకం అదీ చూస్తే భయంగాఉంది' అన్నాను. 'ఏడిశావుగాని నిన్నేమీచేయను. తలుపు తియ్యరా వేధించకు' అన్నాడు. ఎందుకైనా మంచిదని కిటికిలోనుండి కాసిని మంచినీళ్లు గ్లాసుముందు అందించి, మరీ తలుపుతెరిచాను.

మావాడి దగ్గరనుండి అసలు విషయమంతా లాగేటప్పటికి అరగంట పట్టింది. కామాక్షి కన బడిన దగ్గరనుండి కథంతా చెప్పి నువ్వు సహాయంచేసి పుణ్యం కట్టుకోవాలోయ్ అన్నాడు మానవుడు.

సరేనని ఇద్దరం కాఫీత్రాగి కాస్త చల్లగాలిలో కూర్చుని ఆలోచించవచ్చునని తోటలోకి వెళ్లి కూర్చున్నాం. అక్కడజరిగిన కథాక్రమంబెట్టి దనిన.....

"ఐతే కామాక్షిని తప్పకుండా పెళ్లిచేసుకో వలసిందేనంటావు". "అవునురా, కామాక్షిలేని నా జీవితమింక కారడవే. లైలాలా పిచ్చివాడినై పోతాను."

"లైలా కాదురా ఫూల్. ఖయస్ — లైలాకా మజ్నూ."

"ఏదో ఒకటి. ఆకార్యం మాత్రం నీచేతిమీద, పోనియ్ మొయ్యలేనంటే తలమీదనైనా వేసుకొనైనా సాధించి తీరాలి. మూవాడు, మూవాడంటావు ఆ మూవాడేమిటో ఇప్పుడు తేల్చు."

"ఆఁ తేల్చుతానుండవోయ్ చపలాయ్"మూడున్న రావాలా."

"మధ్యలో మూఢుతెందుకురా, అసలు ముఖ్యుణ్ణి నేనుంటే."

"అందుకే నిన్ను చపలాయంది. చపలాయివే గాకుండా చెమిటాయ్‌గాకూడ ఉన్నావు. నేను "మూడ్"లో అంటే మూఢులంటావేంరా ఫూల్."

"ఒరే! ఇప్పుడు నన్ను నీవేమైనా అను ఒప్పుకుంటాను. ఆ కాస్తపని సాధించావా సరే లేకుంటే నీ డొక్క చీల్చి డోలు కట్టిస్తాను."

"కట్టించి ఊరంతా 'కామాక్షి' 'కామాక్షి' అని వాయిస్తూ తిరుగు. అది సరేగాని ఇంతకూ మీ ఇంట్లో నిన్ను చూచి పడిచచ్చే వారెవ్వరోయ్."

"నే పుట్టినదగ్గరనుండి చూస్తున్నాను. ఒకటి రెండుసార్లు పాకుడుమూలంగా మా బామ్మ బావి దగ్గర నేను చూస్తుండగానే కాలుజారి పడటం తప్ప ఎవ్వరూ చావటంమాత్రము జరుగలేదురా."

"పడిచావటమంటే అదికాదురా నాయనా. కొంచెం ప్రేమగా, ఏదీ నీవు కామాక్షిమీద చూపించే ప్రేమలాటిదిగాదు. కొంచెం లాలనగా, మా నాయనే, మా బాబే, మా చిట్టీఅంటూ తలదువ్వి, అడిగినప్పుడల్లా ఓరాగి డబ్బుపారేస్తూ, అడగనప్పుడల్లా సున్నుండల డబ్బా నీముందు పడవేసేదెవరూ అని; ఇప్పటికైనా తెలిసిఏడిసిందా."

"ఓ, తెలిసిందిరా మా తాతేమో నన్ను చిట్టీ అంటాడు. ఐనా ఆయన మనకు ఈవిషయంలో ఎలాంటి సహాయం చేయడు. పైగా ముసలి విలన్ అనుకోవచ్చు. ఎటుతిరిగి మాబామ్మకు నేనంటే ఎక్కడలేని అభిమానం. మనం అడగాలేగాని కొండ మీద కోతినైనా తెప్పించిపెడుతుంది."

"వేరే కోతి ఎందుకు? నీ ముందే ఓ అద్దం ముక్క పారేస్తేపోయె! అదటుంచు. ఐతే మీ బామ్మతప్ప మీ ఇంట్లో మనకు సహాయంచేసే వారిక ఎవరూ లేరు. అంతేనా?సరే. మెల్లిగా ఆవిడనే పట్టుకుందాం. అటునుండి నరుక్కురమ్మన్నారు. అది సరేగాని ఆ కరణంగారికి మీకు ఎప్పటినుండి, ఎందుకు, ఎలా, ఎచ్చట ఈ పోట్లాట ఉద్భవిం చిందిరా? వాళ్ళు మీరు ఏదో దగ్గరబంధువులేనని వింటూంటా. ఆ చరిత్రఏమో ఏడవ్వోయ్ చపలాయ్."

"చరిత్ర కేముందోయ్, కామాక్షితాత—అంటే ఇప్పటి కరణంగారి తండ్రి మా నాయనమ్మఅన్న. ఆయనకు ఈ కరణంగారొక్కడే కొడుకు. ఆయనకు మా మేనత్తను, ఏది—మంగతల్లిని మొదట్లో ఇవ్వాలనీ, మేనరికం నిలుపుకోవాలనీ అనుకున్నారట. వీళ్ల నిర్ణయాలన్నీ నీళ్లపాలు చేసి ఈ కరణం గారు కామాక్షి - తల్లిని వివాహం చేసుకోవటంతో ఆ ఇంటిమీద కాకి ఈ ఇంటిమీద వాలకుండా వలసివచ్చింది. తర్వాత మా మేనత్తను రామాపురం ఇవ్వటం; ఈ మంగ పుట్టడం, ఆ గంగ పరమ శివుని నెత్తినెక్కినట్లు నా నెత్తినెక్కాలని ప్రయ త్నించటం జరిగింది."

"ఐతే భూత, వర్తమాన కాలాలు మనకు అంత అనుకూలంగా లేవన్నమాట. పోనియ్, భవిష్య త్కాలంఐనా మనకు అనుకూలంగా ఉండేటట్లుగా

ఒకావిడ పోలీసులకు ఇలా ఫిర్యాదు చేసింది. "దొంగ మా ఇంట్లో పాలు దొంగిలించుకు పోవడమే కాకుండా, కిందపడిన పాలను వెంటనే తుడిచివేయాలని ఉత్తర్వు రాసి పోయాడు."

మణి, (మద్రాసు.)

కలికి కామాక్షి

చూసుకుందాం. ఏమంటావు?"

"నా ఏడుపంతా ఆదేగదా. ఆ భూతాలు, గీతాలు, అన్నీ పోనీయ్. నన్నూ కామాక్షిని ఒకింటివాళ్ళను చెయ్యి."

"మరి ఆ మంగను ఏం చేద్దాం? ఆవిడవిషయం కూడ ఆలోచించాలిగదా? ఏకపాత్రాభినయంతో కుదిరేదిగాదు ఈ నాటకం. ద్విపాత్రాభినయం చేయవలసిందే."

"ఐతే ఒక పని చేద్దాంరా. నువ్వేల మంగ నెందుకు చేసుకోకూడదు? నేనంటే నువ్వు ఒప్పుకోకపోవచ్చును గాని ఆ మంగ ఒప్పుల కుప్పోయ్. నే నీ కామాక్షిని గనుక చూడకుండాఉంటే తప్పకుండా మంగ మెళ్ళో మంగళసూత్రము కట్టేవాడిని. ఏం చేస్తాం? ఆ ఛాన్సు నీకోసం కాచుక్కూర్చున్నట్లుంది."

"ఏమిట్రోయ్, అప్పుడే ఈ కామాక్షి కరగ్రహణం నువ్వు చేసినట్లు, ఆ మంగ నాకోసం ముంకుపట్టు పట్టుకుని కూర్చున్నట్లు చెపుతావు. అయినా నీకు వద్దుగనుక నేను చేసుకోవాలి. సరే మిత్రధర్మం గనుక నేను ఒప్పుకొంటాను. మీ మేనత్త, వాళ్ళంతా దీనికి ఒప్పుకొంటారని నమ్మకమేమిటి? నువ్వు అయితే సవర్‌వట్టా చాల తేలికగానే ఎటుతిరిగి నీ కవసరంలేదుగనుక — ట్రాన్స్‌ఫర్ చేశావనుకో, అసలు నీకు ఆ పవర్ ఆఫర్‌చేసినవాళ్ళు అది నా చేతుల్లో పడడానికి ఒప్పుకోవాలా?"

"అదంతా నేను చూచుకొంటానుగాని నాకు ముందు ఈ గండంగడచి బయట పడేటట్లు చూడు."

"సరే నువ్వు వేరే చెప్పాలా, మంత్రసాని పని ఒప్పుకున్నతరువాత...అన్నారు."

మావాడి ఇంట్లో వాళ్ళ నాయనమ్మతప్ప ఎవ్వరూ ఇంట్లోఉండని సమయం ఒకటుంది—అదే సాయంత్రం 5—30 నుండి 7—00 వరకు. ఆ సమయం చూసి ఇద్దరం వాళ్ళఇంట్లో జొరబడ్డాం. ఆ బామ్మగారు అల్పసంతోషి ఏమో ఒక్కసారి రెండు నమస్కారబాణాలు తగిలేటప్పటికి పాపం ఉక్కిరిబిక్కిరి ఐపోయింది.

"ఏమిట్రా వెధవాయిలు ఇద్దరు చూడ ముచ్చటగా జంటగా కలసివచ్చారు."

"అవును బామ్మగారు! నీ ఈ మనుమలిద్దరూ కలిసివస్తేనే అంత ముచ్చటగాఉంటే, వీళ్ళిద్దరికితోడు మరిద్దరు మనుమరాళ్ళనూ కలిసి రెండు జంటలుగా వచ్చి జాయింట్‌గా నీకు నమస్కరిస్తే ఎంత ముచ్చటగా ఉంటుందో ఆలోచించండి" అన్నాను.

ఆవిడకు మా ఊహ తెలిసిపోయినట్లుంది: 'ఏమిట్రా పిచ్చినన్నాసులు! అసలు విషయం చెప్పండి' అన్నారు. పాడింది పాడరా, పాచిపళ్ళదాసుడా అని మళ్ళీ విషయమంతా ఏకరువు పెట్టి, విషయంలో ఆవిడ సారథ్యంవహించి అలనాడు శ్రీకృష్ణ పరమాత్మ పాండవమధ్యముణ్ని బయట పడవేసినట్లు మమ్ములను ఆ, ఆ ఇళ్ళల్లో పడవేసి 'సారీ', ఆ ఆ, పిల్లలను మా, మా. ఇళ్ళల్లో పడవేసి పుణ్యంకట్టుకోమని ప్రార్థించాము. సరే. బామ్మగారు ఓ పదినిముషాలు దీర్ఘంగా ఆలోచించి, "మీ

ముచ్చట్లు తీర్చేబాధ్యత నాది. మీరు నిశ్చింతగా ఉండండి. ఈ పైసలు తీసుకొని ఏ పాడుసినిమా అయినా చూచి రండి'' అని నాలుగు డబ్బులుకూడా ఇచ్చి మరీ పంపారు.

తరువాత అమావాస్య గడచి పూర్ణిమ దగ్గర పడుతూ ఉండగా మావాడి ముత్తాతగారి తద్దినం వచ్చింది. అదెప్పుడూ పెద్ద దర్జాగా జరిపించడం మావాడి తాతగారికి గర్వకారణం. కనీసం ఐదు వందల విస్తళ్లన్నా లేవందే (మనుష్యులే సుమండీ) ఆయన తండ్రిగారి ఆత్మసంగతి దేవు డెరుగు, ఈయన ఆత్మ ఘోషిస్తుంది ముందు.

ఆనాడు యథా విధిగా అందరూ వచ్చారు. చుట్టాలు, పక్కాలు, ప్రక్కవాళ్లు, తదితరులు అనుకోకుండా కరణంగారుకూడ వచ్చేటప్పటికి వాళ్లతో మేముకూడా కాసేపలా గ్రుడ్లు మిటకరించి చూడవలసివచ్చింది. సరే ఇంటికి వచ్చినవాళ్లను పలకరించి మర్యాద చేయక తప్పదు. అదీ మావాడి తాతలాంటి ఉత్తముడు ఇంటికి వచ్చిన అతిథిని అవమానించ లేడు లోపల ఎంత కోపమున్నా.

''ఓహో, కరణంగారా, రండి రండి. ఇలా దయచేయండి. మా గృహం పావనమైంది.'' అంటూ తాతగా రాయన నాహ్వానించాడు. ఆయన మాత్రం తక్కువతిన్నాడా (అప్పుడింకా భోజనాలు కాలేదనుకోండి ఇదివరకు సంగతి), ''ఆఁ ఎంత కరణానైనా, నీ అల్లుడి నేగదా మామా'' అంటూ చల్లగా ఒక్కచురక అంటించాడు. మాకు పుటుకు ప్రస్తుతానికి వాతావరణం చల్లగా ఉన్నా ఉండి ఉండి ఒక్కసారి ఎప్పుడు రాజుకొంటుందో అని భయంగానే ఉన్నది.

ఇంతలోకే లోపల విస్తళ్లవలైరా వేసి వచ్చి లోపల కూర్చోమని ఆహ్వానం వచ్చింది. ఎందుకైనా మంచిది, ఎటుపోయి ఎటువచ్చినా ఒకమూల నడి ఉండటం ఉత్తమమని మావాడు, నేను ఒకమూల కూర్చున్నాం. ఏదైనా కోపంవచ్చి తాతగారు కస్సిర చేశాడంటే ఎదురుగా మేముంటే అలనాడా మద నయ్య—మసైనట్లు, మేముకూడ మసి గావల సిందే. అందులోను కరణంగా రాయన ప్రక్కనే కూర్చున్నాడు; ఏమి జరుగుతుందో ఏమో ఎలా చెప్పగలం!

అంతా అప్పటికే ప్రొద్దు తిరిగిపోవటంవలన అవురావురుమంటున్న పొట్టలకు మేతపెడుతున్నారు. అదేమో కరణంగారుమాత్రం అలాగే కూర్చున్నారు నిశ్చలంగా. అదిచూచిన తాతగారు ''ఏమి(టా అలాగే కూర్చున్నావు, కానియి, ఇంకా ఏమైనా కావాలా'' అన్నారు.

''ఇంకేం అవసరంలేదు.''

'మరి న న్నల్లరిపాలు చేయాలని వచ్చావా?''

''లేదు. కాని నువ్వు ఒక మాటఇస్తేగాని నేను విస్తరి ముట్టనీపూట.''

''సరే ఈ ఇంటికి వచ్చిన అతిథి ఇంతవరకు తినకుండా పోలేదు. అదీ విస్తరిదగ్గర కూర్చున్న వ్యక్తి తినకుండా లేచిపోతే సహించలే దీ ఘటం. కానియ్, నీకేం కావాలో అడుగు, నా శక్తిసామర్థ్య లలో ఉన్నంతవరకు తప్పకుండా తీరుస్తాను.... ఊఁ, సందేహ మెందుకు? చల్లకు వచ్చి ముంత దాయవలసిన అవసరము ఇక్కడేమి లేదు....ఏం, ఇంకా అనుమానిస్తావు? మాటతప్పుతానేమోనని! అదీ నీకే చెల్లుతుందిగాని మా ఇంటా వంటా లేదు. నీ వేమడిగినా తప్పకుండా తీరుస్తాను. ఇంక సందేహ మెందుకు? అడుగు.''

''అదికాదు మామా! నీవు మాటతప్పుతావని కాదు. నీకు కోపం వస్తుందేమోనని చూస్తున్నాను. ఐనా తప్పదు. నీ మనుమడికి మా కామాక్షిని చేసుకొని, దూరమైన మన కుటుంబాలను రెంటిని ఏకం చెయ్యి మామా!''

''ఆఁ, ఇదా నీ కుట్ర? ఇట్లా నన్ను సాధిద్దా మనుకున్నావు! ఒకనాడు కూతురు నిస్తానని నీ ఇంటిచుట్టు తిరిగితే నా ముఖమైనా చూశావు గాదు. ఏ ముఖంపెట్టుకొని ఆ మాట అంటున్నావు చెప్పు. పైగా నేను వాడికి మంగను చేసుకొంటానని వాళ్లకు ముందే మాట ఇచ్చాను. ఎట్లాగైనా నన్ను మాటతప్పినవా డనిపించాలనేగా నీ ప్రయత్నం. నేను నీకేమి అపకారం చేశానని నన్నిట్లా బాధిస్తున్నావు'' అన్నారు తాతగారు పాపం గద్గదితమైన కంఠంతో.

''లేదు, మామా! నిన్ను బాధించాలని నా కేమిలేదు. వాళ్లిద్దరు ప్రేమించుకొన్నారు. పెళ్లిచేసుకోవా లనుకొన్నారు. ఆ చిన్నవాళ్ల ముచ్చట తీర్చుదామనే నా ఆశ. ఆనాడు నీ వన్నమాటలతో మరలా నీ గుమ్మం ఈ జన్మలో త్రొక్కకూడదను కొన్న నేనే పిల్లల ముచ్చట, ముద్దు తీర్చటానికి ఇక్కడ అవమానాలపాలైనా సరే అని వచ్చాను. ఇక నీ ఇష్టం. పాలముంచినా నీళ్లముంచినా నీదే భారం.''

''మరి మంగ తల్లిదండ్రులకు నే నిదివరకే మాట ఇచ్చాను. వాళ్లను ఏమి చేయను?''

''ఎందుకు, మంగకు ఇదివరకే ఇంకొక ముచ్చును చూచిపెట్టాను. వాడే ఆమూల కూర్చున్నాడు ముంగిలాగా వాడు. దీనికి వాడి తల్లిదండ్రులు, మంగ, అమ్మాయి, అల్లుడుకూడ ఇష్టపడ్డారు. నీ రేమంటారో చూస్తున్నాం. మీరు ఒప్పుకొంటే రెండు పెండ్లిండ్లూ ఒకే లగ్నంలో ఇక్కడే జరిపిద్దాం.'' అంది మా మంచి బామ్మగారు.

''ఆఁ, అయితే మీరందరూ కలిసి ఆడిన నాటకమా ఇదంతా. సరే నీ అందరకూ ఇష్టమైన దానిని నేనుమాత్ర మెందుకు కాదనాలి. ఆ కామాక్షి మాత్రం నా మనుమరాలుగాదా! నీమాటే చెల్లించుకొన్నావు లేవయ్యా అల్లుడా! కానియ్. కాని ఒకటిమాత్రం గుర్తించుకో. మావాడికి లాంఛనాలు అని ఏమి తక్కువ జరిపినా ఊరుకొనేదిలేదు. మీ తాత అమాయకుల్ని గదా అని అప్పుడు ఈ మొద్దుని నాకంటగట్టి ఊరికే పంపాడు. ఇప్పుడుమాత్రం నీవుకూడా అలా తప్పుకుందామనుకుంటే వీలుపడదు తెలిసిందా.''

''నా దంతా నీది కాదా మామా. నీ ఇష్ట మొచ్చినట్లు జరిపించుకో.''

సర్వాభరణ శోభితయై సిగ్గుపడుతూ గదిలో అడుగుపెట్టిన ఆ కలికి — కామాక్షి బావలు తన నొక్కప్పుడు వెక్కిరించటానికి సహాయపడ్డ ఆ అదరాలపై ప్రతీకారం తీర్చుకున్నాడు మావాడు. ★

కాల్గేట్ వాడి నోటినించి దుర్వాసన రాకుండా చేసుకోండి
రోజంతా దంతక్షయం రాకుండా కూడా కాపాడుకోండి!




ఎందుకంటే : ఒక్క సారి తోముకొంటేచే కాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసన మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మ క్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి నోటి దుర్గంధమును వెంటనే ఆపుతుందని మరియు భోజనము అవగానే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొనుట ద్వారా ఎక్కువ మందికి ఎక్కువ దంతక్షయము అరికట్టిందని, దంత శాస్త్రచరిత్రలో పూర్వము ఎన్నడూ తెలియనే యనంతటా శాస్త్ర పరిశోధనల ఫలితముగా నిరూపించబడినది!

ఊరికే నోటిలో నీళ్లు పోసుకొని పుక్కిలించుట చాలదు. భోజనము అయిన వెంటనే క్రమం తప్పకుండా కాల్గేట్‌తో పళ్లు తోముకోండి. దాని చురుకైన నురుగు పళ్ల మధ్య కనపడకుండా ఉండే సందులలోనికి వెళ్లి నోటి దుర్వాసనకు మరియు దంతక్షయమునకు కారణమైన కుళ్లిపోతున్న ఆహారపు తునకలను తీసివేస్తుంది!

పిల్లలు కాల్గేట్‌తో పళ్లతోము కొనుటకు యిష్టపడతారు. ఎందుకంటె చాల సేపు ఉండే దాని పిప్పరమెంటు వంటి రుచి అంటే వారికి ప్రీతి!



కాల్గేట్‌తో క్రమం తప్పకుండా పళ్లు తోముకొంటే

- ✔ నోటి దుర్వాసనను పోగొట్టును
- ✔ దంతక్షయమును నిరోధించును
- ✔ పళ్లను మెరుస్తూ ఉండేలా ఉంచును

మీకు పౌడరు కావాలంటే, ఈ లాభములన్నిటిని మీరు కాల్గేట్ టూత్ పౌడరు ద్వారా పొందగలరు ...ఒక డబ్బా నెలలు వస్తుంది!

నోరు ఎక్కువ శుభ్రముగా, తాజాగా ఉండుటకు మరియు పళ్లు ఎక్కువ తెల్లగా ఉండుటకు ప్రపంచములో ఏ యితర పళ్లు తోముకొనే క్రీమ్ కన్న కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు

బంగారు పంజరం

24-వ పేజీ తిరువాయి

అవుతున్నకొద్దీ, చదువులకు, అన్నింటికి బోలెడు ఖర్చవుతోంది. ఈ పరిస్థితులు భారంగా వారిని కృంగదీసినై. అంతేకాదు. వారి సంసారం పెద్దది. నలుగురమ్మాయిలు, ముగ్గురబ్బాయిలు. పెద్ద వాళ్ళంతా ఆడపిల్లలే. చేతికి త్వరలో మగపిల్లలందే వయస్సు వచ్చేసరికి వారిద్దరూ కాటికి కాళ్ళు చాచే వయస్సు దగ్గరపడి ఉంటుంది.

అన్నింటికంటే ఆడపిల్లల పెళ్ళిసమస్య రేయింబవళ్ళు వారిద్దర్నీ పెనుభూతంలా బెదరిస్తుంది. ఆర్థికవత్తిడివల్ల, ఈ పెళ్ళిసమస్యవల్ల వారికి విశ్రాంతి లేకపోయింది.

నిర్మల తెలివిగలది. అందరికన్నా పెద్దది. మెరిట్ స్కాలర్‌షిప్‌తో చదువు ఇంతవరకు సాగింది. పైచదువు సాగాలంటే కనీసం నెలకు వందైనా చేతిడబ్బుపడుతుంది. స్కాలర్‌షిప్‌కోసం దరఖాస్తుపడేసి, అది వచ్చేదాక స్వంతడబ్బే వాడాలి. చిన్నవాళ్ళంతా ఇంకా చదువుతున్నారు. అంత డబ్బు పంపి, తనను చదివించే స్థితిలోలేడు తండ్రి. కూతురు తెలివితేటలను గమనించి ప్రసాద్‌గారు ఎలాగో ఇంతవరకు చదివించగల్గారు. ఇక నిర్మలను పైచదువుకి పంపటం కలలోవార్త. నిర్మల మొదట్లో ఎంతో ఖిన్నురాలైంది గాని కొన్నాళ్ళకు పరిస్థితులనుబట్టి తన్నుతాను సముదాయించుకుంది. ఇంతటితో తృప్తిచెందాలి.

చెల్లెండ్రు ఎసెస్సెల్సీగూడ గట్టెక్కలేకపోయారు. వసంత హిందీలో మంచిప్రావీణ్యం సంపాదించుకుంది గాని మిగతా ఇద్దరు పబ్లిలుగొట్టి నెగ్గలేక ఇంట్లో ఉన్నారు. మగపిల్లలు చిన్న క్లాసుల్లో ఉన్నారు.

రోజూ—వారి దైనిక జీవితం యాంత్రికంగా గడిచిపోవటం చూస్తోంది. కొన్నిసార్లు ఇంటి భారం తనపై బడేది. జబ్బులోఉన్న అమ్మమ్మ సేవచేయను తల్లివెడితే నిర్మల అన్నిపనులు చూచుకునేది. నలుగురాడపిల్లలున్న ఇంట్లో పనిపిల్ల ఎందుకని నిర్మల మతం. అంట్లుతోమి, ఊడ్చేపని నళిని, కుసుమలకు సుతరామూ ఇష్టంలేదు. కథల పుస్తకాలు చదువుతూ గొప్ప ఇంటిపిల్లల్లా దర్జాగా ఉండాలని వారి కిష్టం. ఆ వయసులో అలాంటి కోర్కెలుండటంలో తప్పులేదు. స్వంతగా రవికెలు అవీ ఇవీ ఇంట్లో కుట్టుకోవచ్చంటుంది నిర్మల. వారి కవి నచ్చవు. ఇంటిపనుల్లో సాయపడటమంటే వారికి బాధ. నిర్మల వారి సోమరితనాన్ని నిరసిస్తే "నీకేం—నాల్గు సంవత్సరాల పాటు హాయిగా హాస్టల్‌లో ఉండి ఆనందంగా కాలం గడిపివచ్చావు. మేం పుట్టిందిమొదలు రాజమండ్రిదాటెరుగము. మరి ఈవిధంగానైనా కాస్త సుఖం అనుభవించనీ— అంటారు. వసంతమాత్రం అక్కకు చేదోడుగా ఉంటుంది. ఇద్దరూ కలిసి ఇంటి పనులు చూచుకుంటుంటారు.

కమలమ్మ ఆరోగ్యం బావుండదు. నిర్మల వంట పనిలో సాయంచేస్తుంది. ఒక్కసారి పూర్తిగా తల్లిని విశ్రాంతి తీసుకోమంటుంది. కమలమ్మ ఆరోగ్యం రోజురోజుకి తీసిపోతోంది. దానికి కారణం పిల్లల భవిష్యత్తునుగూర్చిన చింతే. ప్రసాద్‌గారు సంబంధాలు చూస్తున్నారేగానీ "కట్నం"లేందే ఎవరుమాత్రం చేసుకుంటారు? ఒక్కొక్క ఆడపిల్ల ఒక్క గుదిబండలా తయారయ్యారు.

నిర్మలంటే తల్లికి, తండ్రికి అమితప్రేమ. నిర్మల తెలివితేటలను, అణుకువను, బాధ్యతలను గుర్తించి తగినవిధంగా ప్రవర్తించటం చూస్తుంటే వారిద్దరికి ప్రేమతో హృదయం ద్రవించిపోయేది. "నిర్మల వైవాహికజీవితం సుఖంగా నడవాలి. మంచి వరుడి ననుగ్రహించుప్రభూ" అని ప్రార్థించేవారు.

నిర్మల మనస్తత్వమేవేరు. ఎక్కువగా మాట్లాడదు. ఇంటికెవరైనా వస్తే చిరునవ్వుతో పల్కరించి నమస్కరించి చాపమీద ఒకప్రక్కగా కూర్చోటమేగాని అతిగా కబుర్లుచెబుతూ కూచోదు. నిర్మలవిషయం అందరికీతెలుసు—అందుకే ఆమెకు "చదువుకుందని గర్వం"—"కళ్ళు నెత్తికెక్కాయి, మనతో ఎందుకు మాట్లాడుతుంది?" అనే బిరుదులు దూరంగానే ఉన్నాయి. ఆమెపై అందరికీ మక్కువ. "కమలమ్మా! నీ కూతురు సుగుణాల రాశి, కుందనపు బొమ్మ, లక్ష్మీదేవి" అంటుంటే కమలమ్మ ఆనందంతో ఉక్కిరిబిక్కిరైపోయేది.

వేసవి గతించింది—వర్షాకాలం వచ్చింది—వెళ్ళింది. శీతాకాలం వస్తోంది. నిర్మల జీవితంలో మార్పు లేదు. ప్రసాద్‌గారు తిరుగుతున్నారంతే. ఏ సంబంధం నిశ్చయంకాలేదు. కొన్నిరోజులతరబడి తిరిగి తిరిగి గమ్యస్థానం వెళ్ళినట్లే చేరుకునేవారు. తండ్రి వ్యధను చూచి నిర్మల కుమిలిపోయేది. తనకుతగ్గ వరుడు కనీసం బి. ఏ చదివిఉండాలి. అంటే డబ్బు ఎక్కువ ఖర్చుచెయ్యాలి. తనవల్ల మిగతావారి వివాహాలుకూడ ఆగినై. తనుమాత్రం ఏం చేస్తుంది?

సంక్రాంతివచ్చింది. కూతుళ్ళు, అల్లుళ్ళు వస్తున్నారు. వాళ్ళని చూచి కమలమ్మహృదయం—తమఇంటికి అల్లుళ్ళతోగూడ కూతుళ్ళ ఎప్పుడొస్తారోఅని తహతహ లాడుతోంది. ఆమె కోర్కె ఫలించేదెప్పుడు?

చలి ఇంకా తగ్గలేదు. వీధులవెంట చెఱకు గడలేసుకుని బండ్లు వరుసగా పోతున్నాయి. రాత్రింబవళ్ళు బళ్ళు పోతూనే ఉన్నాయి. ఎద్దుల మెడల్లోని మువ్వలు నిర్విరామంగా శబ్దంచేస్తూనే ఉన్నాయి. ఆ మువ్వల శబ్దాన్ని భంగపరుస్తూ కారు హారన్ విన్పించింది.

ఆవీధిలోకి కారురావడం అదే మొదలు. పెద్దవాడు రాము, కారుదిగి వస్తుంటే గుమ్మం దగ్గర నిలబడ్డ వసంత విస్తుపోయి చూస్తోంది.

"అమ్మా! నాన్నకోసం ఎవరో కారులో వచ్చారు. పోస్టాఫీసుదగ్గరకెళ్ళి నాన్నకోసం విచారిస్తుంటే నేను విని తీసుకొచ్చా. నేనుగూడ కారులోనే వచ్చాను" గుడ్డలు ఉతుకుతున్న నిర్మల, కమలమ్మలతో అన్నాడు బడాయిగా.

తల్లి, కూతుళ్ళు చేతులు కడుక్కొని గబగబ వచ్చారు. నిర్మల ముందుగా హాల్లోకివచ్చింది. అక్కడ ఎవ్వరూ లేరు. కిటికీదగ్గర నించుని చూస్తున్న నళిని నుద్దేశించి అంది. "ఎవరో పరాయివాళ్ళయినా

మాత్రం లోపలకొచ్చి కూర్చోమనలేదే నళినీ!—వెళ్ళి పిల్చుకురా—నాన్న లేరని చెప్పు"

"నే వెళ్ళనక్కా — నా పరికిణీ చినిగింది." అంది చిరిగిన అంచునెత్తి చూపుతూ.

కమలమ్మ కూతురివైపు చురచుర చూస్తూ తెర తొలగించి బయటికివచ్చి మెట్టుపై నించుంది. అప్పటికి నిర్మల విరిగిపోటానికి సిద్ధంగావున్న చెక్క గేటు తీస్తోంది. గబుక్కున కారులోవున్న వ్యక్తుల్ని చూచి రెండు చేతులెత్తి నమస్కరిస్తూ సంభ్రమాశ్చర్యాలతో వికసించిన మోముతో కారు సమీపించి "పిన్నీ—మీరా—రండి..... ఇంతసేపు ఆలస్యం చేసినందుకు మన్నించాలి."

అప్పటికే అందరూ తల్లిచుట్టూ చేరారు. ఆ వచ్చిన స్త్రీ కారుతలుపు తెరచుకుని నిర్మల—తలను ఆప్యాయంగా నిమురుతుంటే అందరూ విస్తుపోయి చూస్తున్నారు.

కొంతసేపటికి నిర్మల వాళ్ళను లోపలికి తెచ్చి అందరినీ పరిచయంచేసింది. నళిని పరికిణీ మార్చేసుకుంది. కుసుమ చింపిరినెత్తి సమంగావుంది—ఆమె ప్రక్క నించున్న నిర్మల ఎంతో నిరాడంబరంగా ఉంది. నిర్మల కట్టుకున్నది పాతచీరే గానీ చినుగులు లేవు. కుచ్చిళ్ళు తడిసి ఉన్నాయి. వ్రేలుముడి వేసుకున్న భారంగావున్న ముడి, ఆ ముడినుంచి జారిన వెంట్రుకలు ఆమె భుజంమీద పడ్తూ ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తున్నాయి. సంతోషంతో ఆమె ముఖం విప్పారి ఉంది.

"పిన్నీ! అన్నట్లు మీదికూడా ఇదే జిల్లా కదూ? ఏ ఊరు?"

"సామర్లకోట నిర్మలా" అంది.

వచ్చినవారికి కాఫీ, ఫలహారం నిమిత్తం కమలమ్మ, వసంత వంటింట్లో కెళ్ళారు.

"నన్ను జ్ఞాపకంపెట్టుకుని ఇలా వచ్చారు—ఎంతో కృతజ్ఞురాలిని" అంది నిర్మల.

"నిన్ను మర్చిపోగలమా నిర్మలా? విమలా, నీవు ఎప్పుడూ నా మనస్సులో మెదులుతూనే ఉంటారు.

"నాన్నగా రేరమ్మా" అన్నారాయన.

అప్పటికిగాని నిర్మలకు వాళ్ళు తన తండ్రికోసం వచ్చారన్న సంగతి జ్ఞాపకాని కొచ్చిందికాదు. ఎందుకొచ్చారో అని ఆలోచిస్తూ అంది. "వడ్లు ఆడించేందు కెళ్ళారు. కబురు పంపాము. వస్తుండాలి."

కాఫీ, ఫలహారం తీసుకున్నాక నిర్మల పిన్నిని మరో గదిలోకి తీసుకెళ్ళింది. ఆ గది వంటింటి నానుకుని ఉంది. కమలమ్మ కనుపించేలా పిన్నిని కూచోబెట్టింది. మిగతా అందరూ చాపమీద కూచున్నారు. నిర్మలకు తన చెల్లెండ్ర ప్రవర్తనేమీ నచ్చలేదు. అమ్మలక్కలకు మల్లే కబుర్లు చెప్పుకునేవాళ్ళలా వచ్చారు. వసంత గోధుమపిండి కలుపుతోంది.

"పిన్నీ! గుడ్డలు ఉతికేశాము. ఆరవేసి వస్తాను. మీరు అమ్మతో మాట్లాడుతుండండి" అని చెల్లెండ్రకు సైగచేసి బయటికి తీసుకొచ్చింది.

నిర్మల వాళ్ళనలా పిల్చుకురావటంతో ఇద్దరూ విసుక్కున్నారు. నిర్మల అది గమనించి కోపంవస్తున్నా అణచుకుంది. గుడ్డలు తీగెమీద ఆరేస్తూ అంది: "పిన్ని ఏదో పెద్దపనిమీద వచ్చింది. పెళ్ళికావలసిన వాళ్ళం. అలా పెద్దవాళ్ళమాటలు వింటూ కూర్చోటం మంచిదికాదు. మనల్ని యెంతో పరీక్షగా గమని

బంగారు పంజరం

స్తుంటారు. ఏ పనీపాటలేకుండా అలా వాళ్ళదగ్గర బొమ్మల్లా కూర్చోకూడదు. ఈ గుడ్డలు ఆ తీగెమీద ఆరవేశాక హాల్లో కెళ్ళిపొండి." అది ఆజ్ఞలా లేకపోయినా ఆజ్ఞాపించినలా భావించి వారిద్దరు కిక్కురుమనకుండా అక్క చెప్పినట్లు చేశారు.

నిర్మల దువ్వెన తెచ్చుకుని పిన్నిదగ్గర కూచుంది. తల్లి, పిన్ని మాట్లాడుకుంటున్నారు.

"ఇది నెరవేరితే మా అందరికీ యెంతో సంతోషం" పిన్ని ముగించింది.

కమలమ్మ మాట్లాడలేదు. ఆమె ముఖంలోని భావాల నర్థం చేసుకోలేకపోయింది నిర్మల. ఏమిటన్నట్లు వసంతవైపు చూచింది. వసంత కొంటెగా ముక్కు చిట్లించి "నీ గురించే" అన్నట్లు సైగ జేసింది. పిన్ని కిటికీలోంచి పెరట్లోకి చూస్తోంది.

"అంతా బాగానే ఉందిగాని.... మరి మీ అంతస్థతో సరితూగగలమా? ఆ స్తోమత మా కెక్కడిదండీ? అంతటివారికి తగిన లాంఛనాలు కట్నాలు, కానుకలు, అన్నీ నెరవేరాలంటే మాతలకు మించిన పని....మీ రేమీ అన్యథా...."

ప్రతి న్యాయస్థానానికి ఒక గ్రంథాలయం వుంటుంది. ఒక రోజు ఇద్దరు న్యాయవాదులు ఆ గ్రంథాలయంలో అడుగు పెట్టారు. ఒక చోట ఇలా వ్రాసివుంది.

"ప్రభుత్వ సొత్తు కాదు, ఎవరూ తీసుకుపోవద్దు.

మల్లావఝల శాస్త్రి (మార్కాపురం.)

"అలా అనకండి....మీరకంతా చెప్పేశాను. మాకు కావలసింది నిర్మల. అంతే. మిగతా అన్నీ మేం చూచుకుంటాము. ఆనాడు నిర్మలని చూచినప్పటినుంచి నిర్మలను మా కోడలిగా చేసుకోవాలని నేను, ఆయన ఉవ్విళ్ళూరుతున్నాము" అంటూ నిర్మలవైపు ప్రేమగా చూచింది. నిర్మల ముఖం సిగ్గుతో అరుణాంచితమైంది. నెమ్మదిగా అక్కడినుంచి లేచి వెళ్ళిపోయింది.

"మీరు ఊ అంటే ఇప్పుడే వెళ్ళి అబ్బాయిని, మా అక్కబావలను తీసుకొస్తాము. సాయంత్రానికి వచ్చేస్తాము."

కమలమ్మ హృదయం ఆనందంతో ఉప్పొంగుతోంది. భర్తతో చెప్పాలి. అన్నీ సవ్యంగా జరగాలి.

ఇంతకూ వా ళ్ళెక్కడున్నారు?" అంది ఆత్రాన్ని అణుచుకుంటూ.

"సామర్లకోటలో...."

"మరి విన్నావూ...."అనుకుంటూ వచ్చిన ప్రసాద్ గారు పిన్నిని చూచి ఒకడుగు వెనక్కివేశారు. ఆమె నమస్కరించింది. "బావగా రంతా చెప్పారు....మాకు వ్యవధిలేకుండా చేశారు. పెళ్ళిచూపులంటే అవీ ఇవీ తయారుపెట్టుకోవాలా?" అన్నారు.

"మరేం ఫరవాలేదన్నయ్యగారూ—మా నిర్మలను ఉన్నపళంగా చూస్తేనే ముద్దొస్తోంది. అలాంటి భయంలేదులెండి. ఇప్పుడే వెళ్ళి పిల్చుకొస్తాము."

"భోంచేసి వెళ్ళరుగాని" అంది కమలమ్మ.

"ఒద్దు. ఈసారికి వదిలెయ్యండి" అంటూ లేచింది.

నిర్మల వచ్చి బలవంతం చేసింది.

"మా నిర్మల పలుకుల్లో ఏ శక్తుందోగానీ, అందర్నీ తన వశం చేసుకుంటుంది" అంది పిన్ని.

"అప్పుడే మీ నిర్మలా?" అంది వసంత నెమ్మదిగా.

"ఈ క్షణంనుంచీ మా నిర్మలేనమ్మా"

"ఆ.... ఏదో అంటున్నావుగానీ, మన దెవ్వరిదీ కాదు—ఆ మాట అబ్బాయిదగ్గ రను....ఒప్పుకుంటాడేమో చూద్దాం" అన్నారు పిన్నిభర్త. అందరూ నవ్వేశారు.

భోజనంచేసి కాసేపు విశ్రాంతి తీసుకున్నాక వాళ్ళు వెళ్ళిపోయారు.

ఈ సంబంధంవిషయం చర్చించుకుంటూ హాల్లో కూర్చున్నారు భార్యాభర్తలు. ఆంగణంలోఉన్న నీడలో నిర్మల మంచంవాల్చి కూచుంది. ఏదో దీర్ఘంగా ఆలోచిస్తోంది. వసంత రావటంతో ఆమె తలంపుల కంతరాయం గల్గింది. వసంత ప్రక్కలో కూచుంది.

"ఇక చెప్పు, సంగతేమిటో" నిర్మల చెల్లి నడిగింది.

"చెప్పసంగతేమిటీ" అంది వస్తున్న నవ్వు నణుచుకుంటూ వసంత. నిర్మల నవ్వింది: "చాలు గానీ అంతా విశదంగా చెప్పు."

"బావ సంగతేనా?" చిలిపిగా నవ్వింది.

"బావ సంగతీ—అందరి సంగతీను."

"పిన్ని అక్క, బావ, కొడుకు, కూతురు హైదరాబాద్‌లో ఉంటున్నారట. అబ్బాయి—అంటే కాబోయే బావగారు లెక్కలులో ఎం. ఏ పాసయ్యారట. చాలా ఆస్తిపరులు, మర్యాదస్తులు— మాంచి పలుకుబడి గలవారు. అక్క, బావలకు ఆలస్యంగా సంతానం గల్గిందట. అంటే మీ అత్తా మామలు వృద్ధులన్నమాట. అజంతా దగ్గర నిన్ను చూచినప్పటినుంచి నిన్ను వారి కుటుంబంలో ఒకరిగా చేయాలని పిన్ని ఉబలాట పడిందట."

"మరి ఇంత ఆలస్యంగా వచ్చారేం"

"అమ్మకూడ అదేఅర్థమొచ్చే ప్రశ్నవేసిందిలే, పిన్నిభర్తకు జబ్బుచేసిందట. అంతేకాదు. అక్క, బావలను ఒప్పించటం, అందులోనూ ఉత్తరాలద్వారా చాలాకాలం బట్టింది."

"నాన్నగారి సంగతులు, మన సంగతులు ఎలా తెలుసుకున్నారు?"

"మనసుంటే మార్గంలంటూ పిన్ని, లీలపిన్ని లేదూ మీ లెక్చరర్—ఆమెద్వారా అన్నిసంగతులు కనుక్కున్నారట. నీకింకా ఏ సంబంధం నిశ్చయం కాలేదనిగూడ పిన్ని ఎప్పటికప్పుడు వ్రాసేదట ఆమెకు"

నిర్మల ఆలోచిస్తోంది. ఇది నెరవేరితే తను పిన్ని కెంతో కృతజ్ఞురాలు. తలిదండ్రులకెంతో ఆనందదాయకం. నిర్మలముఖంలో అలముకుంటున్న ఆనందరేఖల్ని గమనిస్తూ అంది వసంత:

"నీకోసమే ఎందుకు ప్రాకులాడుతున్నారో అని అమ్మ అనుమానపడింది. మరిటి! వాళ్ళమ్మాయికి చిన్నతనంలోనే పక్షవాతంవచ్చి చేయి, కాలు పడిపోయాయట. ఈ కుటుంబాన్నంతా ప్రేమతో లాలించి బాధ్యతాయుతంగా సంసారాన్ని దిద్దుకుపోగల సమర్థత, ఓపిక, ఆ శక్తి నీలో ఉన్నాయంటుంది పిన్ని—నీలాంటి అక్కను కల్గిన నేనెంతో అదృష్టవంతురాల్ని అక్కాయ్. ఐతే నీవు త్వరలో వెళ్ళిపోతావు" అంది వసంత గార్ధదికంగా.

పిన్నికి తనమీదున్న దృఢవిశ్వాసానికాశ్చర్య పడ్తూ అనుకుంది "తండ్రీ! ఆ విశ్వాసానికి తగ్గట్టుగా ప్రవర్తించి అందరి మన్నన లందేట్లు నాకు శక్తి దయచేయి" అని.

ప్రసాదరావుగారు కోరటంవల్ల పెళ్ళిచూపుల కొచ్చేవారు మరుసటిరోజున వస్తున్నారు. ఇల్లంతా సర్దారు. విరిగిపోబోతున్న గేటు సరిచేయబడింది. ఇంకా సామన్లు, అలంకరణలు, కుర్చీలు తెప్పించాలని చూచారు గానీ నిర్మల అందు కిష్టపడలేదు.

"మనకున్న వస్తువులతో ఉన్నదున్నట్లు చూడనివ్వండి. మన స్థితిగతులన్నీ పిన్నికితెలుసు. ఇందులో సిగ్గుపడవలసిన అవుసరం ఏముంది నాన్నా?"

ప్రసాద్‌గారు సాలోచనగా కూతురుమాట విని ఆ ప్రయత్నం విరమించుకున్నారు. నిర్మల నర్థం చేసుకోలేకపోవటంలో ఆశ్చర్యంలేదు. ఆమె సుగుణాలకు పుట్టినిల్లు.

ఎదురింటి, ప్రక్కింటి పిన్నిగార్లు, బామ్మలు, అత్తయ్యలు వచ్చారు. అనుకున్నసమయానికి రెండు కార్లలో పెళ్లికొడుకూ — వాళ్లూ వచ్చారు. నిర్మల ముస్తాబు పూర్తిచేసుకొని వంటగదిలో కూచుంది. అనిర్వచనీయానందంతో ఏదో భయంతో పరధ్యాన్నంగా కూచుంది. కార్ల శబ్దాలు ఆమె హృదయాన్ని ఉద్వేగపరిచినై. ఇంట్లో హడావిడి చూచి తనలో తాను చిరునవ్వు నవ్వుకుంటోంది.

"అక్కాయ్! బావ బావున్నాడుగానీ, ఆ కాలు లేనిఅమ్మాయి ఎంత చక్కగా ఉందో — చక్కగా తయారైందే.... అంతా సినిమాస్టారులా ఉంది" అని ఆయాసపడ్తూ చెప్పేసి రాము దొడ్డిగుమ్మంలోంచి మాయమైపోయాడు.

ఇది ప్రథమ నివేదికన్నమాట—నిర్మల తన కాబోయే భర్త నూహించుకుంటూ తన ఊహాసౌధంలో తన్మయురాలౌతోంది.

"అక్కాయ్! బావ బావున్నాడు. చాలా పొడవు. అదే లోటు. నీవు చెవులదగ్గరకన్నా రావేమో. ఎంత నిండైన విగ్రహమనుకున్నావూ? నొక్కులజుట్టు కాదుగానీ, చక్కగాఉంది క్రాఫింగు. కోటేరు లాంటిముక్కు, కనుబొమలు నల్లచీమలబారనుకో..." వసంత తన రిపోర్టునందించి హడావిడిగా వెళ్ళిపోయింది.

"అక్కాయ్! బావకు కాస్తయినా సిగ్గుగా లేదు. ఎంతో చనువుగా మాట్లాడుతున్నాడు రాముతో. ఏమన్నాడో తెలుసా—నిన్ను త్వరగా చూపాలిట—" వణిని పట్టుపరికిణీ రెపరెపలాడించుకుంటూ వెళ్ళిపోయింది.

నిర్మల పెదిమలు సంతోషంతో సన్నటి చిరునవ్వులతో మెలిదిరిగినై. హృదయం ఉద్వేగంతో లేస్తూ పడ్తూ ఉంది.

"రామ్మా నిర్మలా" అన్నపిలుపుతో ఉలిక్కి పడింది. లేచి నించుంది. కాళ్ళు తడబడుతుంటే పెద్దవాళ్ళతో కలసి హాల్లోకెళ్ళింది. నిర్మల రావటంతో వారిమాటలు కట్టుబడినై.

అందరూ మౌనం దాల్చారు. వాతావరణం గంభీరంగా ఉంది. తండ్రిప్రక్క కుర్చీలో కూర్చున్న వ్యక్తి బూట్లు, పాంటు అగుపిస్తున్నాయి. ఆ నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ తీయని కంఠం, అమృతాన్ని చిలికినట్లుగా నవ్వుతూ నిర్మలను పలుకరించింది "నిన్ను చూడటం ఇదే మొదలైనా నీ గురించి పిన్ని అన్ని విషయాలు చెప్పింది" కాలు పడిపోయిన అమ్మాయి అంది.

"జానమ్మా. ఎప్పట్నుంచో అనుకుంటున్నాము. ఇవ్వాల్టికి కలిసివచ్చింది" అంది అప్పుడే పిన్నిలాగా ఉన్న దాదాపు ఏభై సంవత్సరాల స్త్రీ.

నిర్మల చిరునవ్వుతో వారిద్దరివంక మార్చి మార్చి చూచింది. ఆమె వెంట్రుకలు యెత్తుగా మెడమీదచుట్టి గులాబీలతో అలంకరించుకుంది. చేతికి రిస్టువాచితప్ప మరే ఆభరణాలు లేవు. పెదిమలు యెప్పుడూ నవ్వుతున్నట్లు భ్రమకల్గిస్తూ వినేవారికి మరింతగా వినాలన్న కోర్కెను పుట్టిస్తోంది. ఆమె తీయటి కంఠం మనుష్యుల్ని యిట్టే ఆకర్షిస్తుంది. ఆమె లోచనాల్లో విలసిల్లే విభ్రమం కురిసే వెన్నెల నిర్మల హృదయాన్ని ఆనంద డోలికల్లో ఉద్రూత లూగించింది. ఆమె నిర్మలపై ప్రేమగా చూస్తోంది.

నిర్మల వెంటనే ఒక నిర్ధారణకు వచ్చింది. ఈమె జీవితం సుఖశాంతులతో ఆనందోత్సవాలతో వెల్లివిరిసేలా నా శక్తికొలది సహాయపడ్తాను. ఆమె పేరు మాలతి.

అందరూ మాటల్లోకి దిగారు. నిర్మల తెగించి కళ్లెత్తి అతన్ని చూచింది. వారి చూపులు కలిసినై. అలరు విలుకాని అనురాగవల్లరి ఆ క్షణంలో వారిరువురి హృదయాలను బంధించివేసింది. ఆమె హృదయం ఆనంద మధువు చిందించింది. రాగరంజితమైన ముఖాన్ని సిగ్గుతో వంచుకుంది.

"ఎంతటి ఠీవి? ఆ కళ్ళలోని మనస్థైర్యం, తొణికిసలాడే ప్రేమ వాళ్ళు గమనించలేకపోయారు." ఔను — ఆ ప్రేమతో పోటీపడగల మమత తన దగ్గరమాత్రం లభించగలదన్న భావోద్వేగంతోపాటు ఆమె హృదయం ఆనందతరంగాలపై తేలిపోతోంది. మరొకసారి—మరొకసారి ఆ కళ్ళలోకి చూడాలన్న కోర్కెను జయించలేక చూచింది. అతను తనవైపే చూస్తున్నాడు — ఈసారి చిరునవ్వు చిలికించాడు కూడా!

అతని పేరు ప్రకాష్. పెద్దలమాట వినాలి—వారి కిష్టమైన అమ్మాయిని చేబట్టితీరాలన్న భావం అతనిలో దృఢంగా నాటుకుపోయింది. తప్పనిసరి అన్నట్లుగా వచ్చాడు. నిర్మలను చూచి నిజంగా విచలితుడయ్యాడు. నిర్మల సుగుణాలతో పాటు అందగత్తె అనుకోలేదు. ఆమెను చూచినక్షణానే తనహృదయాన్నర్పించాడు. ఆమె చూపుల్లోని అమాయకత్వం, నైర్మల్యం అతకన్నాకర్షించినవి. ఆమె తన కళ్ళనొకసారి మెరిపించి తన్ను తన్మయుణ్ణి చేసింది.అతను చిరునవ్వునవ్వాడు—అది చూచిన నిర్మల పెదవిచివర చిరునవ్వు లాస్యం చేస్తోంది.

నిర్మల, మాలతి మాటాడుకుంటున్నారు. ప్రకాష్ స్వరం వినాలని నిర్మల ఉబలాట పడ్తోంది. కానీ అతన్ని పలుకరించేవాళ్లెవరూ లేరు. బహుశః అతని కదే బావున్నట్లుంది— నిర్మలను తనివితీర, భంగం కల్గకుండా చూడొచ్చు.

"అన్నయ్యా! నిర్మల గ్రూప్ మేథమేటిక్సా, ఫిజిక్సానట" అంది మాలతి.

"ఇంకేం—అందులోకూడ సరిపోయా మన్నమాట" ప్రకాష్ గంభీరమైన స్వరంలోంచి తొంగిచూచిన చిలిపితనం నిర్మలను ముగ్ధరాలిని చేసింది.

పెళ్ళివారెళ్ళిపోయారు. ఎండల్లో పెళ్ళి నిశ్చయం చేశారు.ఆ రాత్రంతా జరిగిపోయిన విషయాలను పదేపదే గుర్తుతెచ్చుకుని చర్చించుకుంటూ నిద్రపోయారు. నిర్మలకు వెంటనే నిద్రరాలేదు. ప్రకాష్ ముఖాన్ని ఆమె హృదయంలో చిత్రించుకుంటోంది. అతని మోహన రూపం ఆమె హృదయాన్నాక్రమించింది.

ఆ రాత్రి తల్లిదండ్రులు తృప్తిగా నిద్రపోయారు. పక్షంరోజులు యధావిధిగా గడచిపోయాయి. వసంతకోసం సంబంధాలుచూస్తున్న ప్రసాద్‌గారు, ఒకనాటి మధ్యాహ్నం ఓ నూతన వ్యక్తితో వచ్చారు.

అతనివల్ల తెలిసిన సంగతులివి. వేట్లపాలెంలో హైస్కూల్లో పనిచేస్తున్న టీచరు కింకా పెళ్ళి కాలేదు. ముసలి తండ్రిమాత్రం ఉన్నాడు. సుమారైన పెంకుటిల్లుంది. ఇక వేరే ఆస్తిలేదు.

"పిల్లవాడు మంచివాడు, యోగ్యుడు. అన్నీ తెలిసిన పిల్ల, ఇల్లు సర్దుకుపోగల సత్తా తెలిసినది కావాలని నాతో అన్నారు. మీరెండో అమ్మాయి అందుకు తగిన పిల్లని చెప్పారులెండి."

"ఎవరు చెప్పారు?" ప్రసాద్‌గారు ఆశ్చర్యంతో అన్నారు.

"రుక్మిణమ్మ"

"ఎవరామె?"

"అదేమిటండీ! మీ పెద్దమ్మాయికి కాబోయే భర్తకు పిన్నికదూ ఆవిడ?"

"ఓ....హో" అన్నారు ప్రసాద్‌గారు బుర్ర తిరిగిపోతుంటే.

ఈ రుక్మిణమ్మ హృదయం నవనీతం—పెళ్ళి కాని పిల్లలపాలిటి పెన్నిధి. అందరూ ఆమెలాంటి వారైతే.....!

జ్యూరీసభ్యుడు జడ్జీగారితో మొరపెట్టుకున్నాడు.

"అయ్యా నన్ను జూరీగా నియమించకండి! నాకు ఒక చెవి వినిపించదు!"

పాపం న్యాయమూర్తి అంతా విని ఇలా తీర్పిచ్చాడు.

"అయినా, మీరు జ్యూరీగా పనిచేయక తప్పదు. ఎందుకంటే ఈ న్యాయస్థానం తడవ కొక పక్షం వాదంమాత్రమే విన గల్గుతుంది."

మల్లయ్య (మద్రాసు.)

బంగారు పంజరం

"నిజంగా రుక్మిణమ్మగారే ఈ విషయం మీకు చెప్పివుంటే మా వసంతను తప్పక ఇస్తాను. ఎప్పుడు వెళ్ళమంటారు?" ప్రసాద్‌గారు ఆత్రంతో అన్నారు.

ప్రసాద్‌గారు వెళ్ళిరావటం—కొన్నాళ్ళకు తండ్రీ కొడుకు లొచ్చి వసంతను చూచి వెళ్ళటం యథా విధిగా జరిగిపోయినాయి. ఆ సమయంలో ఇంటిల్లిపాదీ పెళ్ళికబుర్లతో సతమతమయ్యారు. వారి కిక వేరేసంగతులే లేకపోయాయి. కమలమ్మకు యెక్కడాలేనంత హుషారు పుట్టుకొచ్చింది. పెళ్ళిపనులు మొదలెట్టటానికి వ్యవధి ఉన్నా దంపతు లిద్దరికీ అవే ఆలోచనలు.

ఒకే పందిట్లో ఒకే ముహూర్తాన రెండుపెళ్ళిళ్ళూ జరిగిపోవాలని ప్రసాద్‌గారు, కమలమ్మ హైదరాబాద్‌కు వ్రాశారు. వారు అందుకు వ్యతిరేకించ లేదు. ఇంకా ఒక నెలమాత్రం ఉంది.

ఆరోజు నలుగు రప్పచెల్లెండ్రు బావిదగ్గర కూర్చున్నారు. ఏవేవో కబుర్లుచెప్పుకుంటూ నవ్వుకుంటున్నారు. ఇంతలో నిర్మల తల్లి పిలవటంతో వెళ్ళిపోయింది.

వసంతనుద్దేశించి నళిని అంది: "పెద్దక్కయ్య కలవారింటి కోడలైందనీ, నీకా గీతలేదని దిగులు పడ్తావా అక్కాయ్?"

ఈ ప్రశ్నవేసిన నళినివైపు వసంత వింతగా చూచింది. ఆమె హృదయంలో ఇటువంటి ఆలోచనే రాలేదు. తనకున్న విద్య, అనుభవాలు ఎంతో అంతలోనే ఆమె తృప్తిచెందింది. అంత మేరలోనే ఆశాసౌధాలు నిర్మించుకుంటుంది. అసలు అక్కయ్యకు గలుగబోయే సంపదను, స్థితిని ఆలోచించే వ్యవధి ఏదీ?

"భలేప్రశ్న వేశావే. అసలు నే నిదంతా ఆలోచించటంలేదు. ఎవరి సంసారాల్లో వాళ్ళం విజయులం కావాలి. నేకోరేదంతే. మనలాటివారం ఆ స్థితి పొందినా ఇతరులను సంతోషపెట్టి మనం తృప్తిపడలేము. ఎన్నో త్యాగాలు చేయవలసిఉంటుంది. మనకు చేతకాదు. అక్కయ్యే దానికి తగింది

కొద్దిదూరంలో అరటిగెలలోని కాయల.

కోస్తున్న నిర్మల ఈ మాటలు శ్రద్ధతో విన్నది. వసంత మాటల్లో ఏంతో సత్యముంది. కానీ.... కానీ.... కొన్నిసార్లు మన మెంత శక్తివంచనలేకుండా సేవచేసి ఇతరులకోసం శ్రమపడినా వారికి తృప్తి ఉండదు. దాంతో మన కసంతృప్తి, ఆందోళన, ద్వేషం.... ఎన్నో కల్గుతాయి. "ఎవరి స్థితిగతు లెలాఉన్నా మా ఇద్దరికి కావలసిన సంసార సౌఖ్యం అనుగ్రహించు తండ్రీ" అని లోలోపల ప్రార్థించింది నిర్మల.

రవి పరుగెత్తుకుంటూ ఎవరిదో కారు వచ్చిందని చెప్పాడు. నిర్మల పిన్నేమో అనుకుని గబగబ వెళ్ళింది. పెరటిలో కొబ్బరికాయలు దింపిస్తున్న ప్రసాద్‌గారు అంగవస్త్రం నిండుగా కప్పుకుని బయటికి వెళ్ళారు.

దాదాపు నలభై సంవత్సరాల వయస్సుగల స్త్రీ, ఆమెవెంట మరొకతను వస్తున్నారు. ఇద్దరూ లావుగా ఉన్నారు. బహుశ: వారిద్దరూ భార్యాభర్తలై యుండాలనుకున్నారు. ఆమె తన స్థూల దేహాన్నతి కష్టంతో మెట్లెక్కుతూ అంది:

"ప్రసాద్‌గారిల్లిదేనా అమ్మాయ్?"

నిర్మల ఔనంటూ లోపలి కాహ్వానించింది. ఆమె భర్త భృకుటి ముడిచి చుట్టూ పరిశీలిస్తూ కూచున్నాడు. ఆమెకూడా నలుమూలలా చూస్తోంది. ఆమె వాలకం చూస్తుంటే ఏదో ప్రళయం సంభవించేదిలా ఉంది.

"నిర్మలంటే నువ్వేనా?" అంది గబుక్కున నిర్మలను చూస్తూ. కళ్ళతో పొడిచినట్లుగా చూస్తోందామె.

నిర్మల ఔనంది విస్తుపోతూ.

ఆమె ఇంకా తీక్షణంగా చూచింది. సర్దుకు కూచుంది. భర్తవైపు చూస్తూ "ఇదిగో, ఆ పిల్లేనట నిర్మల" అంది. వింతజంతువును చూచినట్లుగా చూచాడాయన. ఇదంతా గమనిస్తున్న కమలమ్మ కూతుర్ని పిలిచింది. నిర్మల బ్రతుకుజీవుడా అనుకుంటూ లోపలికెళ్ళి తలుపుచాటున నించుంది. అప్పటికే మిగతా ముగ్గురూ అక్కడ చేరే ఉన్నారు. నిర్మల గుండెల్ని చేతబట్టుకుని భయంగా నించుంది.

"ఎవరు మీరు? ఎవరికోసం వచ్చారండీ?" నెమ్మదిగా అడిగారు ప్రసాద్‌గారు.

"మీకోసమే. ఆ నిర్మలనేనా మా మేనల్లుని కిచ్చేది మీరు....."

ఆమె భర్తను చెప్పనివ్వలేదు—మధ్యలో అందుకుంది:

"ఆ రుక్మిణి మాకు తెలియకుండా వచ్చి అంతా చేసిపోయింది. ప్రకాష్ స్వయాన మా అన్నకొడుకు. మా అమ్మాయినివాడి కివ్వాలని, వాళ్ళు చేసుకోవాలని పుట్టినప్పట్నుంచి అనుకుంటున్నమాట. మరేమైందో ఇలా తిరిగింది గాలి. అంతా రుక్మిణీ మాయజేసి మా అన్నయ్యమీద మంత్రపునీళ్ళు జల్లింది. కాకపోతే స్వంత చెల్లికైనా చెప్పకుండా ఇంత రహస్యంగా ఎలా జరిపిస్తాడు...."

"ఇంతకూ మీరు చెప్పేదేమిటీ?" ప్రసాద్‌గారు విసుగు ద్యోతకమయ్యే కంఠంతో అన్నారు.

నిర్మల నవనాడులు కృంగిపోయినై. అప్రయత్నంగా గోడనానుకుని చతికిలబడింది. అమె ఆశాసౌధం కుప్పగా కూలిపోయినట్లైంది. ఆమె హృదయం కీడును శంకిస్తోంది. కమలమ్మ గుమ్మాని కానుకుని నించుంది శిలాప్రతిమలాగున.

"చెప్పేదేమిటండీ— ఈ పెళ్ళిజరగటానికి వీలు లేదు" అన్నాడాయన. ఆతని మాటల్లో పట్టు లేదు— మామూలుగా అన్నట్లుంది.

ప్రసాద్‌గారిక సహించలేకపోయారు. కోపం అవధులు దాటింది. కానీ తమాయించుకుని కాస్త ఉద్రేకంగానే అన్నారు: "ఎలా జరుగదు? అంతా నిశ్చయమైంది. ముహూర్తానికింకా ఇరవై రోజులన్నాలేవు. పిల్లనడిగారు, ఇస్తామన్నాము. అది మా తప్పుకాదు. మీరెళ్ళి వారితోనే అంతా మాట్లాడండి. ఆడపిల్లలుగలవాళ్ళం. ఏది వచ్చినా అటువేపునుంచే రావాలి"

"మా అన్నయ్య దగ్గరికెళ్ళేవచ్చాం. చెప్పలేదూ అసలు మా మాటే విన్పించుకోలేదు. మీ తాహతెంత— ఇల్లు చూస్తుంటేనే తెలుస్తోంది చిల్లిగవ్వకూడా లేనట్లు. ఏం చూచుకుని వియ్యమందుతారు?" ఆమె మాటలకు ప్రసాద్‌గారు తారాజువ్వలా లేచారు. "మీ రిక్కడనుంచి వెళ్ళిపొండి— అంతే— పిల్లనిచ్చేది మేము, పుచ్చుకునేది వాళ్ళు. మధ్య మీ రెవరు?" కూర్చున్నవారల్లా గబగబ లేచి బయటికెళ్ళిపోయారు.

ఇలా కాదనుకుం దామె. సామ, దాన, భేద, దండోపాయాల్లో ప్రస్తుతం—సౌమ్యంగానే పరిష్కరించాలి.

గుమ్మం నానుకుని నించున్న కమలమ్మగారి నుద్దేశిస్తూ అంది: "ఆడపిల్లలు గలవాళ్లం—అందరికీ ఈ బాధ ఉండేదే. స్వంత మేనల్లునికి పిల్లనిచ్చుకోవాలని ఎవరికుండదు చెప్పమ్మా. అందులో మా అమ్మాయికి బావ ఉన్నాడని అందరికీ తెలుసయ్యే—ఈ పెళ్లిజరక్కపోతే, పిల్లలో ఏమి



లోటు ఉండకపోతే స్వంత బావ ఎందుకు చేసు కోడు ? అంటారు— పెళ్ళి కావటం కష్టం. ఇది గ్రహించకుండా ఆగ్రహిస్తే ఏం లాభం" అందామె కన్నీళ్ళు తుడుచుకుంటూ.

కమలమ్మ స్తంభించిపోయి చూస్తోంది. ఆమె నోటంట మాట రాలేదు. ప్రసాద్‌గారు కోపా న్నణచుకుని లోపలి కొచ్చారు. "ఏమమ్మా—నేను చెబుతున్నా. ఈ పెళ్ళికి విఘ్నం చేయలేరు. అంతా భగవదేచ్ఛ—అంతే. మా మనస్సు నొప్పించి బాధ పెట్టి ఇష్టప్రకారం మాట్లాడేందు కొచ్చారు. నిజంగానే నొప్పించారు. ఇక మీరు వెళ్ళండి" అన్నారు ఆయాసపడుతూ.

ఆమె భోరున ఏడవటం మొదలెట్టింది. "వెళ్ళండి, వెళ్ళండి అంటూంటే అలా వింటూ కూచుంటారేం—" భర్త నుద్దేశించి అంది. ఆమె ఒళ్ళంతా కంపించిపోయేలా ఏడుస్తోంది. "పదండి పోదాం—మర్యాదస్తులు ఒప్పుకుంటారు, గ్రహిస్తా రనుకున్నాం గానీ— ఇలా ప్రవర్తిస్తా రనుకో లేదు. ఐనా ధనాని కాశపడి పిల్లనిస్తే అంతా నిరాశే కల్గుతుంది. మా వదినె మహంకాళి. ఆ కుంటిది ఆ ఇంటి శని—ఆ పిల్లా డెందుకూ పనికి రానివాడు—ఆ డబ్బంతా అన్యాయపు డబ్బు—ఆ ఇంటినిండా కన్నీళ్ళే—ఏం సుఖపడుతుందో చూస్తాగా" అంటూ గబగబ వెళ్ళిపోయింది.

అతను మాత్రం నెమ్మదిగా "మే మిలా రావటం ఎంతో తప్పని తెలుసు. కానీ ఏం చేయను. హిస్టీరియా మనిషి. ఒప్పుకోదు. అదన్న మాటలు పట్టించుకోకండి .... వస్తా .... క్షమించాలి."

ఆయన హడావిడిగా వెళ్ళిపోయాడు.

కారు కదిలిపోయి పది నిముషాలు దాటినా ఆ ఇంట్లో అందరూ మౌనముద్ర నవలంబించే ఉన్నారు. నోరెత్తటాని కెవళ్ళూ సాహసించలేక పోయారు. ఎంత రభసౌతుందో, ఇరుగుపొరుగు వారి కేమని సమాధానం చెప్పాలో ఆలోచిస్తున్నారు పెద్దలు. నిర్మలంగా ఉన్న నిర్మల మనస్సు అల్లకల్లోల మైంది. తెరచిన గుమ్మంవైపు పరధ్యాన్నంగా చూస్తోంది. ఆమె ముఖం చూచేందుకే భయపడుతున్నారు.

వసంత తెగించింది. "హమ్మయ్య! గాలివాన వెలిసింది. అక్కసంతా వెళ్ళబోసుకోటాని కొచ్చింది. పదండి భోంచేద్దాం. అమ్మా! వడ్డించవే."

"ఔను. ఆమె మాటలు నిజంకావు. నిజమైతే తన కూతుర్ని ఎలా ఇవ్వాలంటుంది—నిజంగా అక్కసే ...." సముదాయించుకున్నా రంతాను.

రవి లేడు. మిగతా ఇద్దరు బడినుంచి రాలేదు. ప్రసాద్‌గారు ఈ విషయం బయటికి పొంగ గూడదని కట్టుదిట్టం చేశారు. "ఎవరు? ఎందు కొచ్చారు—ఆమె ఏడుస్తోం దెందుకు అని అడగరటండీ .... ఎలా దాయగలం" అంది కమలమ్మ. "నిర్మలను చూచేందు కొచ్చింది. తన కూతురు జ్ఞాపకం వచ్చి అలా కంట—తడి పెట్టిం దనండి."

"కారెక్కుతూ భర్తను కేకలేసింది రమ్మనమని" అంది వసంత.

"ఇంకేం—అంత బహిర్గతంగా భర్తమీద కేక లేసే స్త్రీకి హిస్టీరియా ఉందని చెప్పండి .... నమ్మకపోతే వాళ్ళ ఖర్మ."

"మన ఇల్లు అందరి ఇళ్ళ కిమల్లే వీధిలోకి లేక పోవటం మంచిదైంది సుమండీ—లేకపోతే అందరూ మూగిపోయి—అంతా వినేసేవారు. "కమలమ్మ పెద్ద సత్యాన్ని బయటపెట్టింది. "ఔనౌను..."

ఎవరి దారిన వారు లోపలి కెళ్ళారు. నిర్మల బావిదగ్గరకెళ్ళి ముఖం కడుక్కుని జరిగిన సంఘటనపై తెరలు కప్పుతూ ఏ సమయంలోనైనా తన హృదయంలో అనురాగ రేఖల్ని సృష్టించే ప్రకాష్ వదనాన్ని తలుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళింది. (సశేషం)

మార్లిన్ మన్రో

23-వ పేజీ తరువాయి

వెడదా మనుకున్నాను. ఒక పత్రిక "సినిమా వదిలి వెళ్ళడం చాలా పొరపా" టని రాసింది. కాని నేను భయపడలేదు. అందుకనే ఇంత నిబ్బరంగా ఉండ గలిగాను.

సంస్థకీ వ్యక్తికీ పడదు. కళాకారులకు ఇదొక పెద్ద అవరోధం.

న్యూయార్కుకి ఒకరోజు పొద్దున ఎనిమిది గంటలకు వచ్చాను. విమానాశ్రయంలో ఎందరెందరో ఫొటోగ్రాఫర్‌లు వచ్చారు. అక్కడి నుంచి భోజనానికి వెళ్ళాను. భోజనం తర్వాత 'డెయిలీ న్యూస్' (అమెరికాలో కెల్లా పెద్ద సర్క్యులేషన్ ఉన్న దినపత్రిక) ఆఫీస్‌కి వెళ్ళాము. ఈ హడావిడి భరించడం చాలా కష్టం. ఇంకొక టేమిటంటే అడిగినవా రందరికీ వేరువేరు సమాధానాలు ఇద్దామని ప్రయత్నిస్తూ ఉంటాను. ఈ ప్రయత్నంతో నా కడుపు తిప్పేస్తుంది.

సినిమా పత్రికలలో వ్యాసాలు వ్రాయించుకుని నా పేరు పెట్టుకోవటం నా కిష్టంలేదు. ఎందుకంటే, నేను చిన్నప్పటినుంచీ సినిమా తారల వ్యాసాలు చదివి ప్రతి అక్షరమూ నిజమని నమ్మే దాన్ని.

నా ఆదాయం ఎంత ? ఏడు సంవత్సరాల కాంట్రాక్టుకి ఎనభై లక్షల డాలర్లు (సుమారు నాలుగు కోట్ల రూపాయలు) ఎక్కువగా కనిపించవచ్చు. కాని కేవలం డబ్బుకోసమే నేను తిరిగి హాలీవుడ్‌కి వెళ్ళటంలేదు. టెలివిజన్ కాక డ్రామాలలో కూడా వేస్తాను.

సెన్సార్‌ల మాటేమిటి ? అసలు ఈ సెన్సారులు కత్తిరించే బొమ్మలు లేకపోతే బాధ కాని, ఉంటే కాదు. అమ్మాయిలు అబ్బాయిలలా గెందుకుండాలి ?

టెరెన్స్ రాటిగాన్ రాసిన 'స్లీపింగ్ ప్రిన్స్' నాటకంలో సర్ లారెన్స్ ఒలివియర్‌తో వేసిన పాత్ర ఎటువంటిది ? నిజంగా నటించా లనుకున్నాను. మొదటిసారిగా పూర్తిగా నటి నయిపోయాను. కేవలం దేహ ప్రదర్శన మాత్రమే కాక నటనలో నైపుణ్యం చూపాలనుకున్నాను. నేను వేసిన 'సెవెన్ ఇయర్ ఇచ్' సినిమాలో నటన చాలా బాగా ఉందంటారు. ఇంకా బాగా నటించాలని నా ఆశ.

ఒకసారి ఒక టాక్సీ డ్రయివర్ అడిగాడు, "ఆ చెత్త సినిమా, 'రివర్ ఆఫ్ నో రిటర్న్' లో నిన్ను వేయించింది ఎవ" రని.

ఇతని ప్రశ్న సరియైనదే. ఇప్పు డయితే చవుకబారు సినిమాలలో వెయ్య'ను. నా మూడవ భర్త జో మిల్లర్ వ్రాసిన పుస్తకం 'మిస్ ఫిట్స్' ని సినిమాగా తీశారు. అందులో క్లార్క్ గేబల్‌తో వేశాను. నిజంగా నా కిదొక గౌరవం అనుకుంటాను.

హాలీవుడ్ వదిలి న్యూయార్క్‌కి వచ్చి, పెళ్ళి చేసుకుని, విడాకులు పుచ్చుకోవటంలో నా ఉద్దేశ్యం నాటకం ఆడకుండా నే నెటువంటి వ్యక్తినో తెలుసుకుని ఆ వ్యక్తిగా జీవించాలని. నేనుగా కాక మరెవరిగా జీవించగలను ? అందుకనే నాటకం ఆడలేక పోయాను. ఇంకా నాకోసం నేనే వెతుక్కుంటున్నాను. ★



సెవన్ ఇయార్ ఇచ చిత్రంలో
మారిలిన్ మన్రో
(ఫొటో: యం. జి. యం. వారిసౌజన్యంతో)

గగన కుసుమం

17 వ పేజీ తరువాయి

తనిఖీచేసి, పుస్తకాలు చేతుల్లోంచి లాక్కోరు. కాని, రాధ చాలా విచిత్రవ్యక్తిలా కన్పించిం దతనికి.

"నువ్వు తెచ్చిన పుస్తకాలన్నీ నేను చదవనివే. వరసగా ఒక్కొక్కటే చదివేసి ఇస్తాను. సినిమా పాటల పుస్తకాలేమైనా తెచ్చావా?" అని అడిగింది రాధ.

"లేదు" అన్నాడు భానుమూర్తి.

"లేదూ? ఊహూ—పోన్లే, నీ కొచ్చిన పాటలు నువ్వు రాసిపెట్టు. అప్పుడప్పుడు రికార్డులలో కొత్త సినిమా పాటలు వింటూఉంటాను. పత్రికలలో సినిమాల గురించి చదువుతూ ఉంటాను. ఈ ఊళ్లో ఓ డేరా హాలైనా లేదు" అంది చాలా విచారం ప్రకటిస్తూ రాధ.

"నీకు పాటలంటే చాలా ఇష్టంలా ఉంది. ఏమైనా పాడ్తావా?"

రాధ చిన్న చిరునవ్వు నవ్వుతూ, భానుమూర్తి వంక చూసింది. ఆ చూపు భానుమూర్తి మనసులో ఏదో తెలియని మార్పు తెచ్చింది. "ఏదో కొద్ది కొద్దిగా పాడగల్ను" అంది మెల్లగా రాధ.

ఇంతకుముందే బిందె తేవడానికి ఇంట్లోకి వెళ్ళిన సీతమ్మగారు, బిందె తెచ్చుకుని లోపల్నించి వచ్చింది. "పదవే రాధా! మళ్లీ వంట కాలస్యమైపోతుంది" అని చెరువుకి మంచినీళ్లకోసం రాధని బయల్దేరతీసింది. రాధ కూడా వెళ్ళడాని కుద్యుక్తురాలైంది.

"మరి ఒక పాట పాడి వినిపించవ్?" అని అడిగాడు మూర్తి.

"మధ్యాహ్నం వచ్చి పాడతానులే, బావా!" అంటూ రాధ, సీతమ్మగారి వెనకాల బయల్దేరింది. వెళ్లే ముందు, భానుమూర్తివైపు ఒకసారి సూటిగా చూసింది.

రాధ వెళ్ళిపోగానే అద్దంలో ఒకసారి తన మొహం చూసుకుని, "ఫరవాలేదు" అని తన రూపం గురించి తృప్తిపడ్డాడు. మూర్తి జుట్టు దువ్వేఉంది. బట్టలు బాగానే ఉన్నాయి. తనని చూసి, ఆమె 'మనిషి బాగు లేడు—'అని అనుకోడానికి ఏమాత్రం అవకాశంలేదు.

మధ్యాహ్నం రాధ మళ్లీ వచ్చింది. అమాయకంగా నవ్వుతూ, సరదాగా ఎన్నో కబుర్లు చెప్పింది. పాటలు పాడింది. భానుమూర్తి కాలేజీ గురించీ, చదువు గురించీ ఎన్నో ప్రశ్నలు వేసింది. భానుమూర్తిలో కూడా మామూలుకన్నా ఎక్కువ ఉత్సాహం ప్రవేశించింది. ఏవేవో కబుర్లూ, కథలూ ఉత్సాహంగా, రసవత్తరంగా చెప్ప నారంభించాడు. అతని మాటలకు రాధా, సీతమ్మగారూ తెగ నవ్వారు. 'బావ బలేగా మాట్లాడతాడని' రాధ పొగిడింది. రాధ తనని మెచ్చుకుంటూంటే భానుమూర్తి హృదయం పొంగిపోయింది.

మర్నాటినుంచి రాధ ముప్పొద్దులా సీతమ్మగారింట్లోనే గడపసాగింది. భానుమూర్తి పాటలు పాడేవాడు. రాధ అతన్ని మెచ్చుకొనేది. రాధ మాటలు వింటూంటే, అతను ఈ ప్రపంచాన్నే మరచేవాడు. అవి అతి—సాధారణ సంభాషణలే. మామూలు

విషయాల గురించి అందరూ అనుకునే మాటలే. కానీ, ఆ మాటలే రాధ నోటంట వింటూ, భానుమూర్తి పైమరచేవాడు. అతనికి రాధరూపం, రాధ మాటలూ, రాధ నవ్వులూ, ఆమె హావభావాలూ మనసులో శాశ్వతంగా ముద్రపడిపోయాయి. కాలేజీలో తను చూపిన అమ్మాయిల తీరు వేరూ, రాధ తీరు వేరూ. తను కాలేజీలో అమ్మాయిలకు దూరదూరంగా తిరిగేవాడు. వాళ్ళూ వీలైనంతగా మగపిల్లల్ని తప్పించుకు తిరిగేవారు. కాని, తన తోటి విద్యార్థులు వాళ్ళతోటి మాట్లాడాలని తహతహలాడేవారు. వారి ఆతృతలో ఉండే ఆంతర్యం భానుమూర్తి కిప్పు డర్థమైంది. రాధలాటి అమ్మాయిలు కాలేజీలో ఉన్నారో లేదో అతనికి తెలియదు. కాని, ఉంటేమాత్రం వాళ్ళ వెనకాల ప్రతి కాలేజీ కుర్రాడు తిరగటంలో ఎంతమాత్రం విశేషంలేదు!

రాధ సమక్షంలో నెలా పదిహేనురోజులు చాలా తొందరగా గడిచాయి. ఈ సమయంలో తనకు తెలియకుండానే భానుమూర్తి చాలా మారిపోయాడు. ఎప్పుడూ సరదాగా, హుషారుగా కాలం గడపాలి గాని, దిగులుగా, బరువుగా ఆలోచించకూడదనుకున్నాడు. ఏ విషయానికైనా ఇతరులేమనుకుంటారో అని జడిసేకన్నా, ఆ పనికాస్తా చేసేసి, వాళ్ళేమనుకున్నా, పట్టించుకోకుండా తిరగాలనుకున్నాడు. తను కూడా ఒక ప్రాముఖ్యతగల మనిషిననీ, రాధలాగ తనని మెచ్చుకునేవాళ్ళు కూడా ప్రపంచంలో ఉంటారని తెలుసుకొన్నాడు. ఒంటరిగా ఉన్నప్పుడు ఒకసారి గట్టిగా నవ్వుకున్నాడు. తనచుట్టూ ఉన్న మనుష్యులకన్నా, తను కొన్ని అంగుళాల ఎత్తు ఎదిగినట్లు భావించాడు.

ఈ నెలా పదిహేనురోజుల్లోనూ రాధను తను ఒక విషయం అడగాలనుకున్నాడు. అది 'రాధ తనని ప్రేమిస్తోందా? లేదా?' అన్న విషయం. ఎన్నోసారులు తనూ, రాధా కథల్లోనూ, సినిమాలలోనూ ప్రేమ గురించి మాట్లాడుకొన్నారు. అలాటి సమయంలో రాధ నీ ప్రశ్న అడుగుదామనుకునేవాడు. కాని, సూటిగా అడగలేకపోయేవాడు. ఆమె కళ్ళల్లోనూ, మాటల్లోనూ వ్యక్తమయ్యేదంతా తన మీద ప్రేమేననుకునేవాడు. ఆమె సాన్నిధ్యంలో తను పొందుతున్న ఆనందానికి తమ ఆంతర్యాలలోఉండే అనుబంధమే కారణమని ఊహించుకున్నాడు. 'నువ్వెంతో బాగా పాడతావు బావా!" అని తన కళ్ళల్లోకి నిదానంగా, సూటిగా చూసే ఆమె కాటుక—కళ్ళూ, కదిలే ఆమె లేత పెదవులూ, విశాలమైన ఆమె నుదిటిమీద మెరసే కుంకుమబొట్టూ, ఏవో సందేశాలు తన కందిస్తున్నట్లు అనిపించే దతనికి.

భానుమూర్తి మనసు ఒక్కసారిగా ఎదగనారంభించింది. తన పరిసరాలలోని సౌందర్యం అతను చక్కగా అకళింపు చేసుకున్నాడు. కృష్ణాపురం ఊరి చివర చెరువూ, ఆ చెరువుపక్కన కోవెలా, దూరంగా కన్పించే కొండలూ, పొలాలూ, పల్లెపడుచులూ, చిత్రాలన్నీ అతని పెన్సిలులోంచి పైకుబికి రాసాగాయి. ఆ బొమ్మలు చూసి రాధ ఎంతో మురిసిపోయింది. ఒకానొక సమయంలో రాధ బొమ్మ వెయ్యాలనిపించిం దతనికి. వేస్తే చాలా బాగా వచ్చింది. ఆ బొమ్మను చూసి, రాధ పొంగిపోయింది.

సెలవు లాఖరున తను ఆ ఊరినుంచి వెళ్ళిపోబోతూంటే, చిన్నవుచ్చుకున్న మొహంతో, తనకు వీడ్కోలిచ్చిన రాధ స్వరూపం భానుమూర్తి మనసులో ఎప్పటికీ కదలనని పీఠం వేసుకుంది. ఎప్పటికైనా రాధనే తను వివాహమాడాలని నిశ్చయించుకున్నాడు.

ఆ సంవత్సరం కాలేజీలో బి. ఎస్‌సీ. లో చేరిన భానుమూర్తి బొమ్మలు వెయ్యడంలోనూ, పాటలు పాడడంలోనూ ఎంతో ఉత్సాహం చూపించి, తోటి విద్యార్థులచేతేకాక, లెక్చరర్లచేత కూడా మన్ననలు పొందనారంభించాడు. ఆ సంవత్సరాంతాన, కాలేజీ వార్షికోత్సవంలో భానుమూర్తి కెన్నో ప్రైజులొచ్చాయి. గర్వంగా వాటి నందుకుంటూ, మనసులో ఈసారి సెలవులకి కృష్ణాపురం వెళ్ళినప్పుడు రాధకు తన బహుమతులన్నీ చూపించాలనుకున్నాడు.

కాని, భానుమూర్తి ఆ సెలవులలో తను అనుకున్నట్టు కృష్ణాపురం వెళ్ళలేకపోయాడు. తండ్రికి టైఫాయిడ్ రావటంవల్ల ఎక్కడికీ కదలలేకపోయాడు. ఆయనకు బాగా తగ్గేసరికి మళ్ళీ కాలేజీలే తెరిచారు. రెండురోజులైనా, పెత్తల్లి ఇంటికి వెళ్ళి గడుపుదామనుకున్నాడుగాని, వీలుపడలేదు. రాధ ఎలా ఉందో, ఏం చేస్తుందో అని ఆలోచిస్తూ, వివిధ భంగిమలలో ఆమె బొమ్మల్ని గీస్తూండేవాడు ఒక పుస్తకంలో.

బి. యస్‌సి. రెండో సంవత్సరంలో భానుమూర్తికి అనేకమంది స్నేహితులయ్యారు. అతనిలో మూడు ప్రత్యేకత లున్నాయి. పాటలు బాగా పాడతాడు. బొమ్మలు వేస్తాడు. మంచి 'పెరసనాలిటీ' గల యువకుడు. ఇవికాక— స్నేహితులకోసం డబ్బు బాగా ఖర్చు పెడతాడు. గంటల తరబడి సిగరెట్లు కాలుస్తూ ప్రేమ గురించి కబుర్లు చెప్తూ, ఆ నిషాలో కాలాన్నీ, విధ్యుక్తధర్మాన్నీ మర్చిపోయే స్నేహితులు అతనికి కొందరున్నారు.

అందరికన్నా అతనితో ఎక్కువగా స్నేహంగా తిరిగేది రంగారావు అనే యువకుడు. రంగారావు "లవ్" అనే సబ్జక్టు మెయిన్‌గానూ, ప్రేమపాటలూ, మాటలూ సబ్సిడియరీస్‌గానూ ఒక డిగ్రీకోర్సు ఏర్పాటు చెయ్యనందుకు యూనివర్శిటీవాళ్ళను ఎప్పుడూ నిందిస్తూంటాడు. అతని శాయశక్తులా 'లవ్' మీద రిసెర్చిచేసి, కొంత విజ్ఞానం సంపాదించాడు. అప్పుడప్పుడు హోస్టల్లో కుర్రాళ్ళను నలుగుర్ని పోగుజేసి, 'లవ్' అండ్ 'సైకాలజీ'మీద లెక్చర్లు దంచుతూంటాడు. అతను, ముందు కొన్నాళ్ళు 'లవ్' గురించి భానుమూర్తితో చర్చించిన తరువాత ఒకనాడు రెండు పెట్టెల సిగరెట్లూ, నాలుగు కప్పుల కాఫీ పూర్తిచేసి, భానుమూర్తి ఎవరినైనా ప్రేమించాడా? అన్న ప్రశ్న లేవతీశాడు.

ఆరోజు భానుమూర్తికి రాధ ఎందువల్లనో పదే పదే జ్ఞాపకం రావడంలో హృదయంలోని రహస్యం ఎవరితోనైనా చెప్పుకోవాలనిపించింది. రంగారావూ, తనూ—ఇద్దరే ఆ సమయంలో ఉండటంవల్ల, అతని ప్రేమగాథంతా అనుకోకుండానే భానుమూర్తి అతనితో చెప్పేశాడు. అంతా విని రంగారావు అతన్ని కొన్ని ప్రశ్నలు వేశాడు. "మీ ఇద్దరిమధ్యా 'లవ్ లెటర్సు' నడుస్తున్నాయా?" అని అడిగాడు.

"లేదు" అని జవాబిచ్చాడు భానుమూర్తి.

రంగారావు ఆశ్చర్యపడ్డాడు. "అదేమిట్రా? నువ్వింతగా ప్రేమిస్తున్న అమ్మాయితో నీకు ఉత్తర ప్రత్యుత్తరాలు లేకపోవడమేమిటీ? ఎన్నాళ్ళనుంచీ ఆగిపోయాయి!


"అసలు ప్రారంభమే కాలేదు."

ఈసారి రంగారావు మరీ ఆశ్చర్యపడ్డాడు. నవ్వగా పొడుగ్గా ఉండి, ఎప్పుడూ పైజామా, లాల్చీలు, ధరించే రంగారావు, భానుమూర్తి వ్యవహారం తన 'రిసెర్చి'కి చాలా ఉపకరిస్తుందని ఊహించాడు.

"అయితే లవ్‌లెటర్సు రాయకుండానే ఇంత గ్రంథం నడిపావన్నమాట!"

"అబ్బే! గ్రంథం ఏమీలేదు. ఊరికే ఆమెను ప్రేమించాననుకో."

"అదేలే! వ్యక్తిగతంగానే ప్రేమను తెలియపర్చావన్నమాట."



గగన కుసుమం

భానుమూర్తి కొద్దిసేపు ఆలోచించాడు. "నే నసలు నా ప్రేమను ఆమెకు తెలియపర్చనేలేదు" అన్నాడు.

"మరి?—ఆమే తన ప్రేమను నీకు వెల్లడించిందా?"

"అదీ లేదు" అన్నాడు భానుమూర్తి ఆలోచిస్తూ.

"అయితే మీ రిద్దరూ లోకాభిరామాయణం చెప్పుకుంటూ కాలం గడిపేవారా?"

"అలాగే అనుకోవచ్చు!"

రంగారావు చేతిలోని సిగరెట్టు పారేశాడు. కొంచెం కోపంగా, "అసలు ప్రేమ వ్యవహారంఅంటే ఏమిటో నీకు తెలుసా?" అని అడిగాడు, కొంత వెటకారం గొంతుకలో వ్యక్తపరుస్తూ.

"నిజంగా నాకు తెలియదు. నే నామెను మనస్ఫూర్తిగా ప్రేమించాను. అంతకుతప్ప నాకేం తెలియదు" అన్నాడు భానుమూర్తి తనవల్ల ఏదో లోపం జరిగిఉండవచ్చునని భయపడుతూ.

రంగారావుకి అతని అమాయకత్వం చూసేసరికి నవ్వు వచ్చింది. "ఒరేయ్! మీ కథాకారులతో వచ్చిన చిక్కే ఇదిరా. మీదంతా ఊహా ప్రణయమేరా. అసలా అమ్మాయి మనస్సెలాటిదో, ఆమె నిన్ను ప్రేమించిందో, లేదో కనుక్కోవద్దూ. అంత చలాకీ అమ్మాయితో ప్రేమ వ్యవహారం ఎంత సరదాగా ఉంటుందో తెలుసా" అంటూ, రంగారావు తన ప్రణయ అనుభవాలు కొన్ని వర్ణించి చెప్పాడు.

అవన్నీ విన్న భానుమూర్తి "నా కీ విషయాల్లో నీకున్న చొరవగానీ, అనుభవంగానీ లేవురా. పైగా, రాధ నలా చూస్తూ నేను అనుభవించే ఆనందం కన్నా, మించిన ఆనందం, ఆమె ప్రేమవల్ల కలుగుతుందని నాకు తోచలేదు. అయినా ఈసారి తప్పక ఆమె నడుగుతాను. అంతేకాదు; ఆమెను వివాహమాడి తీరతాను. ఆమెను తల్చుకుంటూంటేనే నే నింత ఆనందం పొందగల్గుతున్నప్పుడు, ఆమె నాదయితే ఇంకా నేను ఎంత ఆవేశం పొందుతానో!" అన్నాడు.

"అదే నేనూ అంటూన్నాను. ఇప్పటికైనా, నీ ఊహా ప్రణయం చాలించి, అసలు రంగంలోకి దిగు!" అని హెచ్చరించాడు రంగారావు.

ఆనాటినుంచి భానుమూర్తి ఎప్పుడు పరీక్షలయిపోయి సెలవలిస్తారా? ఎప్పుడు కృష్ణాపురంవెళ్ళి రాధ సాన్నిధ్యంలో వాలిపోదామా! అని ఎదురు చూడసాగాడు. ఈసారి తనూ, రాధా ఏకాంతంగా ఉన్నప్పుడు ఆమెతో తన ప్రేమ గురించి చెప్పాలి! అతని ఊహాపథంలో తను, రాధా—ఇద్దరూ చెరువు ఒడ్డున చెట్టుక్రింద నిర్జన ప్రదేశంలో కూచుని, సాయంకాలపు ప్రకృతి సౌందర్యం తిలకిస్తూ, తన్మయులైపోతామని అనుకునే దృశ్యం ఒకసారి మెలిగేది. మరొకసారి తను రాధను, ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని, ఏవో ప్రశ్న లడుగుతాడు; రాధ వాటికి కొంటెగా జవాబిస్తుంది. తను నవ్వుతాడు. ఆమెకూడా నవ్వుతుంది. త నంటాడు: "రాధా! నువ్వు వట్టి కొంటెపిల్లవి. నిన్ను పెళ్ళిచేసుకుని నీతో ఎలా వేగుతానో తెలియకుండాఉంది!" రాధకు కోపం వస్తుంది. "అయితే పోన్లె! నన్ను పెళ్ళే చేసుకోవద్దు!" అని

బుంగమూతి పెడుతుంది. తను ఆమెను ఎంతో బతిమాలి, చివరకు ఆమె కోపం పోగొట్టాడు. అప్పు డామె, "బావా! నువ్వెంత మంచివాడివి!" అంటుంది. తన హృదయం పరవశమౌతుంది. రాధకి మొగలిరేకు జడంటే చాలా ఇష్టం. తన పొడుగాటి జడనిండా మొగలిరేకులు పెట్టుకుని, కళ్ళకు కాటుక దిద్దుకొని, వోణీ వేసుకుని, చేతిలో ఏదో పళ్ళెం, ఆ పళ్ళెంలో కొన్ని ఫలహారాలతో, పరికిణీ కుచ్చెళ్ళు వయ్యారంగా కదుల్తూ, తన గదిలోకి వచ్చి, "ఇదిగో, కాలేజీ అబ్బాయిగారికి పల్లెటూరి ఫలహారం" అన్నప్పుడు తను ఆమెవైపు చూస్తూ, "చాలా బాగున్నాయి" అంటాడు. దాని కామె, "తినకుండానే రుచెలా తెలుస్తుంది?" అని అడుగుతుంది. "కొన్నిటిని చూస్తేనే అవి చాలా బావుంటాయని తెలుస్తాయి" అని ఆమె బుగ్గలవైపుచూపిస్తాడు. దాని కామె, పై పళ్ళతో కిందిపెదవి నొక్కి, కళ్ళెర్రచేస్తుంది. తను ఆమెచెయ్యి పట్టుకోబోతాడు. "అమ్మ అత్తయ్యా!" అని అరుస్తూ గదిలోంచి పారిపోతుంది. తను, కొంచెం భయపడతాడు. "ఏమిటే?" అంటుంది వంటిట్లోంచి పెత్తల్లి. కొంపతీసి తను చెయ్యిపట్టుకోబోయాడని చెప్తేస్తుందేమోనని తన గుండెలు జారిపోతాయి. కాని వంటిట్లోంచి. "ఫలహారం బావుందిట. బావ ఇంకొంచెం కావాలంటున్నాడు" అన్న రాధమాటలు వినిపిస్తాయి. తన గుండె కుదుట బడుతుంది. అంత కొంటెదనం, అంత మంచితనం రంగరించిన రాధ మనసు తనదనుకున్నప్పుడు ఏదో తెలియని ఆనందం పొందుతాడు భానుమూర్తి.

రాధను గురించి మధురమైన ఊహలు ఊహించుకుంటూ ఆ రెండో సంవత్సరం కాలంగడిపేశాడు భానుమూర్తి.

రంగారావు, సెలవుల్లో భానుమూర్తిని కృష్ణాపురం తప్పకవెళ్ళమనీ, రాధని వివాహం చేసుకునే ప్రయత్నం చెయ్యమనీ బలవంతం చేశాడు. భానుమూర్తి ఆ నిశ్చయంతోనే కృష్ణాపురం బయల్దేరాడు. తన మిత్రుడిని ఒక మంచి కార్యానికి ప్రోత్సహించాననే తృప్తిని రంగారావు పొంది, చాలా ఆనందించాడు.

ఆఏడు వేసవికాలపు సెలవుల్లో ఒకనాడు రోడ్డుమీద పచారుచేస్తున్న రంగారావుకి, పొట్టిగా వన్నగా, మొహంమీద స్ఫోటకంమచ్చలు కల్గి, వలిగిపోయిన లాల్చీ—పైజామాలతో, రేగిపోయినజుట్టుతో ఒక వ్యక్తి కన్పించాడు. అతన్ని చూసి రంగారావు కావలించుకున్నంత పనిచేశాడు. "ఒరేయ్! వెంకటీ! ఎప్పుడొచ్చావురా? ఎక్కడున్నావురా ఇన్నాళ్ళూ? ఎన్నాళ్ళయిందిరా మనం కలుసుకొని!" అని అతన్ని చూడడంలో తనకు గల్గిన ఆనందాన్ని ప్రకటించాడు. ఆ వ్యక్తి పేరు వెంకట్రావు! అతనూ రంగారావూ బాల్యస్నేహితులు. వెంకట్రావు గొప్పకవి! అతనన్నా, అతని కవిత్వమన్నా రంగారావుకి చాలా ఇష్టం. వెంకట్రావు మంచికవిత్వం చెప్తాడు గాని, అదృష్టం లేకపోవడంవల్ల పైకిరాలేదు. ఎప్పుడూ బెజవాడా, తెనాలి, నెల్లూరు, మద్రాసు మొదలైన ఊళ్ళుతిరుగుతూ, స్నేహితులవద్ద కాలక్షేపం చేస్తూంటాడు.

అతన్ని రంగారావు తనయింటికి తీసికెళ్ళి, స్నానం వగైరాలుచేయించి, తన బట్టలు కట్టుకోడానికిచ్చి, భోజనమయింతరువాత అతనితో బాతాఖాని ఆరంభించాడు. కళ విషయంలోనూ, సాహిత్య విషయంలోనూ రంగారావుకి వెంకట్రావు గురువు. వెంకట్రావుకి ఎన్నో సంస్కృతకావ్యాలూ, తెలుగు కావ్యాలూ కంఠతా వచ్చు. అతనివి మధురమైన భావాలు. అతని ఆలోచనకూడా చాలా సూక్ష్మంగా ఉంటుంది. విమర్శ చాలాబాగా చేస్తాడు. రంగారావు భానుమూర్తి విషయం అతనితో చెప్పాడు. రాత్రిపూట, ఆరుబయట వెన్నెలలో డాబామీద ఇద్దరూ సిగరెట్లు కాలుస్తూ కూర్చున్నారు. దూరాన సముద్రపు హోరు వినిపిస్తోంది. రంగారావు చెప్పిన దంతా వెంకట్రావు విన్నాడు.

"ఒరేయ్, రంగా! ఒక విషయంలో నువ్వు పొరబడ్డావురా" అన్నాడు వెంకట్రావు మెల్లిగా ఆలోచిస్తూ. రంగారావదేమిటో చెప్పమన్నాడు.

"భానుమూర్తి రాధను ప్రేమిస్తున్నాడని నే ననుకోను. కేవలం ఆమె సౌందర్యం అతనిలో ఒక చైతన్యం తీసుకొచ్చింది. ఆమె నొక సౌందర్య దేవతగా అతను ఆరాధించాడు. ఆమెతో పరిచయం ఏర్పడినదగ్గర్నుంచీ, అతని మనస్సు మామూలు లోకంలోనుండి ఉన్నతస్థాయికి వెళ్ళి, సౌందర్య లోకంలో విహరించసాగిందని నే నూహిస్తున్నాను. ఆ సౌందర్యాన్ని అలా నిలుపుకోగలిగినంతకాలం, అత నొక ఉత్తమ కళాకారుడు! ఆ స్థాయిలో వ్యక్తిగత భావాలకూ, ఆవేశాలకూ, మోహాలకూ తావులేదు. వాటి కతీతమైన స్థితి అది! కళాకారుడికి, సౌందర్యసృష్టిలో కలిగే ఆనందం భౌతిక అనుభవంలో ఎప్పటికీ లభించదు. పైగా భౌతికానందంమీదకు అతనిదృష్టి ఎప్పుడు మళ్ళుతుందో అప్పు డతని సౌందర్యసృష్టి ఆగిపోతుంది. నువ్వు అతన్ని ఉన్నతస్థాయిలోంచి, క్రిందకు లాగడానికి ప్రయత్నించావు. తగిన మనోబలంలేని యువకుడవడంవల్ల నువ్వు చెప్పినదే నిజమనుకొన్నాడు".

రంగారావు మెల్లిగా ఆలోచిస్తూ, "అయితే, రాధ సాహచర్యంవల్ల అతని కళ అభివృద్ధి చెందదంటావా?"

"చెందుతుందని, ఖచ్చితంగా చెప్పలేము. కాని, భౌతికంగా రాధయొక్క ప్రభావం వేరు. ఆమె సౌందర్యం వేరు!"

"ఇంతకీ రాధని పెళ్ళాడడంవల్ల భానుమూర్తి కళాభివృద్ధి జరగదంటావా?" అని అడిగాడు రంగారావు తన ఊహ తప్పో ఒప్పో తేల్చుకుందామని.

"జీవితం నువ్వనుకున్నంత సులభం కాదురా రంగా!" అని మెల్లిగా అన్నాడు వెంకట్రావు. రంగారావు మాటాడకుండా ఊరుకొన్నాడు. ఒక్కొక్కప్పుడు వెంకట్రావు మాటలు అతని కర్థంకావు. వెంకట్రావుకి కళన్నా, సౌందర్యమన్నా అతి సున్నితమైన, పవిత్రమైన భావాలున్నాయి. వాటికి ఎదురు చెప్పి, ఎవరూ అతనితోవాదించలేరు. పైగా తీవ్రంగా ఆలోచిస్తేనే కాని అతను మాట్లాడడు. రంగారావు, భానుమూర్తి భవిష్యత్తు ఎలా ఉంటుందో చూసిన తరువాత, మళ్ళీ అతని విషయం వెంకట్రావు దగ్గర ఎత్తవచ్చుననుకున్నాడు.

భానుమూర్తి ఆ ఏడు సెలవుల్లో కృష్ణాపురం వెళ్ళాడేకాని, అక్కడ ఎక్కువరోజు లుండలేక

గగన కుసుమం

పోయాడు. కారణమేమంటే, ఆ ఊరు వెళ్ళగానే అతని కొక విషాదవార్త తెలిసింది. రాధపెళ్ళి ఆరు నెలల క్రిందే జరిగిపోయింది. ఆమె అత్తవారింటికి వెంటనే వెళ్ళిపోయింది. ఆమె దురదృష్టంవల్ల, అత్తవారింట్లో చాలా కష్టాలు ప్రారంభమయ్యాయి. వాటిని భరించలేక కొద్దిరోజుల క్రితమే ఆమె ఆత్మహత్యచేసుకుంది. ఈ విషయం తెలిశాక, రెండు మూడురోజులకన్నా ఎక్కువ ఆ ఊళ్లో ఉండలేక పోయాడు భానుమూర్తి.

* * *

పదేళ్లతరువాత రంగారావు భానుమూర్తిని హైదరాబాదులో అకస్మాత్తుగా కలుసుకున్నాడు. అక్కడ ఏదో మందులకంపెనీలో సేల్సుమాన్‌గా పనిచేస్తున్నానని చెప్పాడు. ముందు టిప్‌టాప్‌గా డ్రెస్సు, చేతిలో బ్యాగ్‌తో అతన్ని చూసి రంగారావు ఆశ్చర్యపడ్డాడు. భానుమూర్తి రంగారావుని తన ఇంటికి తీసికెళ్ళాడు. నారాయణగూడాలో చిన్న ఇల్లు. బాగానే ఉంది. భానుమూర్తికి ముగ్గురు పిల్లలు. మందులగురించీ, మందులకంపెనీ గురించీ ఒక గంటసేపు భానుమూర్తి నోటంట లెక్చరు విన్నాక, రంగారావుకి—ఇతను తన స్నేహితుడైన భానుమూర్తేనా? లేక మరొక వ్యక్తా? అనిపించింది. ఆ కళాభిరుచీ, పాటలూ, బొమ్మలూ, అవన్నీ ఏమయ్యాయి? అనిపించింది. వాటి ప్రస్తావనే అతని మాటల్లో లేదు. రంగారావుకి ఇక ఎక్కువసేపు మందుల గురించి వినబుద్ధిగాక మళ్లీ కలుస్తానని చెప్పి భానుమూర్తిదగ్గర సెలవుతీసుకొని వెళ్లిపోయాడు.

రంగారావు వెళ్లిపోయాక భానుమూర్తి ఒక్కడూ హాల్లో కూచుని ఏదో ఆలోచించసాగాడు. ఇంతలో అతని భార్య, చేతిలో ఒక పుస్తకంతో హాల్లోకి వచ్చింది. ఆమె పొట్టిగా, లావుగా ఉంటుంది. సుమారు పాతికేళ్ల వయసు. ఆమె వస్తూనే "ఏమండీ, మీ పెట్టెంతా పిల్లలు పాడుచేస్తున్నారు. ఇదిగో ఈ బొమ్మల పుస్తకం, పెట్టె అడుగునుంచి బయటికి తీసి చింపెయ్యబోతూంటే నేను లాక్కున్నాను, ఇది మీకు ముఖ్యమైనదేమోనని." అని తన చేతిలోని పుస్తకాన్నతని కిచ్చింది.

అది, భానుమూర్తి రాధ చిత్రాలన్నీ వేసిన పుస్తకం. దాన్ని ఒకసారి తిరగేసి చూశాడు. అతని భార్య, "బొమ్మలు చాలా బావున్నాయి. ఎవరు వేశారండీ అవి?" అని అడిగింది.

"ఊ..... ఇవా? ...... ఒక స్నేహితుడు వేశాడులే" అన్నాడు.

"అన్నిటికీ క్రింద భా. మూ. అని ఉందేమండీ ?"

"అదా...... అతని పేరూ భానుమూర్తేలే!! ఇప్పుడు అతను లేడు" అన్నాడు భానుమూర్తి ఎటో చూస్తూ.

ఇంతలో వంటింట్లో ఏదో చప్పుడైతే భానుమూర్తి భార్య పిల్లలమీద విసుక్కుంటూ లోపలికెళ్లింది. భానుమూర్తి బొమ్మల పుస్తకాన్ని మడిచి జేబులో పెట్టుకున్నాడు. ★



పద్మశ్రీ వారి 'సిరి సంపదలు' చిత్రంలో నాగేశ్వరరావు, సావిత్రి.

చిత్రసమీక్ష

పద్మశ్రీ వారి 'సిరిసంపదలు'

నిర్మాణం: పి. వెంకటేశ్వర్లు; దర్శకత్వం: పి. పుల్లయ్య; సంగీతం: వేణు; నటీనటులు: నాగేశ్వరరావు, నాగయ్య, రేలంగి, గుమ్మడి, చలం, రమణారెడ్డి, రాజనాల, సావిత్రి, కాంతకుమారి, సూర్యకాంతం, గిరిజ, వాసంతి, బాలసరస్వతి.

కొందరికి ప్రతిష్ఠ అన్నా పరువు అన్నా అపార్థమైన నమ్మకం ఉంటుంది. అది సిరిసంపదలున్న వేళల్లో రాణిస్తుంది. కాలంకర్మం కాని సమయాన బెడిసి కొడుతుంది. నాయుడు, తన తండ్రిని తన బావ తూలనాడి తిరగదోసి చంపేశాడనే బాధతో తన చెల్లెలు పార్వతి కుటుంబంతో తెగతెంపులు చేసుకుంటాడు. తన ముగ్గురి బిడ్డలూ మూడు రత్నాలనీ, పార్వతి కొడుక్కు తన కుమార్తె పద్మను ఇవ్వననీ ప్రకటిస్తాడు. అయితేనేం పార్వతి కొడుకు ప్రసాద్ పెరిగి పెద్దవాడై సిరిసంపదలకు నాథుడై, పద్మను ప్రేమించడం జరుగుతుంది. ఈ లోగా నాయుడు అహంకారం సిరిసంపదలకు దూరమై బాగా చితికిపోతుంది. నాయుడు, స్వామిద్రోహి గరటయ్య మోసంవల్ల అన్నీ పోగొట్టుకుంటాడు. కాని మేనల్లుడు ప్రసాద్ ఈ రెండు సంసారాల అనుబంధాలు తెలివితేటలతో ఎదుర్కొని సరిదిద్ది 'మరదలుపిల్లల' నాదుకుని కథ సుఖాంతంచేసి పద్మను పెళ్లి చేసుకుంటాడు.

దురహంకారం, దర్పం చెడ్డవనే నీతిని జనరంజకంగా చెప్పే ఈ కథలో అందుకు అనువైన ఉపకథలు, ఇతర హాస్యపాత్రలూ, పాటలూ ఉన్నాయి. "పార్వతి"గా కాంతకుమారి, ఇతరత్రా బలహీనంగాఉన్న కొన్ని సన్నివేశాలను సైతం నేర్పుగా నటించి విభాయించింది. నాయుడు ఆస్తి, కేసు వేయడానికి కారణభూతుడుగా 'రాజనాల, అతని కుమారుడూ, నాయుడి రెండో కుమార్తెను ప్రేమించినవాడిగా 'చలం' అవకాశమున్నంతలోనే రాణించారు. రమణారెడ్డి స్వామిద్రోహి గరటయ్యగా, అతని భార్యగా సూర్యకాంతం, వారి కుమారరత్నంగా (ఆనంద్) రేలంగి ప్రేక్షకులకు హాస్యాన్ని అందించారు. బాలసరస్వతి, అల్లు రామలింగయ్య, డా॥ శివరామకృష్ణయ్యలు వాళ్లకు సాయపడ్డారు. సూర్యకాంతం నటన ప్రత్యేకంగా పేర్కొనదగ్గది. వాస్తవానికి చిత్రంలోని కీలకమైన మలుపులూ, చిత్రగమనం ఇంకా కొంచెం బలంగా, చిక్కగా రూపొందించి ఉంటే బాగుండేదేమో ననిపిస్తుంది. నాయకిగా సావిత్రి, నాయకునిగా నాగేశ్వరరావు పాత్రోచితంగా నటించారు. గుమ్మడి నటన గంభీరంగానూ, ఉన్నంతసేపులోనే నాగయ్య నటన ఉత్తమంగానూ ఉన్నాయి. వాసంతి పాత్రతోపాటు, గిరిజ పాత్రకు కూడా చిత్రంలో అవకాశాలు లేకపోడం ఒకటి బాగా అగుపిస్తుంది. మొత్తంమీద తొలి భాగంలోకన్నా మలిభాగంలో సామాన్య ప్రేక్షకుని ఆకట్టుకోగల సన్నివేశాలు, ఊపు ఉన్నాయి. పాటలన్నింటిలోనూ రెండుమూడు పాటలు పాప్యులర్ కాగల అవకాశాలున్నాయి. మొదటి సగం ఒకరకం ప్రేక్షకులకు నచ్చితే, రెండో సగం వేరొక రకం ప్రేక్షకులకు నచ్చుతుంది. కనుక మొత్తంమీద చిత్రానికి మంచి విజయందక్కుతుంది

—క్రిష్ణానంద్.

గమనిక

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు పంపే రచనలు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక పేరమాత్రమే పంపాలి. వ్యక్తుల పేర్లు వ్రాయవద్దని మనవి

చిత్రమోదము

9-వ పేజీ తరువాయి

ఒకాయన సినిమా తియ్యాలని తెగఉబలాటపడి, కిందా మీదా పడి, ఆఖరికి ఎట్లాగయితేనేం—మొదలెట్టాడు. అతని ఉద్దేశం ఏమిటీ—తానేదో ప్రారంభించి, ఒక పాట రికార్డుచేసి, ఒక సెట్టు మీద షూటింగు చేసేస్తే, ఇంక అక్కడినుంచి డిస్ట్రిబ్యూటర్లు కావలసినంత డబ్బు గుమ్మరించేస్తారని! ఒక సెట్టు వేశాడు. అదీ ఏమిటీ—పెద్ద తారలు రాని సెట్టు. వాళ్ళొస్తే మళ్లీ వాళ్లకు డబ్బివ్వాలిగా. అందుకని ఏదో పదిమంది కనబడేలా చిన్న సీను ఒకటి రాయించుకుని, దాంట్లోనే నవ్వూ, ఏడుపూ ఇరికించాడు. ఆ సీనులో వచ్చేవాళ్లంతా చిన్నతారలే సన్నమాట. ఏదోవిధంగా తంటాలుపడి, ఒక పాట రికార్డు చేశాడు. ఆ పాట కూడా పూర్తిగా లేదు. ఏంచేతంటే, కవి సగం డబ్బే తీసుకుని, సగం పాటే రాశాడు. మిగతా డబ్బిస్తేనే కాని మిగతాది రాయనన్నాడు. డిస్ట్రిబ్యూటర్లు ఇవ్వగానే ఇస్తానన్నాడు నిర్మాత. ఐతే అప్పుడే రాస్తానన్నాడు కవి. ఇంకేం చెయ్యటం? ఉన్న ఆ పల్లవీ, చరణంలోని సగమూ 'రికార్డు' కానిచ్చాడు. సరి! పది నిమిషాలపాటు నడిచే ఆ సీనూ, పల్లవిన్నర పాటా పట్టుకుని, ఆ నిర్మాతగారు డిస్ట్రిబ్యూటర్లకోసం తిరిగాడు, ఊరూరా తిరిగాడు. డిస్ట్రిబ్యూటరు దొరక్కపోయినా పార్టీఏనా దొరుకుతుందేమోనని ట్రైచేశాడు. ఏమేనా అంటే, తన పాట వినమన్నాడు, ఆ సీను చూడమన్నాడు. ఎవరికీ ఇష్టంలేకపోయింది. ఆఖరికి విసిగిపోయి, మిగతా సినిమాలు తీస్తున్న నిర్మాతలును ఈపాటా, సీనూ కొనుక్కుని వాళ్ల చిత్రాల్లో ఇరికించుకోమన్నాడు. అదీ కుదరలేదు. ఆవిధంగా ఆ నిర్మాత, ఆ రెండింటినీ బజార్లో వేసుకుని—కుళ్లిపోయిన కూరగాయలమ్మే మనిషల్లే—ఎదురుచూడసాగారు. ఇట్లా జరగ్గా—కొన్నాళ్లకో డిస్ట్రిబ్యూటు తగిలాడు. ఆ డిస్ట్రిబ్యూటరు ఏమిటీ — కొత్తగా సంస్థ లేవదీశాడు. చాలామందిని, పిక్చర్లు యిమ్మని అడిగాడు. ఎందుకనో వాళ్లివ్వలేదు. ఈ డిస్ట్రిబ్యూటరుకు చిత్రం కావాలి—ఆ నిర్మాతకు డిస్ట్రిబ్యూటరు కావాలి. ఇకనేం—ఇద్దరికీ ఒకరి కొకరు తారసిల్లి—బిజినెస్ మాట్లాడేసుకున్నారు.

"మీ పిచ్చరు నే తీసుకుంటాను. అది సగం పాటని ఎవరన్నారు? మీరు చెబుతేనే నాకు తెలిసింది. ఐనా—ఇంకో గమ్మత్తు చేదాం. హీరో ఈ పాట పాడుకుంటూ ఉంటాడు ...." అన్నాడు డిస్ట్రిబ్యూటరు.

"ఆడగొంతుకదా .... హీ .... రో ...." అని నసిగాడు నిర్మాత.

"ఆల్ రైట్, హీరోయిన్నే పాడుతుంది. ఊరికే ఆడగొంతులో మగాడు పాడితే నావల్టీ వస్తుందని చెప్పాను. మీ యిష్టప్రకారమే కానీండి. అట్లా ఆవిధంగా ఆమె పాడుతూవుంటే, విలన్ సడన్‌గా వస్తాడు. ఎక్కడ?—సరిగ్గా—మన పాట ఎక్కడయిందో అక్కడ! వచ్చేసరికి ఆవిడగారు పాటే



[illegible]



గౌతమి ప్రొడక్షన్స్ వారి "మహామంత్రి తిమ్మరుసు"లో దేవిక.

...మ్మ, అవున్ని చూసి పరుగెత్తి పారిపోతుంది. ఇటు వంటి ఐడియా గనక మనం పెట్టాం అంటే— సత్యజిత్‌రాయ్ లాంటివాడు గుండె కొట్టుకోవలసిందే! ఎట్లావుంది ?"

చిత్రమోదము

"బావుందిగానీ—బాగున్న పాట అట్లా మధ్యలో ఐపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమో !"



జూపిటర్ వారి "వాల్మీకి"లో రాజసులోచన, రామారావు.

"నావల్లి అంకే! నావల్లి అంటే నిరుత్సాహమేం మరి! అహా.... చెబుతున్నాను. ఇదొక ఐడియగా ఇచ్చాను. ఇంకా ఇమ్మన్నా ఇస్తాను. — నాకేం అభ్యంతరంలేదు."

"సరేలెండి. ముందు మనం ఎగ్రిమెంటు పూర్తిచేసుకుందాం. ఐన తర్వాత, మీరు డబ్బిస్తే— నేను జోరుగా—రబ్బరు సాగించినట్లు సాగిస్తాను" అన్నాడు నిర్మాత. ఇద్దరూ నాలుగు గంటలసేపు బల్లలు చరుచుకుని, కుస్తీలు పట్టి—లేచి, కూచుని, కిందపడి, దొర్లి—మధ్యలో కాఫీలూ, సిగరెట్లూ తాగి నిర్ణయాని కొచ్చారు.

"చిత్రానికి ఏంపేరు పెడదాం ?" అన్నాడు డిస్ట్రిబ్యూటరు—నిర్ణయం ఐనవెంటనే.

"పెడదాంలెండి. ఇప్పట్నుంచి ఎందుకు— మరో నాలుగు రోజుల్లో విడుదల చేస్తామనగా పెడదాం. అదో సస్పెన్సు"

"ఏడిసినట్టుంది. అప్పుడెందుకంట పేరు?— బిడ్డ పుట్టగానే పేరుపెడతామా— వాడుపెరిగి పెద్దవాడయి, మరో నాలుగయిదు నెలల్లో కను మూస్తాడనగా పెడతామా— నామకరణం ముందే జరగాలి. అదీ నా ఉద్దేశం"

"పోనీ అట్లాగే చేదాంలెండి. "కష్టే ఫలే" అనిపెడదాం అని నా ఉద్దేశం" అన్నాడు నిర్మాత.

"ఏడిసినట్టుంది. మాస్ కేం తెలుస్తుందండీ అర్థం? 'ఫలే' అన్నశబ్దం పలకటమే వాళ్ళకు రాదు. 'కష్టం ఫలించును' అనిపెట్టినా చిరాకే, పోనీండి.... 'సుఖం ఫలించదు' అంటే?.... బాగానే ఉంటుందిగానీ, ఈ 'ఫ' అన్న అక్షరంఉందే అది డేంజరు. క్లాస్‌కు అర్థం అవుతుందిగాని, మాస్‌కు కాదు."

"సరే, 'శ్రమజీవనం' అందామా?"

"ఏడిసినట్టుంది. ఏదో ప్రోపగాండా పిక్చరను కుంటారు. పైగా 'శ్రమ' అన్న శబ్దం..."

"అయ్యా— ఇంక మీ ఇష్టం. మనం ఇప్పుడు దీనికోసం తగులాడుకోటం సబబుగాలేదు. అందుకే చిత్రం పూర్తి కానివ్వండి అంటున్నాడు. అప్పు డైతే.. కథఅంతా మనకు కరతలామలకం ఐఉం టుంది— ఏదో ఒకటి తడతుంది.."

"నోనో— ఇవాళ పేరుపెట్టి— రేపు ప్రకటన వెయ్యాలండీ మహాప్రభూ! దానికోసమే నా పీడువు. అంతేగాని పేరుకోసంకాదు.... వన్ మినిట్.... ఆఁ! సాంగులో మొదటిలైను ఏమిటి?"

"నను చూచి నవ్వింది చందమామా...."

"వెరిగుడ్! ఇది పెడదామండి. పైగా, ఈ సాంగునే ఎండింగ్‌లో రిపీట్‌చేద్దాం. టైటిలుకి సరిపోతుంది. ఏమంటారు?" అని అడిగాడు, డిస్ట్రిబ్యూటరు. అతని పోరుపడలేక— "సరే కానీండి" అని నిర్మాత ఒప్పుకున్నాడు.

"వన్ మినిట్.... ఇంకో బ్రిలియంట్ ఐడియా! నను చూచి నవ్వింది చందమామా అనికాకుండా 'నను చూచి నవ్వింది' అని పెడదాం. ఏమిటో ఎవ రికీ తెలీదు, సస్పెన్సు. దానికితోడు ప్రతీవాడూ, 'నన్ను చూసె నవ్వింది' అని తమాషాగా పొంగిపోతారు. ఎట్లా ఉంది?" అన్నాడు డిస్ట్రిబ్యూటరు, తన అఖండమైన తెలివి 'తేట' ఈవిధంగా తేరినందుకు.

చిత్రమోదము

"బావుంది"

"జీనియస్‌నంటే. ఈ పాశాన హాలీవుడ్ వెళ్ళితే అమాంతంగా వాటేసుకుంటారు. కానీం ఏం చేస్తాం?— మా పిచ్చిరోటి ఒప్పుకున్నానే— అద్దినం!" అని విచారించాడు.

"సరే, విచారించకండి గాని— డబ్బివ్వండిమరి మొదలెడదాం" అన్నాడు నిర్మాత. ఇక అక్కడి నుంచి, డిస్ట్రిబ్యూటరే ప్రొడ్యూసరు. అంతా అతని ఇష్టమే. నిర్మాతకేంలేదు. కొన్నాళ్ళకు ఏం చేశాడంటే, షూట్‌చేసిన సీనూ, ఆ పాటాకూడ లాగేస్తానన్నాడు. అసలికథకు అతకలేదన్నాడు.

నిర్మాత దేనికీ ఏమీమాట్లాడలేదు. సగం పిక్చరు ఐంది. అక్కడినుంచీ ఇద్దరిమధ్యా వచ్చి గిడ్డి భగ్గున మండసాగింది. ఇద్దరూ జుట్టూ జుట్టూ పట్టుకుని కోర్టులమ్మట పడ్డారు. అదేం తేల్తుందో, ఏమో! విన్నారా— ఇవీచిక్కులు. మనం మూడొంతులు లాగేస్తే, అప్పుడింక అతను అంతగా మాట్లాడలేడు. ఏమంటారు?" అన్నాను. నాకథ బాగున్నట్టు అనిపించింది— వాళ్ళు ఒప్పుకున్నారు. ఈ పదిమందినీ చేరదీసి, వాళ్ళచేత సరిసమానంగా డబ్బు పెట్టించి— నేనునిర్మాతగా వ్యవహరించి — మద్రాసువెళ్ళి చిత్రం తీయటానికి ఏర్పాట్లు మొదలెట్టాం. మందచేరితే మతానికి చేటన్నట్టు— వీళ్ళంతా అక్కడచేరినానా రభసా చేశారు. ప్రతివాడూ ప్రతివిషయంలోనూ కలిపించుకోవటమే. ఎవరు ఎరిగున్నవాళ్ళని వాళ్ళు రికమెండ్ చెయ్యటం, దాంతో వాళ్ళల్లో వాళ్ళకు పడకపోవటం— ఇటువంటి గొడవలన్నీ వచ్చాయి. ఐనా, నేను చేసిన మంచిపనేమిటంటే— ఫలానాకు వేషం ఇచ్చాను. పైగా, నాకు అసిస్టెంటు. ఏదో చేదామనీ, బాగాతీద్దామనీ ప్రతిదర్శకునికీ వున్నట్టే నాకూవుండేది. కాని ఏంలాభం? నా ప్రక్కనున్న గ్రూపులు ఒప్పుకునేవికావు. ఏదోడబ్బు పెట్టారు. చవకలో తీసిపారేద్దామని, చిన్నచిన్న సెట్లు అవీ వేసుకుని, కొత్తవాళ్లను పెట్టుకుని తొందర్లో చిత్రం పూర్తిచేశాము. వెంటనే ప్రివ్యూకూడా వేశాము. చూసిన వాళ్లల్లో చాలామంది 'క్లాస్ పిక్చరు' అని భయపెట్టారు. కొందరు 'మాస్‌పిక్చరు' అన్నారు. 'అటూఇటూ కాకుండావుంది' అని మరి కొందరన్నారు.

ఏదిఏమైనా పిక్చరు విడుదలైంది. మొదటి వారం ఒకమాదిరిగా ఆడింది. రెండోవారంనుంచి, కదల్లేదు. మాపదిమందివెళ్ళి, తోస్తాంఅనికూడా అన్నారు— కదిలేదయితే తోస్తే కదుల్తుందేమో గాని— కదలని పర్వతాన్ని తోసి ఏంప్రయోజనం! రెండోవారంలో తీసేస్తానని డిస్ట్రిబ్యూటరు పట్టుపట్టాడు. థియేటర్లవాళ్ళుకూడా తీసేయమన్నారు. పన్నెండు, పదమూడు రోజులుఆడి, 'గోవిందా' అని మాచిత్రం ఇంటికివచ్చేసింది. బాక్సు — ఆఫీసుకొచ్చేసింది. (అదే బాక్సాఫీసు చిత్రమంటే) ఈ చిత్రం ఐపోయిన తర్వాతనేను ఇంక మద్రాసులో వుండలేదు. ఈ దర్శకత్వంతో మనం లాభంలేదని నిర్ణయించుకొన్నాను. అసలు ఏదేనికీ నేను మరి సినిమా ఫీల్డులో ఉండరాదని నిశ్చయించుకున్నాను.

విన్నారా! ఇదంతా నా తప్పని మాత్రం మీరు అనుకోవద్దు. అందరూ ఎవరి యిష్టం వచ్చినట్టు వాళ్ళు కలిగించుకొంటే ఇట్లాగే తయారవుతాయి చిత్రాలూ. ఎంతో అవస్థపడి రక్తం ధారపోసి రెండు చిత్రాలు తీస్తే రెండూ ఇంటికి వెళ్ళిపోయాయి. నేను ఇంటికి వచ్చేశాను. ఇది నా రెండో చిత్రం యొక్క అనుభవం—టూకీగా చెప్పదమ్మైనది" అన్నాడు మహాశయుడు. (సశేషం)



సారథి స్టూడియోస్ 'ఆత్మబంధువు' చిత్రంలో గిరిజ, రామారావు.



కౌసల్య ప్రొడక్షన్స్ మువ్వా— వేసా సెట్టుమీద రంజనాల, కాంతారావు, రాజశ్రీల విని చూస్తున్న దర్శకుడు అమంచర్ల శేషగిరిరావు. ఫోటో: నాగ.

మనమూ-మన దేహస్థితి

11-వ పేజీ తరువాయి

ఏర్పడ్డప్పుడు. ఈ పరిస్థితిని ఇంగ్లీషులో సిర్రోసిస్ (Cirrhosis) అంటారు. సిర్రోసిస్ అంటే, ఒక అంగంలో నైసర్గికములయిన ధాతువులు జీర్ణించి, దానిస్థానంలో పీచుధాతువు (fibrous tissue) ఏర్పడడం. అప్పుడు అంగం మృదుత్వమును కోలుపోయి ఇలకరుచుకుపోతుంది. అలా ఇలకరుచుకుపోయినప్పుడు ఆ అంగమధ్యంలో ఉన్న నాళములు మూసుకుపోతవి. నరములకు ఒత్తిడి ఏర్పడి, ముంగు బాధ, తరవాత 'స్పర్శనాశనం' ఏర్పడుతుంది. సిర్రోసిస్ సాధారణంగా లివర్ లోనే ఏర్పడుతుంది. కాని, ఇతర అంగములలోనూ ఏర్పడవచ్చును. సిర్రోసిస్ ఏర్పడడానికి చాలా కారణములు ఉన్నవి. వాటిని సందర్భం వచ్చినప్పుడు వివరిస్తాను. ప్రేగులలో జీర్ణమయిన ఆహార సారములు ఇలియం అనే చిన్న ప్రేగునుండి పోర్టల్ వెయిను అనే రక్తనాళ విశేషంలోకిపోయి, దాని ద్వారా లివరులోకి పోతవని ఇదివరకే తెలుసుకున్నాము. లివరులో సిర్రోసిస్ ఏర్పడ్డప్పుడు, లివరు భాగములు ఇల కరచుకుని పోర్టల్ వెయిన్ మూసుకుపోతుంది. అప్పుడు పోర్టల్ వెయిన్‌గోడకు ఒత్తిడి ఏర్పడి, అది చిట్లి, రక్తంలో వుండే ద్రవములు ఉదర భాగములలోకి పోతవి. ఈ స్థితిని జలోదరం అంటారు. ఇంగ్లీషులో ఏస్సైటిస్ (Ascitis) అంటారు. పోర్టల్ వెయిన్ లివరు దాటిన తరవాత వక్షమునకు క్రింద ఉండే శరీర భాగములనుండి హృదయమును చేరే పెద్ద వెయిను (Inferior vena cava) లో కలుస్తుంది. ప్రేగులనుండీ, ఉదరకుడ్యములనుండీ బయలుదేరే కొన్ని వెయినులు వలగా ఏర్పడతవి. లివరు సిర్రోసిస్‌లో పోర్టల్ వెయినుకు ఆటంకం ఏర్పడ్డప్పుడు, ఈ వెయినులవల్ల ఉబ్బుతుంది. జలోదరంతర్వాత పరిస్థితి. జలోదరం కామెర్లు లివరు జబ్బులలో చరమ ఫలితములు. నాభిచుట్టూ వెయినులు ఉబ్బడము. లివరు వ్యాధిని సూచిస్తుంది. ఈ స్థితిలో తగిన చికిత్సచేస్తే కొందరిలోనయినా, ప్రాణాపాయం లేకుండా కాపాడవచ్చును. కనీసం వ్యాధి ముదరకుండా చూడవచ్చును. మనదేశంలో పిల్లలలోనూ, పెద్దలలోనూ కూడా కడుపులో బల్ల కట్టడం సాధారణంగా సంభవించే వ్యాధి. ఉదర భాగములలో కేన్సరు ఏర్పడ్డప్పుడు, నాభిచుట్టూవుండే వెయినులు ఉబ్బుతవి. శరీరం క్రిందిభాగములనుండి వచ్చే పెద్ద వెయినుకు ఆటంకం కలిగినప్పుడూ నాభి చుట్టూవుండే వెయినులు ఉబ్బుతవి. ఈ మూడు పరిస్థితులూ దుర్నివార్యములూ, ప్రాణాంతకములూ అయిన పరిస్థితులే. కాని, వీటిని త్వరగా గమనించినప్పుడు ఎంతో కొంత మేలు చేయడానికి వీలుంటుంది.

పోర్టలు వెయినుకుగాని, శరీరం క్రిందిభాగముల నుంచి పోయే పెద్ద వెయినుకుగాని ఆటంకం కలిగినప్పుడు ఉదరకుహరంలో నీరు చేరుతుంది. అప్పుడు పొట్ట ఉబ్బుతుంది. ఆ పొట్ట కుండలాగా రెండు వైపులా సమానంగా ఉంటుంది. (సశేషం)

నికి అయిదారు క్రోసుల దూరంలో ఉన్న వెంక టేశ్వరపురం. రంగనాయకు డెంతగా యథార్థం కప్పిపుచ్చినా వా రిద్దరు అతిరహస్యంగా ఎక్కడికో పారిపోతున్నారని బోయీ లనుమానించారు. అయితే వా రుభయులు ఎంతో సన్నిహితులయి ఉండవచ్చు నని ఊహించుకొన్నారు. ఇనుమిక్కిలిగా ప్రతిఫలం ముట్టజెప్పిన తరవాత బోయీ లెవరు మరి వారి రహస్య విషయమే తలపెట్టలేదు! ఎంతో భయ భక్తులతో నమస్కరించి సెలవు తీసుకుని తిరిగి వెంకటేశ్వరపురంవైపు వెళ్ళిపోయారు.

హేమసుందరీ రంగనాయకులు ప్రత్యేకంగా కుదుర్చుకొన్న చిన్న పడవలో వేరొక మారుమూల రేవులో కావేరీ నది దాటి శ్రీరంగ నగరంలో ప్రవేశించి ఒక పక్షంరోజులపాటు ఒక సత్రంలో తలదాచుకొన్నారు. ఆ తరవాత నగర మధ్యంలో ఒక చిన్న భవంతి బాడుగకు తీసుకొని దానిలో ప్రవే శించారు. దోసిళ్ళకొద్దీ సొమ్ము గుమ్మరించడంతో క్రమక్రమంగా అది వారి స్వగృహమే అయింది! రంగనాయకుడు చాలా పసితనంలో తల్లిదండ్రు లతో కలిసి శ్రీరంగ క్షేత్రం సందర్శించాడు. అంతే గాని అటుపిమ్మట అతడెన్నడు ఆ పుణ్యక్షేత్రమే చూడలేదు. అల్లంత దూరంలో ఆకాశంలో బాల భాస్కరుని కిరణాలలో తళతళ లాడుతున్న శ్రీ రంగ నాథుని దేవాలయాల శిఖరాల కాంచన కలశాలవైపు చూడగానే అతని శరీరం సంతోష పారవశ్యంతో పుల కించింది. ఆ నగరంలో ఏడు ప్రాకారాలలోను, ఎటు వైపు చూచినా ఏపుగా పెరిగిన పూలతోటలే! తాంబూలవల్లిక లల్లిబిల్లిగా అల్లుకొన్న పోకలతో, నారికేళాలతో, వేర్వేరు ఫలవృక్షాలతో నిండిన ఉద్యానవనాలే! చుట్టూరా ఒక చిన్న తోటయినా లేని భవంతి ఏది అతని కా నగర మధ్యంలో ఎక్కడ కానరాలేదు. పట్టణం శివార్లలో మాత్రమే అక్కడక్కడ కొన్ని పూరిళ్ళు కనిపించాయి.

నాలుగవ ప్రాకారాని కానుకొన్న రాజవీధి కెడమ వైపున ఉన్న గున్నమావి తోటలో నిర్మించిన నూతన గృహంలో అడుగుపెట్టిన తరువాత రంగనాయకుని కెంతో సంతృప్తి కలిగింది. వీధి గుమ్మంలో నిలబడగానే అతని కనతి దూరంలో శ్రీరంగేశుని దేవాలయ శిఖరంపై గల స్వర్ణ కలశం వికసించబోతున్న బంగారు తామర విరివలె తరళించింది. లోపలికి వెళ్ళగానే హేమసుందరి విశాల విలోచనయుగళం చిరునవ్వు తళతళలతో పలకరించింది!

స్వామి నా మొర ఆలకించి ఉండకపోతే హేమతో కలిసి ఏ అవాంతరము లేకుండా నే నిక్కడికి రాగలనా? త్వరలోనే ఇంతటి చక్కని నివాస గృహం సాధించుకో గలనా? సత్రాలే గాని ఊరు పేరు తెలియని నావంటి పరదేశికి ఇంత చక్కని ఇల్లెక్కడ దొరుకు తుంది? తిరుమలరెడ్డి, తలవరి, దండనాయకుడు ఏకీభవించి పగ సాధించాలని ఎంతగా ప్రయ త్నించినా సరే! ఇక నా తలవెంట్రుకయినా వాడదు! శ్రీ రంగేశుని క్రీగంటిచూపు పడినతరవాత ఎటు వంటి రాజాధిరాజు లయినా సరే, నన్నేమి చెయ్యలేరు!

రంగనాయకుని తలపోత లావిధంగా విజృంభిం చాయి. ఇంతకుమును పెన్నడు స్వామి యెడల

విశాలనేత్రాలు

8వ పేజీ తరువాయి

అతని కంతటి భక్తి, ప్రపత్తి కలగలేదు! అంతే కాదు! శ్రీరంగనాథుని మాటే అత డెన్నడు తల పెట్టలేదు! పొద్దస్తమానము పాము గరిడీలే అతని ఆరాధ్య దైవతాలు! అయితే అకస్మాత్తుగా రంగ నాథుని యెడల అతని కంతటి భక్తి కలగడాని కింకొక గట్టి కారణం లేకపోలేదు. హేమసుంద రితో కలిసి రెండుమూడు రోజులలోనే శ్రీరంగం పారిపోయి తీరాలని మొట్టమొదట రంగనాయకు డాలోచించుకొన్నాడు. నిచుళాపురంలో మరిఒక క్షణమయినా కాలక్షేపం చెయ్యడాని కతని కేమాత్రము మనస్కరించలేదు! కాని ఎటు చూచినా అడుగడుగునా అటంకాలే! చేతిలో చిల్లిగవ్వయినా లేదు! పోనీ అనుకుంటే ఆదుకొని సాయపడేవా రెవ్వరు కనబడలేదు! తండ్రికి జడిసి గోపాలయ్య ఇటీవల తన ఇంటివైపే రావడం మానుకొన్నాడు. ఆ నిస్సహాయ స్థితిలో రంగనాథ స్వామిని మనసారా సంస్మరించుకొని తన కోరిక నిర్విఘ్నంగా నెరవేరిన పక్షంలో పైడి కమదోయి, బంగారు తిలకము కానుకలుగా సమర్పించుకోగలనని అత డావేశ గద్గదస్వరంతో మొక్కుకొన్నాడు.

"నిన్ను ఎవరు పుట్టించారు? 8 ఏళ్ల రాజా నడిగాడు మాష్టారు. వాడు తెల్ల మొహ మేశాడు కాని 4 సం॥ల వాడి చెల్లెలు "దేవుడు" అని చెప్పేసింది. "ఔను... నే పుట్టి 8 సం॥లు ఐతే మర్చిపోనా? అది మొన్నే పుట్టింది. దాని కా జ్ఞాపకం ఉంది.

ప్రభాత్ కుమార్ (తుని)

శ్రీరంగంలో నూతన గృహంలో ప్రవేశించిన తరవాత అయిదారు రోజులలో తన సుఖ వసతి కనువయిన సౌకర్యాలొకటొకటే జాగ్రత్తగా అమర్చుకొన్నాడు. తిరుమలరెడ్డి భవంతిలో చేజిక్కిం చుకొన్న ధనరాశితో అధమపక్షం ఒక సంవత్సరం వరకయినా ఏవిధమయిన చీకుచింత లేకుండా హాయిగా కాలుమీద కాలువేసుకుని కాలక్షేపం చెయ్యవచ్చునని అనుకొన్నాడు. అయితే ఒక్క ఆందోళన మాత్రం అప్పుడప్పుడతనిని వెంటా డించడం మానలేదు! నాకాలు కీలూడిన రెడ్డి తన్నెలాగయినా వెతికించి పగ తీర్చుకోక మానడు! అకస్మాత్తుగా ఎప్పుడే ఆపద మీద విరుచుకు పడ గలదో ఎవరు చెప్పగలరు? కనక తన ఆనుపాను లెవ్వరికీ తెలియకుండా బాగా గుట్టుగా కాలక్షేపం చెయ్యాలని నిశ్చయించుకొన్నాడు. అందుచేత తమ ఇద్దరికీ సంబంధించిన యథార్థ విషయా లే ఇరుగుపొరుగువారికి తెలియనీయలేదు. అంత కాదు. ధనుర్దాసని తన కింకొక మారుపేరు పెట్టు కొన్నాడు. విలువిద్యలో అలవడిన నైపుణివల్ల అది తన కన్నివిధాల బాగా సరిపోయినదని సంతృప్తిపడ్డాడు. గిరజాలు బాగా పొట్టిగా మలుచుకొన్నాడు. చిన్న బవిరి గడ్డం పెంచుకొన్నాడు! హేమసుందరికి హేమాంబ అని ఇంకొక కొత్తపేరు అలంక రించాడు. నిచుళాపురంనించి శ్రీరంగానికి వచ్చి పోయే తీర్థప్రజవల్ల తన వాస్తవ స్థితి ఎప్పటి కయినా బయటపడక పోదని మొట్టమొదట కొంచెం భయపడ్డాడు. కాని కొంతకాలంపాట యినా గుట్టుగా కాలక్షేపం చెయ్యవచ్చునని సమా ధానపడ్డాడు. తన దగ్గిర పుష్కలంగా సొమ్ము ఉన్నా వేషభాషలలో పటాటోపం తగ్గించి కేవలం సామాన్య సంసారిలా నటించాడు. అంతేకాదు. ఏడాది గడిచిన తరువాత, తన జీవితయాత్ర కవసర మయిన సొమ్ముకోసం ఇప్పటినుంచి బాగా జాగ్రత్తపడాలని నిర్ణయించుకొన్నాడు. దానికోసం స్వామి దేవాలయంలో తన చేతనయిన వృత్తి ఏదయినా చేపట్టక తప్పదని నిశ్చయించుకొన్నాడు.

శ్రీరంగంలో తెల్లవారుజాము మొదలుకొని ఇంచుమించుగా అర్ధరాత్రి వరకు స్వామి కనేక విధాలయిన మహోత్సవాలు, కైంకర్యాలు జరు గుతూ ఉంటాయి. మల్లవిద్యా విశారదు లనేకులు ఉత్సవాలలో, ఊరేగింపులలో తమ తమ చాతుర్యా లతో శ్రీ రంగేశుని సేవించుకొంటున్నారు. దేవా లయ ధర్మకర్త కొద్దిగానో, గొప్పగానో ముట్ట జెప్పిన ప్రతి ఫలితాలతో తమ తమ కుటుంబాలు పోషించుకొంటున్నారు. పిల్లలతో, పాపలతో కల కల లాడుతున్నారు! తనకా విధమయిన సేవావ కాశమే లభిస్తే మరి అంతకన్న కోరుకోవలసిన దేది లేదని రంగనాయకు డువ్విళ్ళూరిపోయాడు. ఆనాడే అపరాహ్ణవేళ దేవాలయ ధర్మకర్త నొక మారు సందర్శించాలని నిర్ణయించుకొన్నాడు. హేమసుందరి కూడా ఆ ఆలోచన మంచిదే అని అంగీకరించి ప్రోత్సహించింది. అయితే అట్టే ఆలస్యం కాకుండా త్వరగా తిరిగి రావాలని కోరింది. సరే అని రంగనాయకుడు ధర్మకర్త భవంతివైపు సాగి పోయాడు. కాని ఆనా డతని దర్శనం లభించ లేదు.

అలా గలాగ నాలుగయిదు రోజులు గడచిపోయాయి. ఆ మరునాడు ఎంతసేపటికీ రంగనాయకుడు తిరిగి రాలేదు. హేమసుందరి అతనికోసం నిరీక్షిస్తూ వీధి గుమ్మంలో నిలుచున్నది. దరిదరిగా ఒక జాము రాత్రి గడిచింది. అల్లంత దూరంలో స్వామి ఊరే గింపులో మంగళ తూర్యాల కోలాహలం మిన్నందు కొంటున్నది. దేవాలయ ప్రాకారాలమీద, గోపు రాలమీద అమర్చిన కర్పూర దీపికలు వరుసగా పాలిన వెలుగుపిట్టలు రెక్కలు రెపరెప లాడిస్తు న్నట్టు తరళించాయి! చెట్ల కొమ్మల్లో ఉండి ఉండి బుల్లి పక్షులు కీచు కీచుమన్న సవ్వడి చె రేగింది. శ్రీరంగం చేరిన తరవాత వారం పది రోజుల వరకు హేమసుందరి అంతకుమును పెన్నడు కని విని ఎరగనంతటి అపూర్వ సౌఖ్య

విశాల నేత్రాలు

చవిచూచింది. కాని రంగనాయకుడు ఎక్కడి కయినా వెళ్లినప్పుడు మాత్రం తిరిగి వచ్చేదాకా దుర్భరమయిన ఒంటరితనంతో అలమటించింది. క్రమక్రమంగా నగరవాసు లందరు తమ తమ పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకొంటున్నారు. కాని రంగనాయకుడు ఎంతసేపటికి ఇంటికి తిరిగి రాలేదు.

హేమసుందరికి ప్రాణం విసిగింది. ఇక వేచి ఉండడంవల్ల ప్రయోజనం లేదని నిశ్చయించి వీధి తలుపులు బిగించి లోపలికి వెళ్లిపోవాలని అనుకొన్నది. ఉసూరుమని నిట్టూర్చి ఇంకొక్కసారి వీధి మళుపు పరిశీలించింది. కనుచూపు మేరలో రంగనాయకుని ఆకారం గోచరించింది. వెను వెంటనే ఆమె రుసరుస లాడుతూ పడక గదిలోకి వెళ్ళి తల కట్టుకుని పడుకొన్నది. సావడిలో హేమ కనబడకపోయేసరికి రంగనాయకుడు కొంచెం కంగారుపడి పడక గదిలో ప్రవేశించాడు. ఆమె ధోరణి పసికట్టి అనుకొన్నంత త్వరగా ధర్మకర్త దర్శనం కాలేదనీ, కనకనే తన రాక ఆలస్యమయిందనీ చెప్పి మన్నించవలసినదని బతిమాలుకొన్నాడు. మరి కొంతసేపటికి హేమసుందరి దుప్పటీ ముసుగు కొంచెం తొలగించి కొంటెతనం మేళవించిన కోపంతో అతనివైపు చూసి రుసరుస లాడింది :

'ఏమో! మీమాట లెవరు నమ్మగలరు? నిజంగా ధర్మకర్త దర్శనానికే ఇంత ఆలస్యం అయిందా? ఒకవేళ స్వామి ఊరేగింపులో వేశ్యామణుల నృత్యా లేమయినా తిలకిస్తున్నారేమోనని అనుకొన్నాను. అవునా? కాదా? నిజం చెప్పండి!'

హేమసుందరి కంఠస్వరంలో గద్గదిక తొణికిసలాడింది. రంగనాయకుడు కలకల నవ్వి తటాలున ఆమె పక్కన జేర్చుకొని మునివేళ్లతో ముంగురులు సవరించి 'నిజమే హేమా! ధర్మకర్త దర్శనం కోసమే ఇంత ఆలస్యం అయింది. ఎంతసేపు పడిగాపులు పడి కూర్చున్నా వీలు చిక్కలేదు. సరే గాని నీవంటి చక్కని చుక్క లభించినప్పుడు నాకింకొకరివైపు కన్నెత్తి చూడవలసినంత అవసరం ఏమి వచ్చింది?' అన్నాడు.

హేమసుందరి తటాలున అతని గాఢాశ్లేష బంధనంలోనుండి తప్పించుకొన్నది :

'చాల్లెండి! మీ మాయమాటలు! వేశ్యల వెంట కాళ్లా వేళ్లా పడి తిరుగుతున్నవా రందరు అందగత్తెలయిన భార్యలు లేనివారేనా ఏమిటి?'

రంగనాయకుడు, ఆమె ప్రశ్న కేవిధంగాను సమాధానం చెప్పక చిన్న చిరునవ్వు చిలకరించి 'సరే గాని ఈవేళ నీకొక వింత కానుకలు చూపిస్తున్నాను. ఇవిగో!' అన్నాడు. అదేమి టన్నట్టు హేమసుందరి బొమముడి విరిచింది. రంగనాయకుడు దీపకాంతిలో తళతళ లాడుతున్న ఆమె విశాలనేత్రాలొక క్షణకాలం పరిశీలించి అంగీలో భద్రపరచిన రెండు బంగారు విశాల విలోచనాలు, పాడుగాటి పైడి తిలకము పైకెత్తి పట్టుకొన్నాడు :

'ఇవేమిటే వింతనగలు ! ఇవి ఎందుకు చేయించారు.? ఎవరికోసం పురమాయించారు ?'

హేమసుందరి ఎంతో ఆశ్చర్యపడింది.

'మనమిద్దరము ఇక్కడికి క్షేమంగా చేరుకుంటే సరిగ్గా నీకళ్లంతేసి పైడికనుదోయి, నీ శ్రీ చూర్ణ తిలకం వంటి బంగారు బొట్టు స్వామి కర్పిస్తానని మొక్కుకొన్నాను. కొంచెం మంచిరోజు చూసి ఆయన కివి సమర్పించాలి.'

హేమసుందరి మరి తన కళ్లనే నమ్మలేకపోయింది :

'ఉత్తది ! నాతో వేళాకోళం ఆడుతున్నారు !'

'నిజమే హేమా !'

ఆమె పక్కుమని నవ్వింది :

'అయితే మీవంటి నరుల కోరికలు నెరవేర్చడం కన్న స్వామి కిక వేరే పనిపాటు ఏమి లేవా ఏమిటి ? ఆహా ! ఏమి చిత్రమయిన మనుషులు !'

రంగనాయకుడు ముక్కుమీద వేలుంచి 'తప్పు! తప్పు! అలా అనకూడదు ! లెంపలు వేసుకో ! ఆయన దయవల్లనే గదా నీవు లభించావు !'

రంగనాయకుడు హేమసుందరిని మృదువుగా కౌగలించుకొని బంగారు బొట్టు నుదుటి కద్ది, పైడి కనుదోయి విశాలనేత్రాల కలంకరించాడు. హేమసుందరి మరింతగా విస్తుపోయింది:

'ఇదేమిటే వెర్రి ! మీకేమయినా మతిగాని పోయిందా ?'

'నీ కంట బడిన తరవాత మోసం జేస్తుంది ! స్వామి నేత్రాల కివి సరిగా సరిపోయేది లేనిది జాగ్రత్తగా చూస్తున్నాను. భయంలేదులే ! సరిపోతాయి !'

'ఎందుచేత !'

'ఆయన సువిశాల నేత్రాలు సరిగా నీ కళ్లంతే ఉన్నాయి.'

'చాల్లెండి ! మీ వేళాకోళాలు ! నా కళ్లమీద అమర్చినవి తీసుకుపోయి స్వామికి సమర్పిస్తారా ? ఇంతకంటె వేరే గొప్ప అపచారం ఏమి ఉంది! విన్నవాళ్లెవళ్లయినా విరగబడి నవ్వుతారని అయినా ఆలోచించకపోతే ఎలాగ ?'

'వేళాకోళ మేమిటి ? మా తాత ముత్తాతలు స్వామి కెన్నెన్ని చిత్ర విచిత్రమయిన నగలు సమర్పించలేదు ! వాటి కేవేం తీసిపోతాయి ! జాగ్రత్తగా చూడకపోతే కొలత లెలాగ తెలుస్తాయి !'

'అయితే మొట్టమొదట నా కళ్ల కొలతలతోనే ఇవి చేయించారన్నమాట !'

'అవునూ!'

'మరి కొలత లెప్పుడు తీసుకున్నారు !'

'నాలు గయిదు రోజుల క్రితం ! నువ్వు నిద్రపోతున్నప్పుడు !'

'ఔరా ! మీ రెంతకయినా తగినవారే !'

అప్పటికి కాని హేమసుందరి కది వేళాకోళం కాదని బోధపడలేదు ! శ్రీ రంగస్వామి యెడల ఆమె ఎన్నడు వన్నెమారిన భక్తి ప్రపత్తులతో తల మునకలయిపోలేదు ! అయితే లోలోపల తగు మాత్రం భక్తి లేక లేదు. అందుచేత అనూచానమయిన మొక్కుబడుల సంప్రదాయం ప్రకారం తన కన్నుల కలంకరించినవి తీసుకుపోయి స్వామికి సమర్పిస్తే గొప్ప అపరాధం కాగలదేమో అని భయపడింది. కాని అంతకన్న మరి గత్యంతరం మేమి లేదని చెప్పి రంగనాయకుడు ఆమె కొంత ఓదార్పు కలిగించాడు. దీపం వెలుగులో కాంచన నేత్రాభరణాలతో తళతళ లాడుతున్న ఆమె సుదీర్ఘ నేత్రాలపై ఏకాగ్రదృష్టినిలిపి చిరునవ్వు చిలకరించాడు. హేమసుందరి కొంచెం చిరాకుపడి నెమ్మదిగా అవితీసి తన సరసన ఉంచుకొని ప్రశ్నించింది.

'సరేగాని, ఇంతకీ మీరు వెళ్లిన పని ఏమైనట్టు ?'

'స్వామికి అనుగ్రహం కలిగిన తరవాత జాగేం జేస్తుంది ? ఈపూటో రేపో అయి తీరుతుంది ! మొట్టమొదట నా విద్య పరీక్షించి, ఆ తరువాత స్వామి సేవ మాట ఆలోచిస్తామన్నారు !'

'ఇంతకీ ఏమాత్రం ముట్టజెపుతారో !'

ఒక జడ్జీగారు కేసు విచారిస్తున్నారు. సాక్ష్యం ఇస్తున్న వ్యక్తి పదేపదే 'అసత్యం' అను మాటను వాడడం విని చాలా బాధపడ్డాడు.

"ఏయ్! 'అసత్యం' అనే మాటను వాడకు! దానికి చాలా పిచ్చిఅర్థాలు వస్తాయి."

"అయితే ఏం వాడమంటారండీ?" ఆ సాక్షి ప్రశ్నించాడు.

"సత్యశిఖరా న్నెక్కబోయి కిందికి దిగజారాడని వాడు!" అని హుంకరించాడు జడ్జీగారు.

కాంచారులు (నరసరావుపేట)

'ఎంతయితే నేం ! ఏదోవిధంగా మన కిద్దరికీ కాలక్షేపం కాకపోతుందా ?'

'మళ్లీ ఎప్పుడు వెడుతున్నారు ?'

'నాలు గయిదు రోజులు గడిచిన తరవాత రమ్మన్నారు. సరే దీనికేంగాని హేమా ! పది పదిహేను రోజులలోగానే మన వివాహానికి కావలసిన ఏర్పాట్లన్ని చేయిస్తున్నాను !'

హేమసుందరి అదిరిపడి విశాల నేత్రాలతో నిశితంగా అతని ముఖవైఖరి పరిశీలించింది:

'మనకా! వివాహమా ! అయ్యో ! నిశ్చయంగా మీకు మతిపోయింది. మరి సందేహంలేదు !'

'అదేమిటి అలా అంటున్నావు ! ఇందులో తప్పేమిటి ?'

'తప్పా ! తప్పున్నరా ! వేశ్య నెవరయినా వివాహం చేసుకుంటారా ?'

'మరేం భయంలేదు !' అన్నా డెంతో ధీమాగా రంగనాయకుడు.

'ఒకవేళ తగుదునమ్మా అని మీరు సిద్ధపడినా పురోహితు లంగీకరిస్తారా ?'

'అంగీకరించకేం జేస్తారు ! వారితో నువ్వు వేశ్యవని చెప్పవలసినంత అగత్యం ఏమి వచ్చింది ? మనది పంటరెడ్డి వంశమనీ, మేనత్త, మేనమామ బిడ్డలమనీ చెబుదాము. నా అన్న ఆత్మీయు లెవరు లేరని చెప్పి వారినే కన్య ధార పొయ్యమని అడుగుదాము. ఆపైన పుష్కలంగా సొమ్ము గుమ్మరిస్తే, స్వామి సన్నిధిని క్షణంలో వివాహం జరిగిపోతుంది.'

అయినా హేమసుందరి అంగీకరించలేదు:

'ఇప్పుడు దీని కింత తొందరేమి వచ్చింది ! అయిదారు నెలలు గడిచిన తరవాత ఆలోచించుకుందాంలెండి !'

'తొందర లేకపోవడ మేమిటి ? వివాహమయిందని తెలిసిన తరువాత తిరుమలరెడ్డి మరి నీమాటే తలపెట్టడు ! ఆపైన నాకీ లేనిపోని అనవసర పీడ అంతా విరగడయి పోతుంది.'

'మీకేమయినా వెర్రా ! మగనాలి నయినంత మాత్రాన ఆదుష్టుడు దూరంగా తొలిగిపోతాడా?'

ఆ ప్రశ్న కెటువంటి సమాధానము రంగనాయకునికి స్ఫురించలేదు. దానితో చిరాకు బాగా తల కెక్కింది.

'ఇదిగో చూడు ! ఎందుకు నీ కింత గుంజాటన! పురోహితుల నెవరి నడిగినా ఇట్టే కన్య ధారపొయ్యడాని కంగీకరిస్తారు. వివాహకాండ అంతా కలిసి రెండు, మూడు గడియలకంటె ఎక్కువ పట్టదు! మరి నీ కెందుకీ పట్టుదల !'

హేమసుందరి కిక ఉన్నమాట చెప్పక తప్పలేదు.

'కన్య ధారపొయ్యడానికి అసలు నేను కన్యకనే కాదు ! మరి ఆమాట తలపెట్టకండి !'

ఆ సమాధానం విని వినగానే రంగనాయకుని గుండెలో ఒక పెద్ద రాయి పడింది ! మరికొంత సేపటివరకు అతనిని అనూహ్యమయిన ఒక పెద్ద అనుమానం పీడకలలా పట్టుకుని వేధించింది. ఆ యాతన భరించలేక కొంచెం తీవ్ర దృష్టితో ప్రశ్నించాడు:


'ఇదేమిటి హేమా ! ఇలాగ మాట్లాడుతున్నావు! నీ కింతకు మునుపు ఎప్పుడయినా ఎవరితో నయినా వయినా .... ?'

రంగనాయకుడిక ఆ ప్రశ్న పూర్తి చెయ్యలేక నిలువునా స్తంభించాడు.

హేమసుందరి అవునని, గానికాదని గాని సమాధానం చెప్పలేదు. తల వంచుకొని చెక్కిళ్ల మీద దిగజారిన రెండు వేడివేడి కన్నీటి బిందువులు రెండు చీర చెరగులతో తుడుచుకొని ఉసూరుమని నిట్టూర్చింది. ఇక రంగనాయకుని ముఖం మీద కత్తి వాటు వేసినా నెత్తురుచుక్క లేదు! నెమ్మదిగా ఆమె చెయ్యి పట్టుకుని అస్పష్ట స్వరంతో తిరిగి అదేవిధంగా ప్రశ్నించాడు.

ఆపైన హేమసుందరి ముఖం కొంచెం పైకెత్తి తటపటాయిస్తూ సమాధానం చెప్పింది :

'ఉన్నది ఉన్నట్టు నిజం చెబితే మీ కెంతో కోపం వస్తుంది. ఆపైన నన్ను తిరిగి నిచులాపురం వెళ్లిపొమ్మంటారేమో అని భయపడు



విశాల నేత్రాలు

తున్నాను. కాని మీతో అబద్ధం చెప్పడం నా కిష్టం లేదు ....'

'చెప్పు భయం లేదులే !'

'నిజంగానేనా ? మాట తప్పరుగదా ! చేతిలో చెయ్యివేసి చెప్పండి !'

'అలాగే !' మాట తప్పను! అని అంగీకరించి చేతిలో చెయ్యివేసి ఒట్టు పెట్టుకొన్నాడు రంగనాయకుడు.

ఇంచుమించుగా రెండు మూడేళ్లనాటి మాట. ఒకనాటి అర్ధరాత్రివేళ తల్లి బలవంతంమీద తలవని తలంపుగా హేమసుందరి కొక అపరిచిత వ్యక్తితో సంబంధం కలిగింది. అతగాడొక చిన్న సామంత ప్రభువు. ఐశ్వర్యవంతుడు. ఆ పరసు డానాటి రాత్రి హేమసుందరి కోసం శృంగారమంజరి ఒడిలో దోసిళ్లతో ధనం గుమ్మరించాడు. ఆనాటినించి ఆ వేశ్యమాత తన చిన్న కుమార్తెనా మహారాజా ఒద్దికలో ఉంచాలని నిశ్చయించుకొన్నది. కాని ఆ మహైశ్వర్యశాలి మరి తిరిగి రాలేదు. అదే విషయం హేమసుందరి కొంచెం వ్యంగ్య ధోరణితో సంగ్రహంగా అతనితో చెప్పింది. అది విని వినగానే రంగనాయకుని హృదయంలో వెయ్యి ఎర్రతేళ్లు ఒకేక్షణంలో గట్టిగా కుట్టినంత విపరీత యాతన ప్రారంభించింది ! అంతలోనే అతి కష్టంమీద అత డావేదనలో లోపలే నిగ్రహించుకొన్నాడు :

'అయితే ఆయన పేరేవరు ?'

'ఏమో నాకు తెలియదు ! ఆ రూపురేఖలు చూసిన తరువాత అడగాలని కూడా అనుకోలేదు.'

'పోనీ ఆయన గాని మళ్లీ ఎప్పుడయినా తిరిగి వచ్చాడా ?'

'రాలేదు.'

'నిజమేనా !'

'నిజమే !'

అయినా రంగనాయకుని కేమాత్రము నమ్మిక కలగలేదు. మరి భరించలేక పెంపెక్కిన ఆక్రోశంతో కస్సు మన్నాడు:

'ఏమో ! నీ మాట నిజమని నమ్మేదెలాగ ? ఎంతకయినా తగిన దానివే నువ్వు ! ఇక నీతో నేను క్షణం కూడా కలిసి ఉండలేను! వెంటనే తిరిగి నిడుమోలుపురం వెళ్లిపో !'

ఆమాట చెవిని పడగానే హేమసుందరి తోక తొక్కిన కోడెతాచులా కస్సుమని రుసరుసలాడుతూ లేచి నిలుచున్నది:

"అలాగే వెళ్లిపోతాను ! నే నేమయినా దిక్కు మొక్కు లేని దీనురాలి ననుకొన్నారా ? మీవంటి నీతి, నిజాయితీలేని మనుష్యుల దగ్గర పడిఉండడం కన్న, నిడుమోలుపురంలో ముష్టెత్తుకు బతికినా మేలే !"

మరు క్షణంలోనే ఆమె తారసరా నడిచి పెరటి గుమ్మం దాకా వెళ్లిపోయింది ! కోప కారణమని చెప్పేటంతటి, పీల పొంగుతో ముఖం కప్పుకొని కుమిలి కుమిలి దుఃఖించింది. ఆ దీనాక్రందన ధ్వని క్రమక్రమంగా రంగనాయకుని హృదయంలో ప్రతిధ్వనించింది. ఎంతో జాలిపడి దగ్గరికి వెళ్లి లోపలికి రావలసిందని బ్రతిమాలుకొన్నాడు. ఆమె మాట్లాడలేదు. మరింతగా కుమిలి కుమిలి విలపించింది. అతడామెను తన సందిట ఇరికించుకుని ఎంతో బలవంతంమీద తిరిగి లోపలికి తీసుకువెళ్లి బ్రతిమాలుకొన్నాడు.

'హేమా ! ఒళ్లు తెలియని ఆవేశంలో నోటికి వచ్చినట్టు మాట్లాడి నీ మనస్సెంతో నొప్పించాను. నావల్ల పెద్ద పొరపాటే జరిగిపోయింది. మన్నించవా ?'

అయినా ఆమె తన పట్టు విడిచిపెట్టలేదు! రుసరుసలాడుతూ పెడముఖం పెట్టుకుని నిలుచున్నది. రంగనాయకు డిక గత్యంతరంలేక ఆమె పాదాలమీద వాలిపోయాడు. వెంటనే హేమ కొంచెం దూరంగా తొలగి నిలుచున్నది:

'మీ కింత కోపం వస్తుందని నేను మొట్టమొదటనే అనుకొన్నాను. అయినా అబద్ధం చెప్పడాని కిష్టంలేక ఉన్నది ఉన్నట్టు పూసగుచ్చినట్టు మీకరువు పెట్టాను. అయినా నామాటమీద మీకు నమ్మకం కలగలేదు. ఇప్పుడిక ఏమనుకుంటే మాత్రం ఏమి లాభం ? మభ్యపెట్టి అసలు సంగతి దాచిఉండవలసింది.'

రంగనాయకు డది విని నిశ్చల దృష్టితో హేమ ముఖాన్నొకరి పరిశీలించి తిరిగి బ్రతిమాలు కొన్నాడు:

'హేమా ! నిజమే చెప్పావు ! ఇందు చేతనే నీమీద నా కింతటి గౌరవం కలిగింది. కనకనే కాళ్లా వేళ్లా పడి ప్రాధేయ పడుతున్నాను. అయినా నీకు నామీద దయ కలగలేదు. మరి నేనేమి చెయ్యను !'

ఆపైన హేమసుందరి ముఖ కవళిక రవంత మారింది. కొంత ప్రసన్నత గోచరించింది. అది కనిపెట్టి రంగనాయకు డందుకొన్నాడు :

'హేమా ! కోపం వచ్చిన తరవాత నీ ముఖాని కెంతో అందం వచ్చింది సుమా ! ఇంతకుముందెన్నడు నా కింతటి సొగసు కనబడలేదు. అద్దం తేనా ! ఒకసారి చూసుకుందువుగాని !'

ఆ మాటమీద హేమ అతని చెంపమీద నెమ్మదిగా అంటించింది:

'చాల్లెండి మీ ఇచ్చకాలు ! ఎంతటికయినా తగిన వారే మీరు !'

ఆమె తన పెదవిమీద మొలకెత్తబోతున్న చిరునవ్వు అతి కష్టంమీద అణగించి వేసుకొన్నది. రంగనాయకు డది పసిగట్టి 'ఎందు కలాగ వచ్చే వచ్చే నవ్వు ఆపివేసుకుంటావు ! ఒక్కసారి నవ్వకూడదా ! చూడాలని ఉంది.' అని హేమసుందరిని గాఢాలింగనంతో బంధించి చిరునవ్వుతో తరళిస్తున్న చెక్కిలి ముద్దు పెట్టుకొన్నాడు.

ఇంకా ఉంది.

[illegible] అక్కడి మన రాయబార కార్యాలయంలో జొరబడి ఆగడం చేస్తే చీమ కుట్టినట్టయినా లేదు. వీటన్నిటికి తోడు మనదేశంలో మూడో తరగతి టిక్కట్టుమీద మొదటి తరగతిలో ప్రయాణం చెయ్యనీక ఒకణ్ణి నిర్బంధించినందుకు ప్రభుత్వపు ఆస్తికి నిప్పు పెట్టటాలు జరుగుతున్నాయి. దేశమంటే విశ్వాసం బజారువాళ్లకు కూడా కలిగేందుకు ప్రభుత్వం ఏదైనా చేయాల్సి ఉంటుంది.

ఇండొనీషియాలో జరిగిన అల్లర్ల విషయం తీసుకుంటే అక్కడ మన రాయబారి అప్పావంత్, ఇక్కడ వైదేశిక వ్యవహారాల శాఖ విజ్ఞులు ప్రవర్తించిన విధానం క్షంతవ్యం కాదనే అనాలి. భారతదేశం అంతర్జాతీయ, అఖిలాసియా ఆఫ్రికా—ఆసియా వగైరా వగైరా పేర్లతో జరిగే ఏ సమావేశాలలో ఎప్పుడువడితే అప్పుడు చీటికిమాటికి పిలొ్గనరాదనే ఈ జకార్తా ఉదంతంవల్ల గుణపాఠంగా నేర్చుకోవాల్సి ఉంది. అదీకాక భారత దేశం తాటస్థ్యం కోసం ఏమైనా చేస్తుంది. అంటే ఏ పక్షంతోటీ చేతులు కలపదన్నమాట.

ఆసియా క్రీడాసంఘంలో ఫార్మోజా, ఇజ్రాయిల్ల క్రీడా సంఘాలు కూడా ఉన్నాయి. తెలిసినంత వరకు, ఇండొనీషియా వాటిని ఆహ్వానించలేదు. ఇండొనీషియన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ఆసియా ఆటల పోటీకి పై రెండు సమాజాలను పిలవనందుకుఆ పోటీ ఏర్పాటుచేసిన ఇండొనీషియా క్రీడా నిర్వాహకుల వైఖరిని విమర్శించిన మన రాయబారి అప్పావంత్‌ను ప్రభుత్వం నిందించి ప్రయోజనం లేదు. పైగా, ఇండొనీసియా వాణిజ్యమంత్రి భారతదేశంతో ఉన్న వాణిజ్యపు అనుమతులన్నీ రద్దు చేస్తామని బెదిరించటం కూడా జరిగింది. తూర్పు ఆఫ్రికా వ్యవహారాల్లో జోక్యం కల్పించుకున్న మన రాయబారి అప్పావంత్, మన వైదేశిక శాఖ, కొంత దిగజారిపోవటం జరిగింది.

మన వైదేశిక శాఖకు, రాయబారికీ—ఇద్దరికీ కూడా భారతదేశ ప్రతిష్ఠ కన్న ఇండొనీసియాతో స్నేహమే ముఖ్యమేమో! ఈ దిగజారటం ఫలంగానే రాయబార కార్యాలయం సామాన్లు బద్దలు

న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

కావటం, రాళ్లు పడటం జరిగింది. ఈ దౌర్జన్యం పోలీసులకు కూడా తెలుసనీ, ముందర ఆలోచించి సిద్ధపరచిన పథకమేనని ధృఢపడింది.

భారతదేశం స్వతంత్రంగా ఉండటమే తమ ఆకాంక్షగా చెప్పుకునే ఒక దేశంవల్ల ఆయాచితంగా, అనాలోచితంగా అవమానం జరిగితే మన దేశంలో ఎవరికీ పట్టలేదు. ఎవరూ కిక్కురు మనలేదు! ఇలాంటి సంఘటనేదన్నా ఏ ఇరాన్‌లోనో గనక జరిగిఉంటే కమ్యూనిస్టులు ఈ (భారత) దేశంలో ఈపాటికి ఓ పెద్ద నిరసన ప్రదర్శనలు సాగించే వారు.


* * *

శ్రీ బ్రహ్మప్రకాష్ పలుకుబడి ఎక్కువగా ఉన్న ఢిల్లీ ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం ఢిల్లీ రాష్ట్రానికి "ప్రజాస్వామ్య పాలన"నం నెలకొల్పవలసిందిగా ఆందోళన సాగించింది. అందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని ఆందోళన సాగించింది. అందుకు వీలుగా రాజ్యాంగాన్ని సవరించాలని పట్టుపట్టారు. సి. తరగతి రాష్ట్రాలు హిమాచల ప్రదేష్, త్రిపురా, మణిపురిలను మళ్లీ విడదీసే ఏర్పాటు గల ఈ సూత్రం వల్ల రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం ప్రాథమిక సిఫార్సులకే అఘాతం కలిగింది. హిమాచల ప్రదేష్‌ను పంజాబ్‌లో విలీనం చేయాలని తీవ్రంగా పోట్లాడిన ఘనత సర్దార్ కె. ఎం. ఫణిక్కర్‌కే దక్కుతుంది. వీటన్నిటి తెరవెనుక భాగవతం చాలా నడిచింది. సిక్కులనుసంతృప్తి పరిచేందుకని, హిమాచలప్రదేష్‌ను విడిగా ఉంచాలన్న దానిపై సంప్రదింపులు సఫలమయ్యాయి. హిమాచల ప్రదేష్‌ను పంజాబ్‌లో కలపకపోతే, సిక్కులు తమ శిఖ్ఖిస్తాన్ కోరబోమని విశ్వయించారట. డా. పార్మార్ ఈ తీగెలు ఇంకొంత పైకి సాగదీశారు.

[illegible] పై ఏర్పాటు కోసం [illegible] ప్రకటించటం జరిగినా దీని ప్రతిపాదకులు కూడా ఎవరూ దీన్ని నమ్మటంలేదు! ఒకతూరి స్వలాభపరుల చేతులో ఇరుక్కున్న తర్వాత, ఈ కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఏ మార్పులు తేవాలన్నా అసాధ్యమే అవుతుంది.

ఢిల్లీ విషయంలో మాత్రం శ్రీ బ్రహ్మప్రకాష్ వర్గానికి పాపం మంచి ఎదురు దెబ్బే తగిలింది! దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ప్రజాస్వామిక పరిపాలనా ప్రదానం పట్ల ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఈ ప్రతిపాదనను దేశంలోని వార్తాపత్రికలు ప్రతిఘటించాయి. ప్రజా సోషలిస్టులు, జనసంఘీయులు కూడా అంతే. అసలు ఈ సమస్యపైన కాంగ్రెస్‌పార్టీలోనే భేదాభిప్రాయాలున్నాయాయె!

ఇక్కడ, గత చరిత్రను కాస్త మననం చేసుకోవటం అవసరం. ఢిల్లీకి పార్లమెంటరీ పరిపాలన ఏర్పాటు చేయటానికి సర్దార్ పటేల్ తీవ్ర ప్రాతికూల్యం వెల్లడించారు. ఆయన మరణానంతరం ఢిల్లీకి మంత్రిమండలి పరిపాలనను ఏర్పాటు చేశారు. ఒక ఏడైనా గడవకుండానే, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మప్రకాష్, ఆరోగ్యశాఖ మంత్రిణి డా. సుశీలానయ్యర్ 'సిగపట్లు' మొదలెట్టారు. ఢిల్లీకి ప్రజాస్వామిక పరిపాలన ఏర్పాటుపై సర్దార్ పటేల్ సలహాలు విస్మరించినందుకు తమ ప్రతిష్ఠ ప్రమాదంలో పడిందని ప్రధానమంత్రి బాధపడ్డారు. ఈ ఉభయ వర్గాలను ఒక త్రాటి మీదికి తీసుకురావాలని, సామరస్యం సాధించాలని ఆయన సుమారు ఒక నెలపాటు తంటాలుపడ్డారు. ఫలితం లేకపోయింది. వీటన్నిటి ఫలితంగా ఓ శుభ ముహూర్తాన ఢిల్లీ విధానసభాపతి (స్పీకర్) ముఖ్యమంత్రిగా, ఆరోగ్యశాఖ మంత్రిణి డా. నయ్యర్ స్పీకర్‌గా మారి కూర్చున్నారు. పాపం శ్రీ బ్రహ్మప్రకాష్‌ను ముఖ్యమంత్రి పదవినుండి తొలగించినా కొత్త ముఖ్యమంత్రి కింద పనిచేసే అవకాశం మాత్రం ఇచ్చారు.



కొత్తసుడికట్టు- 8

అడ్డం:

1. ఇది చర్మలకు పనికివస్తుంది.
3. ఇందులో పారవి గుర్రం విడవండి!
5. వేగము ఆ రయము చివర.
6. కూతురు.
7. అప్సర.
9. మొదలు తిరగబడింది!
11. నెలనెలకీ వస్తుంది.
13. నిద్రలేకపోవటమే!
14. నిప్పు—.
15. వశుష్టాలలో మొదటి మూడు.
17. తెలుగు ప్రదేశాల్లో ఒకదాని పేరు.
19. ఆ చేపలు పట్టేదానితో అవతల కావాలి.
21. తెలియని తప్పా?
22. పూర్ణమ్మ ఈ బొమ్మ.

నిలువు:

1. ఈ శతకాల రచయిత వినమంటాడు!
2. తీరము చేతిలో కొంత భాగము.
3. అద్దంలో చూస్తే కనిపిస్తుంది!
4. విలువగల రాయి.
6. శిరస్సుకి అలంకారమా?
8. చంద్రుడు. (ఏ పువ్వులకు రాజు?)
12. అశోకుడిది ఈవిధ వంశమే.
16. పంచదార.
18. నా మాట సాటిత!
19. —పాటు.
20. పుల్ల! (తలక్రిందులుగా.)

7వ-కొత్త సుడికట్టుకు జవాబులు.

అడ్డం

(1)పోకిరి (3) నోము (7) అచ్చర (9) ఏకాకి (11) బెడ్డలు (13) నంబి (14) తోపు (15) ఆడము (17) మిడత (19) రంగుము (20) పుట్ట (21) రాముడు

నిలువు

(2) కిన్నెరలు (4) ఏకాము (5) పల్లంకి (6) బిడ్డ (8) అనంతపురం (10) కాకినాడ (12) బెజవాడ (15) ఆముదము (16) ముగ్గు (17) మిడత (18) తలుపు.

హరివంశము

13—వ పేజీ తరువాయి

"[illegible]"

"తమకు భార్యను గదుక!"

"యాదవపుత్రుడైన వాసుదేవుని తలంచుకొనుచుండుము. వాడు భగవంతుడుగదా! నీ పాపమును హరించును."

సుదక్షిణ గలగల నవ్వెను. ఇప్పుడామెలో దుఃఖలేశము గూడలేదు. ఆమెలో విచిత్రమైన మార్పు కల్గెను. ఆమె పౌండ్రకుని తీక్ష్ణముగ, విచిత్రముగ చూచెను. పౌండ్రకుడా చూపులను తట్టుకొనలేకపోయెను. అవి చూపులుగాలేవు. కశాఘాతములవలె నుండెను.

"సుదక్షిణ యనెను.

"స్వామి! యాదవపుత్రుడైన వాసుదేవుని నేను మనస్సుచేత, ఆత్మచేత ధ్యానించుచున్నాను. ప్రేమ చేయుచున్నాను. మరి తామేమి చేయుచున్నారు. ఆయన యొక్క శరీర సౌందర్యమునందు లోభమును పొందినవారై, ఆ శరీరమునందు, ఆ శరీర వర్ణమునందు ఆయన ధరించు వేషమునందు ప్రేమచేయుచున్నారు. ఇది తమకు తెలియదో! తాము ఆయనతో సాహిత్యము కోరుచున్నారు. నేను సాయుజ్యము కోరుచున్నాను. భగవంతుడు మన జీవితముల నిట్లు నిర్దేశించెను. నేను ఆత్మను. మాకు మిమ్ములను శరీరముగా విధాత దిద్దెను. నేనేమిచేయుదును. శరీర ధర్మ మొక్కదారినిపోవుచు, ఆత్మధర్మమును కికురించుచున్నది. ఆత్మను ఎరుగలేకపోవుచున్నది. అధర్మము చేయుచున్నది. ఎప్పుడీ యధర్మము రహితమగునో, అప్పుడు నేను, స్వామి! నేనయ్యెదను......"

ఆమె ఇక మాటాడలేకపోయినది. పౌండ్రకుని చూచుచు నుండిపోయినది.

పౌండ్రకు డనినాడు.

"బాగున్నది! ఈ ప్రసంగము."

ఆమెకు మరల దుఃఖము అగుబ్బుగా కల్గినది. మరల ఆమె మూర్ఛపోయినది. పౌండ్రకునకు భయమైనది. అతడామెకు స్వయముగా శైత్యోపచారములు చేసినాడు. ఆమెకు మెలకువ కల్గలేదు. ఏమి చేయుటయునో తోచలేదు. లోపల మందిరమునందు ఆతడు ఇటునటూ టపముగ క్రమ్మరిల్లినాడు. ఎంతసేపో అతనికి తెలియదు. కంచుకివచ్చి పల్కరించుదాక, నాతనికి తానేమైపోయినదియు, నేమగుచున్నదియు తెలియలేదు.

"కంచుకి!"

"మహారాజ"

రాజ సుదక్షిణ దిక్కు చూచెను. అతిలోక సౌందర్యవతి యామె నిశ్చేష్టయై పడియుండెను.

కంచుకి రాజును చూచెను.

రాజ కన్నులలో బాష్పబిందుకములు ఇందుచ గింజలై కదలాడెను.

కంచుకి మహారాణిని సమీపించెను.

"తల్లి!"

"......."

"వాసుదేవుడు భగవంతుడు...."

ఆమె హఠాత్తుగా లేచెను.

"ఆ! భగవంతుడు...."


"తల్లి! భయము లేదనెను."

★





Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7, Thambuchetty Street Madras-1. Chief Editor: S. Sambhu Prasad.



అలలలో వలలు — జాలరి

ఫొటో: శ్రీపాద వెంకన్న

Regd No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

